




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM








విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam


10-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 131 పేజీలు: 12 వెల: 6.50





10-6pg2exHMNWJQEBPRCK.qxd:10-6pg2exHMNWJQEBPRCK.qxd 1/1/02 6:33 AM Page 1





JEE ADVANCED 2024
4,187+
శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
10-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 131 పేజీలు: 12 వెల: 6.50

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో
JEE ADVANCED 2024
టాప్ 500 లోపు 122 ర్యాంకులు
టాప్ 1000 లోపు 203 ర్యాంకులు


JEE ADVANCED 2024 ఫలితాలు

Infinity Learn

# శ్రీచైతన్య విద్యార్థులమైన మేము...

## పటిష్ఠమైన ప్రోగ్రాములతో... IITలో సాధించిన ఈ బెస్ట్ ర్యాంకులతో మా తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నతస్థాయిలో ఉంటామని ప్రమాణం చేస్తున్నాం



ALL INDIA 1 RANK
RAGHAV SHARMA
H.T. NO: 242053073* EWS

## ఓపెన్ కేటగిరిలో ఆలిండియా టాప్ 10 లోపు 5 ర్యాంకులు



ALL INDIA OPEN CATEGORY RANK 4 — 337/360 MARKS
**RHYTHM KEDIA**
H.T. No: 247025176*

**పరీక్షా విధానంపై పట్టు వచ్చింది**

నేను IIT-JEE లో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 4వ ర్యాంక్ సాధించడానికి శ్రీచైతన్య పటిష్టమైన ప్రోగ్రాములు, నిర్దిష్టమైన ప్రణాళిక నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. వీకెండ్ టెస్టులు, యూనిట్ టెస్టులు, గ్రాండ్ టెస్టుల ద్వారా చాలా ప్రశ్నల అధ్యయనం చేయడమే కాకుండా అధ్యాపకుల ప్రోత్సాహమే నన్ను విజేతగా నిలిపాయి. శ్రీచైతన్య యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

ALL INDIA OPEN CATEGORY RANK 6 — 334/360 MARKS
**PUTTI KUSHAL KUMAR**
H.T. No: 246150349

**రివిజన్ ప్రోగ్రామ్‌తో నేను ఎంతో నేర్చుకున్నాను**

నేను IIT -JEE లో ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 6వ ర్యాంక్ సాధించి, నా తల్లిదండ్రుల కలలను సాకారం చేశాను. IIT లక్ష్యంగా రూపొందించిన ప్రోగ్రామ్స్ వల్లనే నేను నా IIT లక్ష్యాన్ని ఈజీగా సాధించాను. IPL Super 60 ప్రోగ్రామ్ లోని 2 గంటల బోధన, 9 నెలల రివిజన్ ప్రోగ్రామ్ లోని పార్టు టెస్టులు, గ్రాండ్ టెస్టులు, వీక్లీ అసైన్మెంట్స్ ఎంతో ఉపయోగపడ్డాయి. శ్రీచైతన్య యాజమాన్యానికి నా కృతజ్ఞతలు.

ALL INDIA OPEN CATEGORY RANK 7 — 333/360 MARKS
**RAJDEEP MISHRA**
H.T. No: 241016176*

**ప్రశ్నాపత్రాల స్టాండర్డ్ నన్ను ఎప్పుడూ ఎలర్ట్ చేసింది**

నాకు IIT-JEEలో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 7వ ర్యాంక్ సాధించడానికి శ్రీచైతన్య ప్రోగ్రాములు, స్టడీమెటీరియల్స్, రెగ్యులర్ గ్రాండ్ టెస్టు, Indepth Micro Analysis వల్లనే ఈ విజయం సాధ్యమయింది. గత రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ డౌట్ క్లియరింగ్ సెషన్లు, సబ్జెక్ట్ వారీగా, కాన్సెప్ట్ బలోపేతం చేసే సెషన్లు నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి. శ్రీచైతన్య బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు.

ALL INDIA OPEN CATEGORY RANK 9 — 329/360 MARKS
**DHRUVIN HEMANT DOSHI**
H.T. No: 241106162

**నాకున్న ఒత్తిడిని తొలగించి, ఆత్మవిశ్వాసం పెంచారు**

IIT -JEE లో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 9వ ర్యాంక్ సాధించడం చాలా ఆనందంగా ఉంది. శ్రీచైతన్య ఒత్తిడిలేని శిక్షణ, పటిష్టమైన ప్రోగ్రాములు, నిర్దిష్టమైన ప్రణాళిక, స్టడి మెటీరియల్ వల్లనే నేను ఐఐటీ క్రాక్ చేశాను. కేర్, మోటివేషన్, హైజీనిక్ ఫుడ్ తో ఇంటిని మరిపించే హాస్టల్ ఎన్విరాన్మెంట్ కారణంగా మాకు చదువుపై ఫోకస్ పెరిగింది. నాకు ఎంతో సపోర్ట్ గా నిలిచిన శ్రీచైతన్య విద్యాసంస్థ మేలు ఎప్పటికి మరచిపోలేను.

ALL INDIA OPEN CATEGORY RANK 10 — 329/360 MARKS
**A S S D B SIDHVIK SUHAS**
H.T. No: 246119101

**ఎగ్జామ్ ఎనాలసిస్ నా తప్పులను తెలిసేలా చేసింది**

నేను IIT-JEE 2024 ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10వ ర్యాంక్ సాధించగలిగానంటే ఇందుకు ప్రధాన కారణమైన శ్రీచైతన్య IPL, Super 60 ప్రోగ్రామ్స్, స్టడీ మెటీరియల్, పరీక్షా విధానము, ఎర్రర్ అనాలసిస్ తో పాటు అధ్యాపకులు వ్యక్తిగత శ్రద్ధతో సందేహాలు నివృత్తి చేయడం, మేనేజ్మెంట్ స్నేహ పూర్వక ప్రోత్సాహంతో నా ఆశయానికి వెన్నుదన్నుగా నిలిచిన శ్రీచైతన్యకి కృతజ్ఞతలు.

## ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 100 లోపు 30 ర్యాంకులు

| Rank | Name | H.T. No |
|---|---|---|
| 12 | RAGHAV SHARMA | 242053073* |
| 14 | VEDANT SAINI | 247004173 |
| 16 | BISMIT SAHOO | 242072080* |
| 28 | SHEKHAR JHA | 242031290* |
| 31 | ISHAAN GUPTA | 242014288* |
| 34 | N SIDDHARTH REDDY | 246053446 |
| 38 | AKSHAR ZALA | 241019087* |
| 43 | KESHAV SINGHAL | 242027289* |
| 55 | SATIVADA JYOTHIRADITYA | 246022079 |
| 57 | AADITYA KUMAR | 242067130* |
| 68 | MAYANK JAIN | 247004363 |
| 71 | P V S D SAI MOHITH | 246008172 |
| 74 | HIMANSHU THALOR | 242050438* |
| 77 | MOHAMMAD EMAAD ARIF | 242054030* |
| 83 | AMAAN KHAN | 242026030* |
| 85 | BIBASWAN BISWAS | 245058146* |
| 88 | FENIL MAYANK PATEL | 241006043* |
| 91 | AMAR SINHA | 242057008* |
| 93 | HARDIK AGGARWAL | 247007101* |
| 94 | G N NIRMALKUMAR | 241110162* |
| 95 | UJJWAL SINGH | 242050207* |
| 96 | ANIKET KUMAR | 243035068 |
| 97 | M E VENKATA PARTHIV | 246162250 |
| 99 | TANAY CHETAN KAKLIYA | 242057318* |
| 100 | T V S SAI NAGA BHUSHAN | 246016038 |



## ALL-INDIA ALL CATEGORY BELOW 10 RANKS

| ఆలిండియా Rank | Name | H.T. NO |
|---|---|---|
| 1 | BIBASWAN BISWAS* | 245058146 (SC) |
| 3 | SATIVADA JYOTHIRADITYA | 246022079 (OBC) |
| 4 | VASANTA SRIRAJ | 246162238 (ST) |
| 5 | HIMANSHU THALOR* | 242050438 (OBC) |
| 6 | RAJDEEP MISHRA* | 241016176 |
| 8 | P V S D SAI MOHITH | 246008172 (EWS) |
| 9 | M E VENKATA PARTHIV | 246162250 (EWS) |
| 10 | A S S D B SIDHVIK SUHAS | 246119101 |

| ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 100 లోపు | ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 500 లోపు | ఆలిండియా ఓపెన్ క్యాటగిరి 1000 లోపు | ఆలిండియా ఆల్ క్యాటగిరి 100 లోపు | ఆలిండియా ఆల్ క్యాటగిరి 1000 లోపు |
|---|---|---|---|---|
| 30 ర్యాంకులు | 122 ర్యాంకులు | 203 ర్యాంకులు | 146 ర్యాంకులు | 721 ర్యాంకులు |

# శ్రీచైతన్య విద్యాసంస్థలు
Ph: 040 66 06 06 06 | www.srichaitanya.net

4,187+
JEE ADVANCED - 2024లో శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

## IIT-JEE MAIN & ADVANCED LONGTERM 2025
క్లాసులు 15 జూన్ 2024 నుండి ప్రారంభం
ADMISSIONS OPEN

**VIJAYAWADA**
RAMAN BHAVAN-I : 97040 65666, 96526 99222

**VISAKHAPATNAM**
80740 17511, 91772 06961

**GUNTUR**
97042 88444

| ALL INDIA / STATE RANKS | JEE MAIN-2024 | JEE ADV-2024 | AP EAPCET | TS EAPCET |
|---|---|---|---|---|
| <=2500 | 100% | 100% | 80% | 80% |
| <=5000 | 100% | 100% | 60% | 60% |
| <=10000 | 75% | 75% | 30% | 30% |
| <=20000 | 50% | 50% | 20% | 20% |
| SC/ST/PW BEST RANKERS | 60% | 60% | | |

*Best of one is taken into Consideration *పై రాయితీలు పరిమిత కాలం వరకే

Scan QR code for WEBSITE

ADMISSIONS OPEN
Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION
COACHING CENTRES
www.srichaitanyaknowledgehub.com

VIZAG 91774 44307

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP/AITS

10-6Pg8exHMNWJQE.qxd:10-6Pg8exHMNWJQE.qxd 1/1/02 7:37 AM Page 1



# రామోజీకి కన్నీటి వీడ్కోలు

**అశేష అభిమానుల అశ్రుతర్పణం మధ్య అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**

**కిషన్‌రెడ్డి, చంద్రబాబు, జస్టిస్ ఎన్వీ రమణ, మంత్రులు తుమ్మల, జూపల్లి, సీతక్క, గిరీష్ సంఘీ సహా పలువురు ప్రముఖులు హాజరు**

**స్వయంగా పాడె మోసి రామోజీకి శ్రద్ధాంజలి ఘటించిన చంద్రబాబు**



ఫిల్మ్‌నగర్‌లో రామోజీరావు పార్థివదేహానికి అంత్యక్రియల దృశ్యం



అంత్యక్రియల వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్) జూన్ 9, ప్రభాతవార్త:** రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంతిమయాత్ర ముగిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీలోని నివాసం నుంచి ప్రారంభమైన యాత్ర.. ఆయన ముందే సిద్ధం చేసుకున్న స్మారక కట్టడం వరకు కొనసాగింది. అక్షర యోధుడికి కడసారి వీడ్కోలు పలికేందుకు వివిధ పార్టీలకు చెందిన నేతలు, రామోజీ గ్రూపు సంస్థల ఉద్యోగులు, ప్రజలు తరలివచ్చారు. రామోజీరావు పార్థివదేహం వద్ద కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఫిల్మ్‌సిటీలోని రామోజీ గ్రూపు కార్యాలయాల మీదుగా స్మారక కట్టడం వరకు అంతిమయాత్ర సాగింది.

**అంతిమయాత్రలో కుటుంబసభ్యులు**

అంతిమయాత్ర వాహనంపై కుమారుడు, ఈనాడు ఎండి సిహెచ్.కిరణ్, కోడళ్లు శైలజాకిరణ్, విజయేశ్వరి, మనవరాళ్లు సహరి, బృహతి, దివిజ, కీర్తి సోహన, మనవడు సుజయ్, కుటుంబసభ్యులు ఉన్నారు. వీరితోపాటు సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర మాజీమంత్రి, ఎమ్మెల్యే సుజనా చౌదరి తదితరులు వాహనంపై ఉన్నారు.

**రామోజీరావు పాడె మోసిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు**

రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంతిమయాత్ర స్మృతివనం వద్దకు చేరుకుంది. ఫిల్మ్‌సిటీలోని నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర.. రామోజీ గ్రూపు సంస్థల కార్యాల యాల మీదుగా స్మారక కట్టడానికి చేరింది. అంత్యక్రియలకు టిడిపి అధినేత చంద్రబాబు హాజరయ్యారు. స్మృతివనం వద్ద నివాళులర్పించిన అనంతరం రామోజీరావు పాడె మోశారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, సినీ ప్రముఖులు, రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**అధికార లాంఛనాలతో రామోజీ అంత్యక్రియలు**

అక్షర యోధుడు, రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంత్యక్రియలు ముగిశాయి. తెలంగాణ ప్రభుత్వ అధికార లాంఛనాలతో పూర్తి చేశారు. గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని విశాలమైన ప్రాంతంలో ఆయన నిర్మాణం చేయించుకున్న ఆ స్మృతి కట్టడం వద్దే అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు. రామోజీరావు చితికి కుమారుడు, ఈనాడు ఎండి సిహెచ్ కిరణ్ నిప్పంటించారు. రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది, అభిమానుల 'జోహార్ రామోజీరావు' నినాదాల మధ్య అంత్యక్రియలు ముగిశాయి.

**అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రముఖులు**

అంత్యక్రియల్లో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్‌తోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, వార్త సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘి, తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్కతో పాటు బిజెపి ఎంపిలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తదితరులు హాజరయ్యారు. కేంద్ర మాజీమంత్రి సుజనాచౌదరి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, చింతమనేని ప్రభాకర్, రఘురామ కృష్ణరాజు, అరిమిల్లి రాధాకృష్ణ, వెనిగండ్ల రాము, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి గోపాలకృష్ణారావు దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 9, ప్రభాతవార్త :** దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి గోపాలకృష్ణారావు దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన చిట్టూరి యఘ్నేశ్వర నారాయణ గుప్తా మరియు ఆయనకుటుంబ సభ్యులు రు.1,01,116 ల విరాళాన్ని ఆదివారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపం డితులు వేదాశీర్వచనం పలికారు.

**భక్తుల రద్దీ:** దుర్గమ్మ దర్శనానికి భక్తులు ఆదివారం కావడంతో పెద్దఎత్తున తరలివచ్చారు. వారికి త్వరితంగా దర్శనమయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు.

**అలరించిన నృత్యనీరాజనం:** దుర్గమ్మ ఆలయంలోజరిగే నృత్యనీరాజనం కార్యక్రమంలో ఆర్ఎస్‌వై రాజేశ్వరి శిష్యబృందం నృత్య ప్రదర్శన ఆదివారం భక్తులను అలరించింది.

**ఆదాయం రు.51లక్షలు:** దుర్గమ్మ ఆలయానికి వచ్చే భక్తులు ఆదివారం కొనుగోలు చేసిన పలు రకాల సేవా టికెట్ల ద్వారా రు.51,03,032ల ఆదాయం లభించినట్లు ఇఒ కెఎస్ రామారావు తెలిపారు.

# సైబర్ బాధితులకు లోక్‌అదాలత్ ద్వారా రూ.7.9 కోట్ల అందజేత

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోతున్న బాధితులను ఆదుకునేందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేబట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. గడచిన కొన్ని నెలల కాలంలో అమాయ కులు, మహిళలను మాయమాటలతో పాటు భయభ్రాంతులకు గురిచేసిన సైబర్ నేరగాళ్ల వారి బ్యాం కు ఖాతాలలో వున్న కోట్లాది రూపాయలను నిమిషాల వ్యవధిలో కొల్లగొట్టిన విషయం తెలిసిందే. దీనిపై వెంటనే ఫిర్యాదు చేసిన బాధితుల పక్షాన నిలిచిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు హుటాహుటిన కేసులు నమోదు చేసి సైబర్ నేరగాళ్లు, వారి సహచరుల బ్యాంకు ఖాతాలలో వున్న బాధితుల కోట్లాది రూపాయల నగ దును జప్తు చేయడం విదితమే.

ఇక ఇలా దేశవ్యాప్తంగా అయా నగరాలలోని బ్యాంకుల్లో జప్తు చేసిన నగదును బాధితులకు అందజేసే కార్యక్రమం ఈ నెల ఎనిమిదవ తేదీన శనివారం నాడు హైదరాబాద్‌లో జరిగిన మెగా లోక్ అదాలత్‌లో జరిగింది. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులతో పాటు రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ అధికా రులు ఈ మెగా లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా 2973 కేసులకు సంబంధించిన బాధితులకు ఏడు కోట్ల 90 లక్షల రూపాయలను అందజేశారు. ఇ దే సమయంలో పెండింగ్‌లో వున్న మరో 1171 కేసుల విచారణను వేగవంతం చేశారు. వీరికి కూడా న్యాయం చేసేందుకు చర్యలు చేబట్టారు. కాగా గత మార్చి నెల లో 803 కేసులను పరిష్కరించి మూడు కోల 66 లక్షల 83 వేల 748 రూపాయలను బాధితులకు అందచేశామని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్ ఆదివారం నాడు మీడియాకు వెల్లడించారు. కాగా సైబర్ నేరగాళ్ల ఆగడాలపై ప్రజలు నిరంతరం అప్రమత్తంగా వుండాలని, ఎట్టి పరిస్థితుల్లో వారికి భయపడవద్దని ఆమె కోరారు. ఈ తరహా ఘటనలపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు.

# హ్యాక్ ఐ యాప్‌ను హ్యాక్ చేసిన ఢిల్లీ నేరగాడి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పోలీసు శాఖ లోని కీలకమైన హ్యాక్ ఐ యాప్‌ను హ్యాక్‌చేసి అందులోని సమాచారాన్ని బహిరంగంగా వేలం వేసిన ఢిల్లీకి చెందిన నేరగాడిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు. ఇంతకుముందు ఢిల్లీలో ఆధార్‌కార్డుల వివరాలు భద్రంగా వుండే సర్కారు యాప్‌ను ఇదే తరహాలో హ్యాక్‌చేసి అందులోని సమాచారాన్ని లీక్‌చేసినట్లు తేలింది. వివరాలను డిజిపి రవిగుప్తా ఆదివారం మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర పోలీసు శాఖలో హాక్ ఐ ప్రత్యేకత గురించి తెలిసిందే. మొబైల్ అప్లికేషన్‌గా వున్న ఈ యాప్‌ను మహిళలతోపాటు అనేకమంది పోలీసులకు నేరుగా ఫిర్యాదు చేసేందుకు వాడుతుండడం విదితమే. హాక్ ఐ యాప్ ఏర్పాటయ్యాక మహిళలతోపాటు అనేక మంది బాధితులు నేరుగా పోలీసులకు యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం సులభతరంగా మారింది. ఈ యాప్‌ను వారంరోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు హ్యాక్‌చేసి ఇందులోని సమాచారాన్ని బహిరంగ పరచి వాటిని వేలం వేస్తున్నట్లు సోషల్ మీడియాలో వెల్లడించడం సంచలనం రేపింది. దీనిపై సైబర్‌సెక్యూరిటీ బ్యూరో అధికారులు కేసు నమోదుచేసి ప్రత్యేక ఉపకరణాలను వాడి హాక్ ఐ యాప్‌ను ఎవరు హ్యాక్ చేశారనే దానిపై విచారించగా ఢిల్లీకి చెందిన ఓ నేరగాడు ఈ నేరానికి పాల్పడినట్లు తేలింది. గత యేడాది ఢిల్లీ రాష్ట్రంలో ఆధార్‌కార్డుల సమాచారం వుండే ఓ యాప్‌ను ఇతడు హ్యాక్‌చేసి సమాచారాన్ని బహిరంగ పరిచినందుకు అరెస్టు చేశారు. అయితే బెయిల్‌పై వచ్చిన ఇతను వారం క్రితం తెలంగాణ పోలీసు విభాగంలోని హాక్ఐ యాప్‌ను హ్యాక్ చేసి అందులోని సమాచారాన్ని చోరీచేశాడు. ఇతన్ని శనివారం ఢిల్లీలో అరెస్టు చేశారు. ఇదే సమయంలో టిఎస్ కాప్ యాప్‌ను కూడా ఇతరు హ్యాక్ చేసేందుకు యత్నించినా అందులో సఫలం కాలేకపోయాడు. హాక్ ఐ యాప్ హ్యాకింగ్‌లో ఇంకా ఏమైనా నేరం జరిగిందా? అనే దానిపై విచారణ సాగుతోంది. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్, ఎస్‌పిలు భాస్కరన్, విశ్వజింత్ తదితరులను డిజిపి అభినందించారు.

# పోటెత్తిన భక్త జనం : సామాన్య భక్తులకు తిప్పలు

## రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు



**శ్రీకాళహస్తి,జూన్ 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకొని బాధల నుంచి విముక్తి పొందటానికి ప్రయత్నిస్తున్నారు. ఆదివారం ఈ పూజలు జరిపించుకున్న భక్తులు దర్శనాలకు తిప్పలు పడ్డారు.

**రోజుకో విధానం :** ఆలయంలో అధికారులు రోజుకోక విధానం అమలు చేస్తున్నారు. కంచుగడప నుంచి ఎటు చూసినా క్యూలైన్లు ఏర్పాటు చేయటంతో గందరగోళంగా మారింది. ఈ గేట్ల మాయాజాలంతో ఎవరు ఎటు వెళ్ళాలో దర్శనాలకు అవకాశం మెంతో తెలియని స్థితి చోటు చేసుకుంది. ఇక ఆలయంలోపలకు వెళ్ళటానికి ఏర్పాటు చేసిన గేట్లునుంచి ఎవరు ఎటు వెళుతున్నారు. అంతుచిక్కని ప్రశ్న. ఎవరు విఐపిలో ఎవరు సామాన్య భక్తులో తెలియలేదు. గతంలో దళారుల దందా విచ్చల విడిగా సాగింది. ప్రస్తుతం శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. దాంతో దళారులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఆదివారం నుంచి ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించే వారితో వచ్చే దళారులను కంచుగడప వద్ద కట్టడి చేసారు. దాంతో భక్తులు అనందంగా భావిస్తున్నా, దళారులు మాత్రం గింజుకుంటున్నారు. శ్రీకాళ హస్తీశ్వరాలయంలో సంస్కరణలు ప్రవేశ పెడు తున్నారు. కానీ పర్యవేక్షించే దిక్కు కరువయ్యారు. దాంతో సంస్కరణలు కేవలం ఫైళ్లకే పరిమితమౌతున్నాయి. ఇక్కడప్రోటోకాల్ దర్శనాల పేరిట దర్శనాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమౌతున్నాయి.

**పట్టించుకోని ఇఓలతో వ్యవస్థ అస్తవ్యస్తం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వ్యవస్థ అస్తవ్యస్తంగా మారటానికి కారణం రెగ్యూలర్ ఇఓలు లేకపోవటం ఉద్యోగ విరమణ చేసే వారిని ఇక్కడ ఇఓలుగా నియమించుకోవటంతో వచ్చిన అధికారికి ఇక్కడి కొందరు సిబ్బంది ప్రలోభా లకు గురి చేస్తున్నారు. వారం రోజులుగా సంస్క రణలు అమలుకు నాయకుడు పట్టుపట్టడంతో భక్తులకు సంబరం, దళారులకు దుఃఖం అన్నట్లు మారింది. ఆలయంలో పని చేస్తున్న సిబ్బందికి లాడ్జిల్లో పని చేసే వారికి అవగాహన కుదుర్చుకొని ప్యాకేజిలు అమలు చేస్తున్నారు. ఆదివారం రాత్రి వచ్చే భక్తులకు గదులు ఇప్పించినపుడే ఒప్పందం కుదుర్చుకుంటారు. లాడ్జి రేటుతో పాటు ఆలయంలో ప్రత్యేక, సత్వర దర్శనాలకు ప్యాకేజిలు ఖరారు చేసుకుంటారు. ఉదయం దళారి నుంచి ఫోన్ దర్శనాలకు రాచబాటగా మారింది. అయితే తమ ఒప్పందాలు బయట పడకుండా పరిశీలనకు అధికారులు వచ్చే సమయంలో మాత్రం ఎక్కడ లేని నిబంధనలంటూ అమలు చేస్తున్నారు. ప్రకటనల్లో మాత్రం సామాన్యభక్తుల దర్శనాలకు పెద్ద పీట. ఆచరణలో అంతా పలుకుబడి మయం చేస్తున్నారు.

**30వేల మంది దర్శనం**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి సుమారు 30వేల మందిభక్తులు దర్శించుకున్నట్లు సాయంత్రం విడుదల చేసిన సమాచారంలో ఆలయాధికారులు పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలను 5వేల మంది పూజలు జరిపించు కున్నట్లు ప్రకటించారు. ఉదయం నుంచి 30వేల మంది దర్శించుకున్నట్లు ప్రకటించారు.

# తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్‌పర్సన్‌గా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి

**సభ్యులుగా ప్రదీప్‌కుమార్‌రెడ్డి, రిటైర్డ్ ఐఎఎస్ చిత్రా రామ చంద్రన్ నియామకం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పి లేట్ ట్రిబ్యునల్ చైర్‌పర్స న్‌గా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి(రిటైర్డ్), తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ సభ్యులుగా పల్లె ప్రదీప్‌కుమార్‌రెడ్డి (అడ్వకేట్, జ్యూడిషియల్ మెంబర్), రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిత్రారామచంద్రన్ (టెక్నికల్, అడ్మినిస్ట్రేటివ్ మెంబర్) బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ ప్రభుత్వ జిఒ నం.67 ద్వారా జస్టిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి ట్రిబ్యునల్ చైర్మన్‌గా, జిఒ నెం.68 ద్వారా సభ్యులుగా ప్రదీప్‌కుమార్‌రెడ్డి, చిత్రా రామచంద్రన్ నియమిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీచేయగా, వారు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్‌పర్స న్, సభ్యులకు 'రెరా' అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ, సభ్యులు కె.శ్రీనివాస్‌రావు, జె.లక్ష్మీనారాయణ, పుష్ప గుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం అప్పిలేట్ ట్రిబ్యునల్ చైర్‌పర్స న్, సభ్యులతోపాటు రెరా అథారిటీ చైర్మన్, సభ్యులు సమావేశమై చర్చించారు. కార్యక్రమంలో 'రెరా' అడ్జుడికేటింగ్ ఆఫీసర్ లతీఫ్-ఆర్- రెహమాన్, 'రెరా' జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పరి పాలనాధికారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలిండియా జెఇఇ-అడ్వాన్స్‌2024లో 'శ్రీచైతన్య' విజయవాడ విజయకేతనం



సిద్ధార్థ్ రెడ్డి 	జ్యోతిరాదియా 	సాయిమోహిత్ 	సాయి నాగభూషణ్

**అమరావతి, జూన్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** జెఇఇ-అడ్వాన్స్డ్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ఆలిండియా ఓపెన్ కేటగిరిలో10లోపు 4,5,6,9,10 ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారు. శ్రీ చైతన్య విజయవాడ విభాగం నుంచి ఆలిండియా ఓపెన్ క్యాటగిరీ 100వ ర్యాంకు లోపు నలుగురు విద్యార్థులు ఎన్.సిద్ధార్థరెడ్డి 34వ ర్యాంకు, ఎస్.జ్యోతిరాదియా 55వ ర్యాంకు, పివిఎస్ సాయి మోహిత్ 71వ రా ంకు, టివిఎస్ఎస్ నాగభూషణ్ 100వ ర్యాంకు సాధించారు. అదేవిధంగా ఆలిండియా ఓపెన క్యాటగిరీ 500 ర్యాంకు లోపు 27 మంది, ఆలిండియా క్యాటగిరీ 1000 ర్యాంకు లోపు 46మంది విద్యార్థులు సాధించారు. శ్రీచైతన్యలోని సూపర్-60, సి-120, సి-ఐపిఎల్ మరియు ఐపిఎల్-ఐసి ప్రోగ్రామ్స్ వల్లనే సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళా శాల యాజమాన్య ప్రతినిదులు అభినందించారు. ఈ విజయంలో ముఖ్యపాత్ర పోషించిన మా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎగ్జిక్యూటివ్ ఎజిఎం మద్దినేని మురళీకృష్ణ, డీన్స్, ప్రిన్సిపాల్స్ అభినందనలు తెలిపారు.

# ఐఐటి జెఈఈ అడ్వాన్స్ 2024 ఓపెన్ కేటగిరిలో 10లోపు 5 ఆలిండియా ర్యాంకులు శ్రీ చైతన్యవే




**హైదరాబాద్, జూన్ 9 ప్రభాతవార్త:** విడుదలైన ఐఐటి జెఈఈ అడ్వాన్స్‌డ్-2024 ఫలితాలలో ఆలిండియా మొదటి ర్యాంక్‌తో పాటు ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 4,5,6,9,10,12,14 ర్యాంకులతో శ్రీ చైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగింది. టాప్ ర్యాంకుల్లోనూ, మొత్తం ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంలో దూసుకెళ్లింది. ఆలిండియా 1వ ర్యాంకు రాఘవ శర్మ(242053073) ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 4వర్యాంకు రిథమ్ కేడియా (247025176), పుట్టి కుశాల్ కుమార్ 5వ ర్యాంకు(246150349), రాజదీప్ మిశ్ర 6వ ర్యాంకు(241016176), ధృవిన్ హేమంత్ దోషి 9వ ర్యాంకు(241106162), అల్లడబోయిన ఎస్ఎస్‌డిబి సద్దివక్ సుహాస్ 10వ ర్యాంకు (246119101) సాధించారు. ఓపెన్ కేటగిరిలో 10లోపు 5 ర్యాంకులతో పాటు 100లోపు 30 ర్యాంకులు, 1000లోపు 202 ర్యాంకుల, వివిధ కేటగిరిల్లో 100లోపు 146, 1000లోపు 721 ర్యాంకుల, మొత్తం అర్హత సాధించిన విద్యార్థుల 3,728 శ్రీచైతన్య విద్యార్థులే. ఈసారి ఐఐటిల్లో మొదటి వరుసతో పాటు మొత్తం సీట్లలో అత్యధిక శాతం శ్రీచైతన్యదేనని నిరూపించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకాడమిక్ డైరక్టర్ సుష్మా మాట్లాడుతూ... దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితరసాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టం ఇతంటి అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. అందువల్లే ఐఐటి ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులు, వారి తల్లి తండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని సుష్మ అభినందించారు. 30 సంవత్సరాల వ్యవధిలో శ్రీచైతన్య ఆసియాలోనే అతిపెద్ద విద్యా సంస్థగా అవతరించింది.


## ఐఐటి జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024లో డా.కెకెఆర్ గౌతమ్ పూర్వ విద్యార్థికి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 5వ ర్యాంక్



**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త :** జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 పోటీ పరీక్షల ఫలితాలలో డా.కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో 5, 55 ర్యాంకులు సాధించారు. పుట్టి కుషల్ కుమార్ ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 5వర్యాంకు, సతివాడ జ్యోతి రాదిత్య 55వ ర్యాంకులు సాధిం చారు. అంతేకాకుండా మొదటి 100 లోపు వివిధ కేటగిరిలలో 3, 5, 9, 12, 17, 26, 28,45, 55, 55, 64, 88, వంటి ర్యాంకులు 12 సాధించడం గమనార్హం. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

# జెఈఈ అడ్వాన్స్‌డ్ 2024లో 6 ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌లతో నారాయణ ఆల్‌టైమ్ రికార్డ్!

## తెలుగు రాష్ట్రాలతో పాటు సౌత్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ నారాయణదే



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్9:** జెఈఈ-అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో సందేశ్‌భోగాలపల్లి(హెచ్‌టి నెం. 246136003) 3వ ర్యాంక్,రాజ్‌దీప్ మిశ్రా(24106176),6వ ర్యాంక్,ఎం,బాలాదిత్య(245005057),11వ ర్యాంక్,రాఘవ్ శర్మ(242053073),12వ ర్యాంక్, బిస్మిల్ సాహు(242072080) 16వ ర్యాంక్,ఆర్యన్ ప్రకాశ్(241104226),17వ ర్యాంక్,అమోఘ్ అగర్వాల్(241050091) 20వ ర్యాంకుతో పాటు 27,28,31,33,40, 45,49,51,54,59,63,66,70,74,76,77, 82,85,87,89,90,91,94,99 వంటి టాప్ 100లోపు 31 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకునానరని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి. సింధూనారాయణ, పి.శరణి నారాయణ తెలిపారు. అలాగే వివిధమ కేటగిరీలలో ఎం.బాలాదిత్య(245005057) ఓబీసీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్,శ్రీచరణ్(246162014),పిడబ్ల్యూడీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్,రాఘవశర్మ, జనరల్ ఈడబ్ల్యుఎస్ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్, బిస్వాన్ ఎస్‌సి ఆలిండియా ఫస్ట్ ర్యాంక్,సుముఖ్ ఎస్టీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్,గుండా జ్యోష్మిత జనరల్ పీడబ్ల్యుఎస్ పిడబ్ల్యూడీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌లతో ఏకంగా 6 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులతో పెను సంచలనాన్ని సృష్టించిందని పేర్కొన్నారు, అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 1,1,1,1,1,1,2,2,3,3,3, 4,4,5, 5,6,6,7,7,8 వంటి 10 లోపు 19 ర్యాంకులు 11,11,11,12,12,16,17,19,20,20 వంటి 20లోపు 29 ర్యాంకులు,100 లోపు 126 ర్యాంకులను కైవసం చేసుకుని ఐఐటి ఆశయాలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణ సాటిలేరని,సాటిరారని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా దాదాపు 2,00,000 మందికి పైగా విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షా ఫలితాల్లో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు.

అనితరసాధ్యమైన శిక్షణ,రీసెర్చ్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్‌లు,మైక్రోషెడ్యూల్,బెస్ట్ స్టడీ మెటీరియల్, ఇంటర్నల్ ఎగ్జామ్స్,ర్యాంకింగ్ సిస్టమ్, టాప్ ఫ్యాకల్టీతోనే ఇంతటి ఘన విజయానికి కారణాలని తెలిపారు. 8వ తరగతి నుంచే జెఈఈకి అవసరమైన శిక్షణ అందిం చటంతో పాటు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు.

09-6Pg5exHMNWJQE.qxd:09-6Pg5exHMNWJQE.qxd 1/1/02 7:31 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

: fb.com/vaartha

10-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 131 పేజీలు: 12 వెల: 6.50


epaper.vaartha.com
WWW.VAARTHA.COM

విశాఖపట్నం

**నరేంద్ర మోడీ** వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణం చేసి సరికొత్త రికార్డు సృష్టించారు. గతంలో నెహ్రూ, ఇందిరల కంటే ఎక్కువ కాలం ప్రధానిగా కూడా ఆయనదే రికార్డు. సీనియర్ మంత్రులను కొనసాగిస్తూ, వివిధ రాష్ట్రాలనుంచి సమతూకంతో మంత్రులను తీసుకొనడం మోడీ రాజకీయ పరిణతికి నిదర్శనం. మొదటి ప్రమాణ కార్యక్రమం తరహాలో ఇతర దేశాధి నేతలు పలువురిని రప్పించడం ఈ పర్యాయం మరో విశేషం. దేశంలోని అధికశాతం రాష్ట్రాలలో బిజెపిని అధికారంలోకి తెచ్చిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. తెలుగుదేశం, జనసేన, జెడియు చేరడంతో ఎన్డీయే మరింత బలోపేతమైంది. అలాగే ఒడిశా అదనంగా బిజెపి ఖాతాలోకి వచ్చింది.

# మోడీ 3.0 సర్కార్

## వరుసగా మూడోసారి మోడీ ప్రధాని పదవీస్వీకారం



ఆదివారం రాష్ట్రపతి భవన్‌లో మూడోసారి ప్రధాన మంత్రిగా ప్రమాణం చేస్తున్న నరేంద్ర మోడీ



ప్రమాణ స్వీకారం అనంతరం రాష్ట్రపతి ముర్ముకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

**రాష్ట్రపతి భవన్‌లో వైభవంగా జరిగిన మంత్రుల ప్రమాణ కార్యక్రమం**

**రాజ్‌నాథ్, అమిత్ షా, గడ్కరీ సహా 72 మంది మంత్రుల ప్రమాణం**

30 మంది కేబినెట్, 36 మంది సహాయ మంత్రులు

ఒబిసిలకు 27, మైనార్టీలకు 5 బెర్త్‌లు


మంత్రులతో ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము

ఆరు దేశాల అధినేతలు రాక



ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన పలు దేశాధినేతలు

**న్యూఢిల్లీ,జూన్ 9:** భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్రమోడీప్రమాణస్వీకారంచేసారు. రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం రాత్రి 7.15 గంటలకు మోడీచేత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ప్రమాణం చేయించారు. 2014లో మోడీ తొలిసారి ప్రధాన మంత్రి బాధ్యతలుచేపట్టి 2019లోనూ విజయం సాధించి తిరుగులేని నేతగా ఎదిగారు. 2024 ఎన్నికల్లోనూ ఎన్డీయేకు 293 స్థానాలు దక్కడంతో మళ్లీప్రధానిగా పగ్గాలుచేపట్టారు. నరేంద్ర దామోదరదాస్‌మోడీ అనేనేను అంటూ ప్రమాణస్వీకారంచేసిన తర్వాత గజిట్‌లో సంతకం చేసి రాష్ట్రపతికి >>6



కిషన్‌రెడ్డి | బండి సంజయ్ | రామ్మోహన్‌నాయుడు | పెమ్మసాని చంద్రశేఖర్ | శ్రీనివాస్ వర్మ

## ఎపికి ముగ్గురు, తెలంగాణకు ఇద్దరు

**న్యూఢిల్లీ, జూన్ 9:** మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలుచేపట్టిన నరేంద్రమోడీ కేబినెట్‌లో ఈసారి రెండు తెలుగురాష్ట్రాలకు సముచిత ప్రాధాన్యం లభించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించడంతో మూడు మంత్రిపదవులు కేటాయించారు. ఒకరు కేబినెట్‌మంత్రికాగా ఇద్దరు సహాయ మంత్రులుగా ప్రమాణంచేసారు. అలాగే తెలంగాణ రాష్ట్రంనుంచి గత కేబినెట్‌లోపనిచేసిన సీనియర్ నేత గంగాపురం కిషన్‌రెడ్డికి కేబినెట్ హోదా రాగా కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్‌కు సహాయ మంత్రిపదవి లభించింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం పార్లమెంటు సభ్యునిగా గెలిచిన కింజరాపు రామ్మోహననాయుడికి కేబినెట్‌మంత్రిపదవి లభించింది. >>6



ఆదివారం రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని, కేంద్ర మంత్రులు

## 8274 రోజులు+మోడీ

### తొలి ప్రధాని నెహ్రూ కంటే ఎక్కువ రోజులు పదవిలో..

**న్యూఢిల్లీ, జూన్ 9:** స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఏర్పడిన పార్లమెంటులో ఎన్నికైన ప్రధానులందరికంటే ప్రస్తుత ప్రధాని ఎక్కువ రోజులుపనిచేసి రికార్డుసాధించారు. మొత్తం 8274 రోజులకుపైగా ప్రధాని నరేంద్రమోడీ ప్రధానిగా కొనసాగారు. దేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్‌నెహ్రూ మూడు పర్యాయాలు ప్రధానిగా కొనసాగినా 6130 రోజులు మాత్రమే పనిచేసారు. మొదటిప్రధానిరికార్డునుసైతం ప్రస్తుత హ్యాట్రిక్ ప్రధాని మోడీ అధిగమించారు. అలాగే స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 5829 రోజులు పనిచేస్తే,దివంగత మాజీ ప్రధాని భారతరత్న పురస్కార గ్రహీత అటల్‌బిహారీ వాజ్‌పేయి 2272 రోజులుపనిచేసారు. అలాగే మొరార్జీ దేశాయి కూడా 2511 రోజులు పనిచేసినట్లు పార్లమెంటు చరిత్ర >>6

## రాష్ట్రం నుంచి కేంద్రానికి ముగ్గురు మంత్రులు

### టిడిపి నుంచి రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, బిజెపి నుంచి శ్రీనివాసవర్మకు చోటు

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్రప్రభుత్వంలో ఎపి నుంచి ముగ్గురికి అవకాశం లభించింది. వారంతా ఆదివారం రాత్రి ప్రధానితో కలిసి ప్రమాణస్వీకారం చేసారు. సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో టిడిని- జనసేన - బిజెపి ఎంపీలు విజయ కేతనం ఎగురవేశారు. పోటీ చేసిన 25 స్థానాల్లో 21 గెలుచుకున్నారు. ఇందులో 16 చోట్ల విజయం సాధించిన తెలుగుదేశం ఎంపీల్లో ఇద్దరికీ కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కింది.వారిలో నర్సాపురం లోక్‌సభనుంచి గెలుపసొందిన ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మ, టిడిపి ఎంపీలు కింజరపు రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్ర శేఖర్ ఉన్నారు. కేంద్రమంత్రులుగా బాధ్యతలను చేపట్టిన కింజరావు రామ్మోహన్ నాయుడు వరుసగా మూడోసారి శ్రీకాకుళంఎంపీగా ఎన్నికయ్యారు. కేంద్ర మాజీ మంత్రి, దివంగత ఎర్రన్నాయుడి కుమారుడు. తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన ఎర్రన్నాయుడి కుమారుడిగా మంచిపేరుంది. తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో ప్రావీణ్యం ఉంది. రాష్ట్ర సమస్యలపై అనేకమార్లు పార్లమెంటు చర్చల్లో దాటిగా మాట్లాడారు. ఆయన స్వస్థలం శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం నిమ్మాడ,వయసు: 36 ఏళ్లు, విద్యార్హతలు బీటెక్, ఎంబీఏ, తండ్రి ఎర్రన్నాయుడు మాజీ కేంద్రమంత్రి. రామ్మోహన నాయుడు తల్లివిజయలక్ష్మి, భార్య శ్రావ్య, కుమార్తె నిహిర అన్వి శివాంకృతి. తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రామ్మోహన్ నాయుడుకు స్వయనా చిన్నాన్న.

మరో కేంద్రమంత్రి బాధ్యతలను చేపట్టిన పెమ్మసాని చంద్రశేఖర్ తొలి పర్యాయం ఎంపీగా గెలిచారు. గతంలో ప్రజా ప్రాతినిధ్య >>6

## జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో 2.5 లక్షల మందికి అర్హత

### గణనీయంగా పెరిగిన కటాఫ్ మార్కులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్9:** జెఇఇ(జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేసన్) అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాలు విడుదలయ్యాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటి) మద్రాస్ ఆదివారం ఉదయం ఫలితాలను ప్రకటించింది. జనరల్ కేటిగిరీ అభ్యర్థులకు కనీసం కటాఫ్ 93.2 పర్సంటైల్‌గా ఉంది. కాగా,కటాఫ్ పర్సంటైల్ 2023లో 90.7,2022లో 88.4గా ఉండగా ఈసారి అంతకంటే ఎక్కువగా ఉంది. ఐఐటి ఢిల్లీ జోన్‌కు చెందిన వేద్ లహోటీ 360 మార్కులకు 355 సాధించి సిఆర్ఎల్(కామన్ ర్యాంక్ లిస్ట్) టాపర్‌గా నిలిచాడు. ఇక ఐఐటీ బాంబే జోన్‌కు చెందిన ద్విజా ధర్మేశ్ కుమార్ పటేల్ 360 మార్కులకు 332 >>6

## కేంద్రంలో ఎపికి సముచిత స్థానం




### బిజెపి రాష్ట్ర చీఫ్ పురందేశ్వరి

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర మంత్రిమండలిలో ఏపీకి సముచిత స్థానం లభించిందని భారతీయ జనతాపార్టీ(బిజెపి) ఏపీ విభాగం అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు.ముగ్గురికి కేంద్ర మంత్రి పదవులు లభించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఏపీలో భారతీయజనతాపార్టీ, టిడిపి, జనసేన కలిసి కూటమిగా పోటీ చేసామన్నారు.మూడు మంత్రి పదవులను తాము పార్టీల పరంగా చూడమన్నారు. నర్సాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మకు మంత్రి పదవి లభించడం గురించి ఆమె ప్రత్యేకంగా మాట్లాడుతూ వర్మ భారతీయ జనతా పార్టీలో సామాన్య స్థాయి కార్యకర్తనుంచి పనిచేసారన్నారు.ఆయన అత్యంత సమర్ధవంతంగాను, అంకిత భావంతో పార్టీ కోసం పనిచేసారన్నారు. ఆయనకు కేంద్ర క్యాబినేట్‌లో చోటు లభించడం తమందరికి సంతోషంగా ఉందన్నారు.

పార్టీని నమ్ముకున్న ప్రతి బిజెపి కార్యకర్తకు ఇది స్ఫూర్తిదాయకంశం అన్నారు.ఎంపీలు కింజెరపు రామ్మోనహనాయుడు,పెమ్మసాని చంద్రశేఖర్‌లు మంచి ప్రతిభావంతులన్నారు. రామ్మోహన నాయుడు మంచి పార్లమెంటేరియన్‌గా రాణించారన్నారు.ఇప్పుడు కేంద్రమంత్రులుగా అవకాశం దక్కించుకున్న వాళ్లు కచ్చితంగా రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతామనే ఆశాభావం వ్యక్తం చేసారు. ఎపికి తగిన నిధులు సాధించడానికి వీరంతా తగిన కృషిచేస్తారన్నారు. అభివృద్ధికి డబుల్ ఇంజిన్ సర్కారు ఎంతో అవసరమన్నారు. ఇక్కడ కేంద్రంలో ఎన్డీఏ >>6

## 12న చంద్రబాబు ప్రమాణం

### ముహూర్తం: ఉదయం 11.27 గం.



**విజయవాడ, జూన్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఈ నెల 12న అమరావతిలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఇందుకు ముహూర్తం ఖరారైంది.ఒక దశలో ప్రమాణ స్వీకారానికి ముందుగా నిర్ణయించిన ముహూర్తం మారిందనే కథనాలు సీఎంవో ద్వారా వచ్చినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది.చంద్రబాబు ప్రమాణస్వీకార సమయంలో మార్పులు చేసినట్టు వచ్చిన సమాచారం పూర్తిగా అవాస్తమని తెలుగుదేశం పార్టీ వర్గాలు వెల్లడించాయి. షెడ్యూల్ ప్రకారం జూన్ 12న చంద్రబాబు ఉదయం 11.27 గంటలకు ప్రమాణస్వీకారోత్సవం చేస్తారని టిడిపి తెలిపింది. అయితే ఏపీ సీఎంవో పేరుతో వచ్చిన ట్వీట్‌లో ఉదయం 9.27 గంటలకు ప్రమాణ స్వీకారం అని తప్పుగా పోస్ట్ చేశారు. ఆ తర్వాత ఆ ట్వీట్‌ను సీఎంఓ తొలగించింది. ముందుగా నిర్ణయించిన సమయం (ఉదయం 11.27 నిమిషాలకు) ప్రకారమే చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారని పార్టీ వర్గాలు నిర్ధారించాయి. ఇదే అంశాన్ని మళ్లీ సీఎంవో వర్గాలు స్పష్టం చేసాయి.

## రామోజీకి కన్నీటి వీడ్కోలు



హైదరాబాద్‌లోని ఫిల్మ్ సిటీలో సాగిన రామోజీ అంతిమ యాత్ర



పాడె మోస్తున్న చంద్రబాబు

- '4'లో

## కాశ్మీర్‌లో బస్సుపై కాల్పులు

### 9 మంది దుర్మరణం, 33 మందిపైగా గాయాలు

**శ్రీనగర్, జూన్ 9:** జమ్ముకాశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. యాత్రీకుల బస్సు పై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తొమ్మిది మంది యాత్రీకులు ప్రాణాలు కోల్పోయారు. 33 మందికిపైగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన యాత్రీకులు వైష్ణోదేవి ఆలయానికి వెళుతుండగా రియాసీ జిల్లాలో ఈఘటన జరిగింది.ఉగ్రవాదుల కాల్పుల క్రమంలో బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయింది. వాస్తవానికి పొరుగుననే ఉన్న రాజౌరి, పూంఛ్ ప్రాంతాలతోపోలిస్తే రియాసీలో >>6

# కేంద్ర మంత్రివర్గం ఇదే..



ఆదివారం ప్రమాణం అనంతరం రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌తో ప్రధాని మోడీ, ఇతర మంత్రులు

# మోడీ 3.0 సర్కార్

>> ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తన కేబినెట్‌సహచరులకు అభివాదంచేసారు. వరుసగా మూడోసారి సార్వత్రిక ఎన్నికల్లోను బిజెపిని విజయపథంలోనడిపించిన నరేంద్రమోడీ తొలిప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ తర్వాత అంతటి ఘనత సాధించిననేతగా చరిత్రసృష్టించారు. నెహ్రూ తర్వాత ఏప్రధాని వరుసగా మూడుసార్లు తమ సారథ్యంలోని పార్టీలను ఈస్థాయిలో గెలిపించలేదు. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని పేదక ఉటుంబంలోజన్మించిన మోడీ రాజకీయాల్లో ఒక్కో మెట్టు ఎక్కుతూ 2001లో తొలిసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపట్టారు. ఆ తర్వాత ఇక రాజకీయాల్లో వెనుదిరిగి చూడలేదు.తనదైన నాయకత్వ పటిమతో వరుసగా 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో జాతీయ స్థాయిలో కమలం పార్టీకి సంపూర్ణమెజార్టీ సాధించగలిగారు. లోక్‌సభ ఎన్నికల్లో మోడీ గ్యారంటీపేరుతో గెలుపుబాధ్యతలను తన భుజాలపై వేసుకుని బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమిని విజయ తీరాలకు చేర్చారు. అటల్‌బిహారీ వాజ్‌పేయి అనంతరం మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారంచేసిన రెండవ కాంగ్రెస్సేతర నాయకుడు ప్రధానిమోడీయే. అత్యధిక కాలంప్రధానిగా పనిచేసిన మొదటి కాంగ్రెస్సేతర నాయకుడిగా కూడా ప్రధానిమోడీ రికార్డు సృష్టించారు. ప్రధానిమోడీ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నియోజకవర్గంనుంచి 1.5 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అదే 2019 ఎన్నికల్లో 4.6 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాష్ట్రపతిభవన్ లాన్స్‌లో ఈ ప్రమాణస్వీకార వేడుకలు కట్టుదిట్టమైన భద్రత మధ్య జరిగాయి. ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రిగా పనిచేస్తూ బిజెపికి తిరుగులేని నాయకుడిగా ఎదిగిన నరేంద్రమోడీని 2014 ఎన్నికల సమయంలోనే ప్రధానిఅభ్యర్థిగా నరేంద్రమోడీని అప్పటి పార్టీ జాతీయ నాయకుడు రాజ్‌నాథ్‌సింగ్ ప్రకటించారు. అప్పటినుంచి కేంద్రంలో తిరుగులేని నాయకుడిగా ఎదగడంతోపాటు రెండుపర్యాయాలు పూర్తికాలం పనిచేసిన ప్రధానిగా గుర్తింపుపొందారు. అంతేకాకుండా దేశంలో అత్యధిక రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలను ఏర్పాటుచేయడంలో ఆయన శక్తివంతమైన నాయకుడిగా కృషిచేసారు. 2024 ఎన్నికల్లో మూడోసారి ప్రధానిపదవిని చేపట్టి జవహర్‌లాల్‌నెహ్రూ తర్వాత సుదీర్ఘకాలం పనిచేసిన ప్రధాన మంత్రిగా రికార్డును సాధించారు. ఎన్డీయే కూటమిని వరుసగా మూడో సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించారు. అలాగే భారతీయ జనతాపార్టీని విజయపథంలో నడిపించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని పేద కుటుంబంల్లఓ జన్మించిన మోడీ రాజకీయాల్లో ఒక్కో మెట్టు ఎక్కుతూ 2001లో తొలిసారి గుజరాత్‌ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అప్పటినుంచి ఇక క్రియాశీలకరాజకీయాల్లో వెనుదిరిగి చూడలేదు.

# 8274 రోజులు+మోడీ

>> రికార్డులు చెపుతున్నాయి. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సైతం పదేళ్ల నాలుగురోజులపాటు పనిచేసారు. మొట్టమొదటి సిక్కు ప్రధానమంత్రిగాకూడా ఆయన రికార్డుసాధించారు. రెండుసార్లు యుపిఎ ప్రభుత్వంలోప్రధానమంత్రిగా పనిచేసారు. అలాగే దక్షిణాది రాష్ట్రాలనుంచి మొట్టమొదటిసారిగా పివి నరసింహారావు కూడా నాలుగేళ్ల 330 రోజులపాటుపనిచేసారు. 1991 జూన్ 21నుంచి 1996 మే 16వ తేదీవరకూ ఆయన ప్రధానిగా పనిచేసారు. ప్రధానమంత్రులందరిలోనూ తాత్కాలిక ప్రధానిగా గుల్జారిలాల్‌నందా అతితక్కువ కాలం అంటే 13 రోజులు మాత్రమే ప్రధానిగా రెండుపర్యాయాలు వ్యవహరించారు. తర్వాత లాల్‌బహదూర్‌శాస్త్రి ఏడాది 216 రోజులు పనిచేసారు. ఇందిరాగాంధీజీ 11 ఏళ్ల 59 రోజులు, చరణ్‌సింగ్ 170 రోజులు, మొరార్జీ దేశాయ్ రెండేళ్ల 126 రోజులు, రాజీవ్‌గాంధీ ఐదేళ్ల 32 రోజులు, విపిసింగ్ 343రోజులు, సమాజ్‌వాదిజనతాపార్టీ నేత చంద్రశేఖర్ 223రోజులు, హెచ్‌డి దేవెగౌడ 324 రోజులు, ఇంర్‌కుమార్ గుజ్రాల్ 332 రోజులు, ఇపుడు నరేంద్రమోడీ మూడోసారి ప్రధానమంత్రిగా బాద్యతలుచేపట్టారు.

## ఎపికి ముగ్గురు, తెలంగాణకు ఇద్దరు

>> ఆయన తండ్రి దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు కూడా కేంద్ర సంకీర్ణ కేబినెట్‌లో సభ్యునిగాపనిచేసినవారే. అలాగే పార్టీపరంగా ఎన్నికయిన నరసాపురం ఎంపి భూపతిరాజు శ్రీనివాస వర్మకు కేబినెట్‌లో సహాయ హోదా దక్కింది. ఆయనతోపాటుగానే మొదటిసారిగా ప్రత్యక్ష ఎన్నికల రాజకీయాల్లో అరంగేట్రంచేసి గుంటూరు ఎంపిగా గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్‌కు కూడా సహాయ మంత్రిపదవి లభించింది.

| SINGAM KUIL BLUE SUNDAY DrawDate on:09/06/24 | | ROSA DEAR SILVER SUNDAY DrawDate on:09/06/24 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:242 | DAY - KUIL SERIES Dr No:242 | DAY - ROSA SERIES Dr No:242 | DAY - DEAR SERIES Dr No:242 |
| 1st Prize Rs.100000/- 866081 | 1st Prize Rs.100000/- 574542 | 1st Prize Rs.100000/- 426895 | 1st Prize Rs.100000/- 455630 |
| 2nd Prize Rs.7000/- 12133 | 2nd Prize Rs.7000/- 41897 | 2nd Prize Rs.7000/- 25120 | 2nd Prize Rs.7000/- 18806 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06824 20894 27558 37693 45930 | 09487 34980 36930 38832 40170 | 08961 20599 35752 41392 42149 | 25646 37962 41052 45483 54896 |
| 50394 69986 71942 72868 87879 | 54437 77671 82524 96903 98836 | 43431 79920 80241 89816 91390 | 56403 56681 67734 78847 82065 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1742 2067 3306 3549 3714 4561 5721 | 2839 3436 4595 5219 5466 6471 6797 | 1138 1776 2067 2605 3142 4154 4318 | 2168 2450 3510 4458 4518 6125 6219 |
| 7214 7448 8510 | 7187 8603 9894 | 6956 9829 9967 | 6944 7354 9500 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1159 1365 5288 7039 7043 7259 7982 | 0288 1915 2362 3121 4772 4789 6024 | 1943 2248 3810 3870 5920 6458 7887 | 1001 2337 3823 5495 5531 7557 8213 |
| 8847 9234 9492 | 6341 7343 9124 | 8007 8317 8531 | 8368 9320 9373 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 1324 2713 3982 6651 8035 9368 | 0041 1743 2932 4487 5763 7275 9337 | 0256 2126 3332 4843 6366 7842 9239 | 0132 1863 3260 5243 6767 7969 9560 |
| 0153 1376 2843 4050 6766 8326 9404 | 0217 1756 3005 4496 5822 7502 9346 | 0275 2219 3549 4856 6430 7846 9245 | 0138 1901 3311 5253 6777 8089 9581 |
| 0253 1421 2919 4504 6803 8464 9411 | 0365 1820 3051 4598 5919 7838 9353 | 0332 2307 3660 5119 6569 7901 9302 | 0165 1938 3371 5316 6849 8198 9659 |
| 0332 1427 3002 4945 6886 8468 9552 | 0620 1887 3099 4608 6079 7930 9371 | 0473 2385 3874 5171 7093 8229 9594 | 0223 2126 3431 5441 6857 8228 9687 |
| 0469 1543 3065 4986 7126 8528 9562 | 0724 2049 3254 4618 6104 8236 9468 | 0600 2444 3977 5184 7178 8585 9603 | 0255 2160 3545 5591 6939 8362 9722 |
| 0603 1828 3067 5233 7195 8531 9563 | 0825 2147 3271 4672 6262 8259 9597 | 0916 2539 3978 5486 7209 8620 9613 | 0658 2169 3591 5753 6962 8372 9727 |
| 0745 1947 3136 5464 7205 8616 9696 | 0954 2151 3431 4683 6436 8581 9623 | 0974 2807 4045 5515 7340 8621 9739 | 0659 2358 4140 6040 7240 8495 9785 |
| 0770 2167 3181 5489 7490 8790 9742 | 1308 2174 3503 4695 6443 8628 9634 | 1038 2824 4103 5624 7342 8720 9776 | 0838 2414 4217 6280 7456 8524 9807 |
| 0881 2337 3210 5525 7695 8858 9849 | 1456 2328 3550 4704 6609 8666 9890 | 1080 2829 4138 5629 7469 8810 9946 | 0868 2629 4324 6339 7523 8698 9974 |
| 0947 2366 3211 5776 7728 8862 9926 | 1536 2341 3574 4941 6743 8720 9941 | 1159 2984 4288 5670 7539 8859 9959 | 0880 2701 4677 6444 7687 8939 9977 |
| 0998 2371 3541 5791 7761 8879 | 1539 2598 3600 5090 6875 8809 | 1198 3084 4373 5902 7571 8879 | 0937 2719 4687 6494 7689 9220 |
| 1202 2425 3581 5881 7909 9012 | 1565 2616 3620 5106 6970 8849 | 1472 3088 4723 6003 7574 8988 | 1078 2811 4817 6495 7844 9299 |
| 1217 2594 3797 5916 7916 9159 | 1571 2626 4051 5137 7191 8864 | 1575 3150 4788 6027 7593 8996 | 1241 2863 4914 6586 7875 9311 |
| 1226 2606 3860 5955 7932 9328 | 1588 2828 4113 5214 7205 8881 | 1880 3184 4807 6094 7711 9119 | 1502 2956 5008 6674 7902 9455 |
| 1238 2658 3871 6046 7954 9343 | 1618 2832 4265 5721 7272 9180 | 1887 3200 4809 6361 7813 9197 | 1734 3228 5112 6684 7933 9536 |

| THANGAM VAIRAM EFFORT SUNDAY DrawDate on:09/06/24 | | NALLANERAM MANI EFFORT SUNDAY DrawDate on:09/06/24 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:242 | DAY - VAIRAM SERIES Dr No:101 | DAY - NALLANERAM SERIES Dr No:242 | DAY - MANI SERIES Dr No:101 |
| 1st Prize Rs.100000/- 263208 | 1st Prize Rs.50000/- 237469 | 1st Prize Rs.50000/- 615130 | 1st Prize Rs.50000/- 126391 |
| 2nd Prize Rs.7000/- 93989 | 2nd Prize Rs.7000/- 37330 | 2nd Prize Rs.7000/- 38701 | 2nd Prize Rs.7000/- 48485 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01959 20475 23663 39434 47196 | 01839 01856 05467 10470 17637 | 00910 02870 10967 47065 49370 | 00433 01272 06504 32345 34189 |
| 54370 66309 77237 88927 98359 | 28524 44637 58717 61253 95291 | 50842 60465 68735 89790 97742 | 52079 54339 58320 86965 91204 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0144 0552 2414 3724 3774 6046 6162 | 3386 4736 4819 5323 6480 7991 8869 | 1302 1464 1691 1962 3035 3948 5457 | 0805 1708 2751 3704 4061 5029 7121 |
| 7041 7869 8860 | 9178 9551 9672 | 5612 6450 8694 | 7598 7687 8747 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1993 2893 3297 4872 6223 8333 8808 | 0635 0888 1685 1936 3100 4545 5576 | 1406 2015 3264 4093 5802 6844 6877 | 0261 0744 1355 2147 5427 6663 7238 |
| 9030 9610 9970 | 5957 7982 8791 | 8218 8341 9086 | 9046 9056 9723 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0004 2256 3254 5182 6375 7734 9425 | 0034 1905 3688 4708 6274 7345 9159 | 0201 1817 2920 4029 5552 7167 8636 | 0182 1593 3167 4949 5789 7394 9106 |
| 0067 2288 3263 5186 6582 7782 9573 | 0195 1906 3694 4798 6306 7363 9266 | 0316 1822 3014 4163 5582 7305 8767 | 0601 1690 3194 5136 6058 7397 9151 |
| 0194 2479 3539 5205 6690 7803 9574 | 0205 1979 3705 4832 6489 7480 9385 | 0491 1943 3091 4309 5617 7343 8852 | 0606 1789 3280 5139 6081 7957 9208 |
| 0250 2634 3654 5278 6696 7939 9755 | 0436 2001 3811 5079 6564 7685 9482 | 0576 1956 3338 4503 5653 7423 9060 | 0638 1907 3533 5286 6093 7990 9387 |
| 0388 2720 3731 5519 6708 8117 9823 | 0629 2659 3898 5136 6597 7765 9492 | 0613 1987 3426 4601 5665 7465 9087 | 0671 2122 3542 5311 6167 8023 9402 |
| 0799 2725 3795 5571 6712 8208 9835 | 0701 2732 3952 5363 6632 7859 9510 | 0890 1995 3513 4796 5672 7486 9296 | 0934 2379 3572 5320 6374 8091 9528 |
| 0807 2825 4057 5612 6830 8264 9869 | 0723 2775 3982 5404 6867 8058 9666 | 0965 2208 3550 4975 6164 7581 9449 | 0975 2406 4100 5337 6535 8275 9565 |
| 0965 2851 4181 5631 6871 8552 9950 | 1254 3012 4137 5556 6876 8146 9730 | 1030 2302 3644 4998 6265 7782 9739 | 1062 2886 4122 5345 6556 8339 9631 |
| 1174 2911 4448 5735 6897 8645 9961 | 1353 3071 4282 5563 7016 8342 9813 | 1185 2312 3720 5107 6276 8013 9746 | 1198 2902 4125 5364 6646 8389 9685 |
| 1516 2927 4552 5738 7008 8747 9997 | 1394 3095 4337 5636 7100 8343 9848 | 1254 2543 3772 5173 6298 8301 9829 | 1223 2911 4134 5423 6788 8510 9907 |
| 1620 3087 4708 5769 7103 8967 | 1439 3209 4566 5698 7133 8602 | 1326 2595 3778 5188 6489 8343 | 1267 2955 4247 5448 6839 8522 |
| 1773 3131 4809 5855 7119 8974 | 1553 3440 4584 5938 7181 8751 | 1409 2756 3846 5193 6520 8428 | 1293 2957 4700 5500 6948 8539 |
| 2009 3139 4897 6043 7249 9063 | 1565 3496 4591 5991 7203 8764 | 1524 2888 3920 5319 6772 8450 | 1309 2974 4764 5586 7052 8703 |
| 2057 3226 4944 6084 7269 9259 | 1727 3546 4605 6103 7267 8977 | 1762 2889 3927 5376 6847 8467 | 1429 3115 4799 5668 7163 8761 |
| 2176 3227 5042 6280 7437 9412 | 1876 3614 4695 6205 7283 9140 | 1796 2903 3987 5434 7024 8508 | 1517 3143 4839 5754 7178 8776 |

| KUMARAN VISHNU THUNDER SUNDAY DrawDate on:09/06/24 | | SWARNALAXMI LION RUBY SUNDAY DrawDate on:09/06/24 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:242 | DAY - VISHNU SERIES Dr No:242 | SWARNALAXMI SERIES Dr No:242 | DAY - LION SERIES Dr No:101 |
| 1st Prize Rs.50000/- 432793 | 1st Prize Rs.50000/- 884999 | 1st Prize Rs.50000/- 816934 | 1st Prize Rs.50000/- 672837 |
| 2nd Prize Rs.7000/- 43690 | 2nd Prize Rs.7000/- 54514 | 2nd Prize Rs.7000/- 38221 | 2nd Prize Rs.7000/- 83463 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02068 25149 27988 48256 48942 | 04561 34486 37137 41722 42699 | 16181 27531 38917 49822 51596 | 15695 26356 37812 48224 48824 |
| 72855 77305 81771 85959 98732 | 81926 82390 90994 91543 98316 | 62922 73230 73518 84257 95543 | 59421 61699 72624 83833 94483 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0821 1351 1409 1921 4975 6543 7597 | 1076 2902 3002 3109 3671 3780 5364 | 2443 2491 3821 4429 6463 6733 7324 | 0142 0464 1074 1242 1725 1754 1789 |
| 8139 9769 9970 | 6396 7350 9410 | 9018 9577 9594 | 4476 7746 7931 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0624 1246 1838 4904 6297 6863 7125 | 1826 2871 3167 3225 3378 3545 4157 | 1188 1835 1879 2362 3347 5305 7006 | 0492 1312 1612 1742 3527 4641 5762 |
| 7886 8721 9167 | 6425 6631 7043 | 7329 7865 8018 | 9145 9303 9767 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0143 1849 3217 4387 5784 7323 8679 | 0037 1723 3218 4569 6619 7687 8989 | 0091 1504 2676 3699 5290 6788 8404 | 0010 1827 2909 4361 5636 7504 8808 |
| 0205 1897 3311 4410 5981 7391 8940 | 0276 1762 3313 4582 6745 7825 9077 | 0174 1514 2697 3823 5310 6915 8825 | 0114 1874 2937 4437 5765 7735 8846 |
| 0478 2044 3409 4420 5991 7424 9051 | 0306 1881 3359 4684 6774 7867 9324 | 0365 1599 2718 3874 5319 7672 9097 | 0189 1906 3025 4492 5776 7797 8863 |
| 0490 2169 3436 4426 5994 7539 9168 | 0465 1940 3363 4792 6786 7876 9595 | 0409 1702 2890 3967 5421 7715 9150 | 0308 2074 3223 4531 5845 7969 8934 |
| 0589 2278 3484 4693 6040 7951 9228 | 0551 1994 3460 4822 6812 7919 9634 | 0694 1792 3037 4029 5437 7730 9278 | 0363 2094 3366 4538 5986 7975 8943 |
| 0731 2550 3567 4793 6108 7997 9281 | 0618 2275 3584 4855 6954 7929 9700 | 0696 1842 3113 4087 5469 7849 9544 | 0439 2147 3462 4554 6105 8012 9310 |
| 0739 2675 3678 4822 6178 8082 9298 | 0633 2320 3595 5104 7139 8079 9738 | 0722 2018 3155 4464 5615 7930 9665 | 0565 2211 3474 4613 6467 8027 9324 |
| 0767 2829 3824 4938 6292 8157 9563 | 0679 2375 3706 5239 7181 8193 9763 | 0778 2040 3321 4494 5741 7941 9756 | 0694 2308 3491 4762 6603 8074 9332 |
| 1000 2896 3858 4945 6352 8203 9609 | 0698 2389 3729 5284 7308 8283 9933 | 0800 2175 3322 4583 5896 8053 9788 | 0893 2314 3702 4797 6624 8075 9537 |
| 1295 2963 3967 5097 6489 8230 9755 | 0736 2678 3887 5437 7436 8354 9968 | 1114 2180 3380 4588 6063 8071 9905 | 0927 2376 3724 4933 6995 8115 9690 |
| 1299 3045 4018 5105 6867 8361 | 0880 2684 4037 5701 7476 8406 | 1150 2247 3425 4668 6320 8142 | 0984 2461 4157 4986 7022 8302 |
| 1305 3094 4196 5129 6874 8415 | 1261 2756 4113 6138 7562 8576 | 1411 2298 3440 4818 6578 8143 | 0992 2498 4186 5102 7116 8473 |
| 1312 3118 4312 5200 6988 8480 | 1363 2852 4410 6365 7609 8643 | 1417 2309 3476 4876 6622 8267 | 1106 2572 4202 5120 7267 8514 |
| 1328 3126 4323 5280 7122 8506 | 1482 2862 4431 6532 7652 8829 | 1494 2511 3514 4997 6636 8283 | 1159 2693 4211 5302 7314 8562 |
| 1848 3163 4364 5574 7148 8663 | 1676 3209 4526 6539 7659 8929 | 1503 2589 3684 5212 6652 8400 | 1522 2835 4241 5618 7318 8792 |

## 30 మంది కేబినెట్, ఐదుగురు స్వతంత్రులు

## 36 మంది సహాయమంత్రులు

**న్యూఢిల్లీ, జూన్ 9:** మూడోసారి ప్రధాన మంత్రిగా పాలన పగ్గాలుచేపట్టిన నరేంద్రమోడీ 72 మందిని తన మంత్రివర్గ సహచరులుగా తీసుకున్నారు. వీరిలో 30 మంది కేబినెట్ మంత్రులు కాగా ఐదుగురు స్వతంత్ర పోర్టుఫోలియోలతో వ్యవహరిస్తున్నారు. మరో 36 మంది సహాయ మంత్రులుగా ఆదివారం రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారంచేసారు. కేబినెట్‌లో ఆరుగురు మాజీ సీఎంలు కూడా ఉన్నారు. గతకేబినెట్‌లోపనిచేసిన సీనియర్లను ప్రధాని మోడీ ఈసారి కూడా కేబినెట్‌లోకి తీసుకున్నారు. కాగా కేబినెట్‌లో సామాజికవర్గాల వారీగాచూస్తే 27 మంది ఒబిసిలకు కేటాయిస్తే ఎస్సీలకు పది, ఎస్టీలకు ఐదు, మైనార్టీలు ఐదుగురికిమంత్రిపదవిఉలు దక్కాయి. ఇక పార్టీలవారీగా కూడాచూస్తే బిజెపికి సింహభాగం దక్కింది. 61 మందికి కేబినెట్‌లో చోటు లభించింది. జెడిఎస్‌కు ఒకటి, టిడిపికి రెండు,జెడియుకు రెండు, ఆర్ఎల్‌డి ఒకటి, అప్నాదళ్ ఒకటి, ఎజెఎస్‌యుకి ఒకటి, శివసేన షిండే వర్గానికి రెండు, చిరాగ్‌పాశ్వాన్ ఎల్జేపికి ఒకటి దక్కాయి. అత్యధికంగా గత ప్రభుత్వం లోని మంత్రివర్గసభ్యులకే పదవులు దక్కాయి.

**కేంద్ర కేబినెట్ మంత్రులుగా ప్రమాణంచేసినవారిలో**

రాజ్‌నాథ్‌సింగ్(మాజీ రక్షణమంత్రి)
అమిత్‌షా(మాజీ హోంమంత్రి)
నితిన్ గడ్కరీ (మాజీ రోడ్డురవాణా, షిప్పింగ్ మంత్రి)
జెపినడ్డా (పార్టీచీఫ్‌ను మళ్లీ కేబినెట్‌లోకి తీసుకున్నారు)
శివరాజ్‌సింగ్ చౌహాన్ (ఎంపి మాజీ సీఎం)
నిర్మలా సీతారామన్(గత ప్రభుత్వంలో ఆర్థికమంత్రి)
డా.ఎస్.జైశంకర్(మాజీ విదేశాంగమంత్రి)
మనోహర్‌లాల్ ఖట్టర్ (మాజీ హర్యానా సీఎం)
హెచ్‌డి కుమారస్వామి (మాజీ కర్ణాటక సీఎం)
పియూష్‌గోయల్(మాజీ వాణిజ్య మంత్రి)
ధర్మేంద్రప్రధాన్ (మాజీ విద్యాశాఖ మంత్రి)
జితన్‌రామ్ మాంఝీ(హిందూస్థానీ ఆవామి మోర్చా మాజీ బీహార్‌సీఎం)
రాజీవ్‌రంజన్‌సింగ్ (లలన్‌సింగ్, బీహార్‌సీఎం నితీశ్ విధేయుడు)
శరభానంద సోనోవాల్ (మాజీ అస్సాం సీఎం)
కింజరాపురామ్మోహన నాయుడు (టిడిపి నేత ఎంపి)
డా.వీరేంద్రకుమార్ (బిజెపి మూడోసారి మంత్రి)
జువల్ ఒరమ్ (బిజెపి)
ప్రహ్లాద్‌జోషి(కేంద్రమాజీ మంత్రి)
అశ్విని వైష్ణవ్ (కేంద్ర మాజీ మంత్రి)
గిరిరాజ్‌సింగ్ (కేంద్ర మాజీ మంత్రి)
జ్యోతిరాదిత్యసింధియా (కేంద్రమాజీ మంత్రి)
భూపేంద్రయాదవ్ (కేంద్ర మాజీ మంత్రి)
గజేంద్రసింగ్ షెకావత్( కేంద్ర మాజీ మంత్రి)
అన్నపూర్ణాదేవి (బిజెపినేత మొదటిసారి మంత్రి)
కిరెన్‌రిజిజు( కేంద్ర న్యాయశాఖ మాజీ మంత్రి)
మన్సుక్ మాండవీయ (కేంద్ర వైద్యఆరోగ్యశాఖ మాజీ మంత్రి)
హర్‌దీప్‌సింగ్ పూరీ(కేంద్ర మాజీ పట్టణాభివృద్ధిమంత్రి)
గంగాపురం కిషన్‌రెడ్డి (కేంద్ర మాజీ మంత్రి)
చిరాగ్‌పాశ్వాన్( ఎల్జేపి మొదటిసారి కేంద్ర మంత్రి)
సిఆర్‌పాటిల్ (బిజెపి)
=======

**సహాయ మంత్రులు స్వతంత్ర బాధ్యతలు**

రావ్ ఇందర్‌జీత్‌సింగ్ (ఆరుసార్లుఎంపి స్వతంత్రబాధ్యతలు)
జితేంద్రసింగ్ (ఉధంపూర్‌ఎంపి, కేంద్రమాజీ మంత్రి)
అర్జున్‌రామ్ మేఘవాల్ (కేంద్రకేబినెట్ మాజీ మంత్రి)
జయంత్‌చౌదరి (ఆర్ఎల్డీ,స్వతంత్ర ప్రతిపత్తి)

**సహాయ కేంద్ర మంత్రులు**

జితిన్‌ప్రసాద(యుపి మొదటిసారి మంత్రి)
శ్రీపాదనాయక్ (ఆరుసార్లు నార్త్‌గోవా ఎంపి)
పంకజ్ చౌదరి (గత కేబినెట్ సహాయ మంత్రి
కృష్ణపాల్ గుర్జర్ (ఫరీదాబాద్‌ఎంపి )
రామ్‌దాస్ అథవాలే(ఆర్‌పిఐ చీఫ్,గతకేబినెట్‌మంత్రి)
అనుప్రియా పటేల్ (అప్నాదళ్ చీఫ్ ఎంపి)
వి.సోమన్న (తుముకూరు కర్ణాటక)
సురేష్‌గోపి(కేరళ త్రిచూర్ ఎంపి)
చంద్రశేఖర్ పెమ్మసాని(టిడిపి మొదటిసారి మంత్రి)
ఎస్పీసింగ్ బాఘేల్ (ఆగ్రా ఐదోసారి ఎంపి)
శోభా కరాంద్లజే (బెంగళూరునార్త్ ఎంపి)
కీర్తి వర్ధన్‌సింగ్ (మూడుసార్లు ఎంపి)
బిఎల్‌వర్మ (యుపి బిజెపి ఉపాధ్యక్షుడు)
శంతనుఠాకూర్ (బెంగాల్ ఎంపి )
బండి సంజయ్‌కుమార్ (కరీంనగర్ తెలంగాణ ఎంపి)
అజయ్‌తంటా(ఉత్తరాఖండ్ బిజెపినేత)
భూపతిరాజు శ్రీనివాసవర్మ
రక్షా ఖడ్సే
కమల్‌జీత్ షెరావత్
హర్ష్ మల్హోత్రా
ప్రతాప్‌రావ్ జాదవ్
ఎల్‌మురుగన్
కమలేశ్‌పాశ్వాన్
భగీరథ్‌చౌదరి,
సతీశ్‌చంద్ర దూబె
దుర్గాదాస్ ఉయికె
సుఖాంత్ మజుందార్
సావిత్రి ఠాకూర్
తోకన్‌సాహు
రాజ్‌భూషణ్‌చౌదరి,
నిముబెన్ బంభానియా
మరళీదర్ మోహోల్
జార్జికురియన్,
పవిత్ర మార్గరెట్టా

# 2.5 లక్షల మందికి అర్హత

>> సాధించి సిఆర్ఎల్-7తో టాప్ మహిళా ర్యాంకర్‌గా నిలిచింది. ఈ మేరకు కామన్ ర్యాంక్ లిస్ట్,కేటగిరీ ర్యాంకుల జాబితాను ఐఐటీ మద్రాస్ విడుదల చేసింది. ఆదిత్య 346 మార్కులు, సందేశ్ 338 మార్కులు, కేడియా 337 మార్కులు, కుషాల్ కుమార్ 334 మార్కులు, రాజ్‌దీప్ మిశ్రా 333 మార్కులు, తేజశ్వర్ 331 మార్కులు, హేమంత్ దోషి 329 మార్కులు, సిద్విక్ సుహాస్ 329 మార్కులు సాధించి టాప్ 10లో ఉన్నారు. కాగా, జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్ష మే 26,2024న దేశ వ్యాప్తంగా జరిగింది. రెండు సెషన్‌లలో జరిగింది. ఆన్సర్ కీ జూన్ 2న విడుదల కాగా... టాప్ 2.5లక్షల మంది విద్యార్థులు మాత్రమే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించారు. ఈ ఏడాది జెఇఇ అడ్వాన్స్‌డ్‌కు కటాఫ్ మార్కులు గణనీయంగా పెరిగాయి. కాగా, అభ్యర్థులు జేఈఈఏడీవీ.ఏసీ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. పేపర్1,పేపర్2 రెండింటి స్కోర్ కార్డులను చూడవచ్చు.

# ముగ్గురు ఎపి మంత్రులు

>> అనుభవం కూడా లేదు. వృత్తిరీత్యా పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాపారవేత్త. తొలిసారి 2024లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. గుంటూరు నుంచి టిడిపి ఎంపీగా భారీ మెజారిటీతో విజయం సాధించారు. గుంటూరు జిల్లా బుర్రిపాలెం నుంచి వైద్యుడిగా అమెరికాకు వెళ్లి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. యు వరల్డ్ పేరుతో అమెరికాలో వైద్యవిద్య లైసెన్సింగ్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఆన్‌లైన్ శిక్షణ సంస్థను ప్రారంభించారు. ఆన్‌లైన్ శిక్షణ ఇస్తూ రూ.వేల కోట్ల సంపాదన. అంతర్జాతీయ పరిశ్రమలు తీసుకురావడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పనలో ఆయనకున్న అనుభవం కలిసోచ్చే అంశంగా మారింది.చంద్రశేఖర్ వయసు: 47 సంవత్సరాలు, విద్యార్హత ఎంబీబీఎస్, ఎండీ, తల్లిదండ్రులు పెమ్మసాని సాంబశివరావు. సువర్చల భార్య: డాక్టర్ శ్రీరత్న, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మరో కేంద్రమంత్రి పదవి దక్కించుకున్న నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాస వర్మను కేంద్ర క్యాబినెట్‌లోకి తీసుకోనున్నారు. ఈ మేరకు పీఎంవో నుంచి ఆయనకు సమాచారం వచ్చింది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వైకాంగ్రెస్ అభ్యర్థి గూడూరి ఉమాబాలపై 2.76 లక్షల ఓట్ల మెజార్టీతో శ్రీనివాస వర్మ ఘన విజయం సాధించారు. శ్రీనివాస వర్మ దశాబ్దాలుగా భాజపాకు సేవలందిస్తున్నారు. 1988లో ఆ పార్టీ కార్యకర్తగా రాజకీయ జీవితం ప్రారంభించారు. 1992-95లో జిల్లా యువమోర్చా అధ్యక్షుడిగా పనిచేశారు. 2008 నుంచి 2014 వరకు రెండు పర్యాయాలు భాజపా జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు. 2014లో భీమవరం పురపాలక వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందారు. ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గానూ సేవలందించారు.

# సముచిత స్థానం

>>ప్రభుత్వం ఉందన్నారు.గడిచిన ఐదేళ్ళల్లో రాష్ట్రం ఏ విధంగా కుంటుపడిందో, నిర్లక్ష్యానికి గురైందో, ఆ లోటు అధిగమించేందుకు పెద్దఎత్తున వనరులు తెచ్చుకోవడం,సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తనకు లోక్‌సభ స్పీకరు పదవి లభిస్తుందనే కథనాలపై పురందేశ్వరి స్పందించలేదు. కేంద్ర కేబినేట్‌లో బిజెపి తరపున చివరి వరకు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, పురందేశ్వరికి బెర్త్ లభిస్తుందనే కథనాలు విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి.అయితే బిజెపి అధినాయకత్వం పార్టీలో సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న భూపతిరాజు శ్రీనివాసవర్మకు అవకాశం కల్పించింది. ఇక తెలుగుదేశం తరపున కేంద్ర కేబినేట్‌లో నలుగురి స్థానం లభిస్తుందని భావించినా ఇద్దరికే అవకాశం దక్కింది.అందులో నాయుడు సీనియర్ ఎంపీగా ఉన్నారు. చంద్రశేఖర్ మొట్టమొదటి సారిగా లోక్‌సభలో అడుగుపెడుతున్నారు.

# బస్సుపై కాల్పులు

>> ఉగ్రకార్యకలాపాలు తక్కువే. తాజాగా జరిగిన దాడితో ఉగ్రవాదులు విస్తరిస్తున్నట్లు తెలుస్తోంది. గతమూడు దశాబ్దాల్లో జమ్ము కాశ్మీర్‌లో యాత్రీకుల బస్సులపై దాడులుచేయడం ఇది రెండోసారి 2017 జులైలో కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో అమర్‌నాథ్ యాత్రీకుల బస్సుపై దాడులు జరిపారు. ఈ ఘటనలో ఏడుగురుమృతిచెందారు. మరో 19 మంది గాయ పడ్డారు. గాయపడిన వారి జాబితాను రూపొందిస్తున్నట్లు జిల్లా మేజిస్ట్రేట్ విశేష్‌మహాజన్ తెలిపారు. ఓవక్క జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్రం సమాయత్తం అవుతున్నది. కేంద్ర ఎన్నికల సంఘంప్రతినిధులు ఈమేరకు రాష్ట్రంలో పర్యటించారు. ఇలాంటి సమయంలో ఉగ్రదాడులు జరగడంపట్ల పాలకయంత్రాంగం కలవరం వ్యక్తంచేస్తోంది.

# పాక్ మినహా సార్క్ దేశాల ప్రతినిధులు హాజరు

**న్యూఢిల్లీ,జూన్ 9:** ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో మూడోసారి ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఒక్క పాకిస్థాన్ మినహా ఇతర సార్క్ దేశాల నేతలు హాజరయ్యారు. రాష్ట్రపతి భవన్‌వద్ద ఏర్పాటుచేసిన ఈ వేడుకకు బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనా, మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జుతోపాటు శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘె, నేపాల్‌ప్రధాని పుష్పకమాల్ దహాల్ ప్రచండ, మారిషస్‌ప్రధానమంత్రి ప్రవింద్ జగన్నాథ్, భూటాన్‌ప్రధానమంత్రి త్సేరింగ్ తోబ్గే ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఇక విపక్ష కూటమినుంచి ఒక్క ఖర్గేమాత్రమే హాజరయ్యారు.ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఎపిముఖ్యమంత్రి గావస్తున్న చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సతీసమేతంగా హాజరయ్యారు. యుపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, బీహార్ సీఎం నితీశ్‌కుమార్, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్‌షిండే, సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ వైవిచంద్రచూడ్, మాజీ సీజెఐ ఎన్వీ రమణ, ఎన్సీపీ నేత అజిత్‌పవార్, బిజెపి సీనియర్ నాయకుడు మురళీమనోహర్ జోషి, తదితరులు హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

తేది : 10-06-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
చవితి సా.4.15,
పుష్యమి రా.9.39
వర్జ్యం ఉ.11.30-1.14
దు.మ.12.41-1.34, 2) మ.3.19-4.12,
శుభ సమయం : ఉ.9.00-9.40,
సా.5.30-5.50
రాహుకాలం - ఉ.7.30-9.00

## వారాఫలం

**మేషం :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** కొత్త, పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం పొందుతారు.

**కర్కాటకం :** శ్రమధికం. బంధువులతో ఏర్పడిన విబేదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. సోదరుల నుండి ఆస్తి లాభం పొందుతారు.

**కన్య :** ముఖ్యులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును.

**తుల :** సంఘంలో గౌరవం పొందుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాహ యత్నాలు కలిసివస్తాయి.

**మకరం:** కొత్త మిత్రులు పరిచయమైన నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** నూతన ఉద్యోగ లాభం పొందుతారు. ప్రముఖులను కలిసి విలువైన సమాచారం తెలుసుకుంటారు.

**మీనం :** ముఖ్యమైన, పనుల్లో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం, 10 జూన్, 2024




దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా(విశాఖ) చాప్టర్ కార్యదర్శి ఆదపురెడ్డి గోవిందరావు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
- ప్రభాతవార్త, విశాఖపట్నం

## వైభవంగా సింహాచలేశుని పునర్వసు హోమం



8లో

## నగర మేయర్‌ని ... మారుస్తారా?

- అవిశ్వాసం తీర్మానం పేరుతో సాగనంపుతారా ? - కూటమి విజయకేతనంతో జోరుగా చర్చ - అధికారుల్లోనూ లెక్కల అంచనాల షికారు - చంద్రబాబు ప్రోత్సహించరనే వాదనలు - ఏమీ జరగదన్న ధీమాలో హరివెంకటకుమారి




8లో






## మోదకొండమ్మా ... కరుణించమ్మా



8లో



- పాడేరులో ఘనంగా జాతర మహోత్సవాలు ప్రారంభం
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్ విజయసునీత, ఎమ్మెల్యే, ఆలయ చైర్‌పర్సన్, తదితరులు
- భారీ ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ సభ్యులు
- నిరంతరం పోలీసుల నిఘా
- పలుచోట్ల ప్రసాదాలు, మజ్జిగల పంపిణీ

## ఎలమంచిలి పట్టణానికి ... ఆర్టిసి ఎక్స్‌ప్రెస్ బస్సులు వచ్చేనా?

- ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న జనం - విజయ్ ఎమ్మెల్యే కావడంతో చిగురిస్తున్న ఆశలు



8లో

## చాపరాయికి పర్యాటకుల తాకిడి




10లో





సార్వత్రిక ఎన్నికల్లో ఎలమంచిలి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన సుందరపు విజయ్, భీమిలి ఎమ్మెల్యేగా గెలుపొందిన గంటా శ్రీనివాసరావును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసిన బ్రాండిక్స్ భాగస్వామి దొరైస్వామి
- ప్రభాతవార్త, విశాఖపట్నం

## స్టాపర్లు తొలగించారు

- ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, వెలగపూడి సూచనల మేరకు - స్పందించిన జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ



8లో

## ఎమ్మెల్యే వంశీకృష్ణకి అభినందనల వెల్లువ



8లో



## బాలికను కాపాడిన లైఫ్ గార్డులు



10లో

## వంశీ, సుందరపును సత్కరించిన నక్కపల్లి మండల టిడిపి నాయకులు



10లో

## నూకాంబిక ఆలయానికి పోటెత్తిన భక్తులు



10లో

# ఎమ్మెల్యేల సూచనలతో ... టైకూన్ జంక్షన్లో స్టాపర్లు తొలగింపు

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

నగర కమిషనర్ రవిశంకర్‌కు దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సూచనల మేరకు టైకూన్ హోటల్ వద్ద ఏర్పాటు చేసిన స్టాపర్స్‌ను ఆదివారం తొలగించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే స్పందించిన జివిఎంసి కమిషనర్ రవిశంకర్ నిర్ణయం పట్ల ఎమ్మెల్యే వంశీకి, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుకు ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

# ఎమ్మెల్యే వంశీకృష్ణకు అభినందనల వెల్లువ

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే , జనసేన జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. ఆదివారం ఉదయం శివాజీపాలెంలోని పార్టీ కార్యాలయంలో పెద్దఎత్తున పార్టీ వర్గాలు, వివిధ సంఘాల నేతలు తరలివచ్చి పుష్పగుచ్చాలు అందచేసి దుశ్శాలువతో సత్కరించారు. ఆర్టీసి మజ్దూర్ యూనియన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు, కనకమహాలక్ష్మి దేవస్థానం ఇఒ, సత్యనారాయణస్వామి దేవస్థానం ఇఒ, గ్రామ సంఘాలపెద్దలు, వార్డుకమిటీల నాయకులు, తదితరులు వంశీకృష్ణ శ్రీనివాస్‌ను అభినందించిన వారిలో ఉన్నారు. జనసేన, తెలుగుదేశం, బిజెపి నేతలు, స్థానిక నేతలు, వివిధ సంఘాల నేతలు ఎమ్మెల్యే వంశీని ఘనంగా సత్కరించారు. పార్టీ కార్యకర్తలు ,అభిమానులు ఫొటోలు దిగేందుకు ఉత్సాహం చూపించారు.

## అనితరసాధ్యురాలు "అనిత"

### జిల్లా నుంచి తొలి మహిళా మంత్రి? -కేబినెట్‌లో స్థానం ఖాయమంటున్న పార్టీ శ్రేణులు



నక్కపల్లి, జూన్ 7, ప్రభాతవార్త

జిల్లా నుంచి రాష్ట్ర కేబినెట్లో ఇంతవరకూ మహిళలు ప్రాతినిధ్యం వూహించలేదు. తొలిసారిగా పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితకు స్థానం దక్కనున్నట్లు సమాచారం. జరిగిన ఎన్నికల్లో పాయకరావుపేట నుంచి 43వేల పైచిలుకు మెజారిటీ ఆమె సాధించడం విశేషం. ఇది నియోజకవర్గ చరిత్రలో రికార్డు. గతంలో అనిత ఇక్కడినుంచి పోటీ చేసి కేవలం 7 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. మాజీ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు 33 వేల మెజారిటీతో గెలుపొందారు. ఇపుడు అనిత భారీ మెజారిటీతో గెలుపొందడం వెనుక గతంలో నియోజకవర్గంలో ఆమె చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కారణంగా చెప్పవచ్చు. 2019లో జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చాక తెలుగు దేశం పార్టీని ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించారు. ప్రతిపక్ష స్థానంలో ఉండి గట్టిగా ప్రశ్నిస్తే కేసులు, ఇళ్ళపైకి వచ్చి దాడులు చేసేవారు. సాక్షాత్తు పార్టీ అధినేత చంద్రబాబు నే అక్రమ కేసులో ఇరికించి జైలుకు పంపారు. ఈ నేపథ్యంలో దేశం పార్టీ నాయకులు ప్రభుత్వానికి ఎదురెళ్లే సాహసం చేయలేదు. సరిగ్గా ఈ సమయంలోనే ఒక పోరాట యోధురాలిగా అనిత చేసిన పోరాటం పార్టీ శ్రేణులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. కేసులకు భయపడలేదు, దాడులకు తెరవలేదు, ప్రభుత్వంపై మాటల తూటాలతో విరుచుకుపడ్డారు. ఆమెపై ఎన్నో కేసులు నమోదు అయ్యాయి. ఒకానొక పరిస్థితుల్లో ఆమె ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని తెలిసినప్పటికీ కడపలో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసిన పరిస్థితులు కూడా ఉన్నాయి .రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలలో వైసీపీ ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. తెలుగు మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా ఐదేళ్ల పాటు ఆమె చేసిన పోరాటం పార్టీ ఉనికిని చాటింది. రాష్ట్రవ్యాప్తంగా తెలుగు మహిళలతో ఉద్యమాలు నిర్వహించారు. అధికారంలో ఉన్నపుడు వందలాది మంది వెంట ఉంటారు. కానీ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెంట నిలిచే వారే నిజమైన పార్టీ విధేయులు. కష్టకాలంలో బాబు వెన్నంటి ఉండి విధేయతను చాటుకున్న అనిత రాష్ట్రవ్యాప్తంగా నారా భువనేశ్వరి పర్యటించినప్పుడు కూడా ఆమె వెంట ఉంటూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలను సమాయత్వం చేయడంలో కీలక భూమి పోషించారు అన్న విషయం వినిపించింది. ఇది ఒక భాగమైతే అనిత రాష్ట్రంలో ఎక్కడ ఏ మహిళకు ఎటువంటి సమస్య ఎదురైనా క్షణాల్లో ఆ స్థలానికి చేరుకొని వారికి అండగా నిలిచి పోరాటం చేసే చరిత్ర కూడా ఉంది. చంద్రబాబును జైల్లో పెట్టినప్పుడు పెద్ద ఎత్తున చేపట్టిన ఉద్యమాల్లో రాష్ట్రవ్యాప్తంగా కీలక పాత్ర పోషించడానికి టిడిపిలో ఒక స్థానం సంపాదించింది అనటంలో ఎటువంటి సందేహం లేదు కొత్తగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాలో విస్తృతంగా అనిత పర్యటిస్తూ అటు తనకు బాధ్యతలు చెప్పిన పాయకరావుపేట నియోజకవర్గం లో ఇంటింటికి పర్యటిస్తూ ఐదేళ్లపాటు పార్టీని బలోపేతం చేస్తూ నాయకుల్ని కార్యకర్తలను సమయతపరుస్తూ చాకచక్యంగా అడుగులేస్తూ అధిష్టానం వద్ద శభాష్ అనిపించుకునే అనితమ్మ ఆ కష్టానికి తగ్గట్టు ప్రతిఫలం ఈనాడు పొందిందని చెప్పవచ్చు..! అనిత కు కేబినెట్‌లో కీలక పదవి దక్కుతుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. ఎందుకంటే రాష్ట్రంలో ఐదేళ్ల కాలం పాటు చంద్రబాబు వెంట ఉంటూ అటు పొలిట్ బ్యూరోలోను ఇటు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా తన పాత్ర పోషిస్తూ ముందు అడుగులేసిన అనితకు అన్నీ కలిసి వచ్చాయని చెప్పవచ్చు. ఒకపక్క పాయకరావుపేట నియోజకవర్గానికి 50 ఏళ్ల రాజకీయ చరిత్రలో మంత్రి పదవి దక్కకపోవడం గత ప్రభుత్వంలో గొల్ల బాబూరావుకు మంత్రి పదవి దక్కుతుందని భావించిన నియోజకవర్గ ప్రజలు దక్కకపోవడంతో నిరాశ ఎదురైంది..! కానీ అనితమ్మ విజయం సాధించిన అప్పటినుంచి రాష్ట్ర క్యాబినెట్లో ఆమె కచ్చితంగా గుర్తింపు మొదటి క్యాబినెట్లో చోటు దక్కుతుందని పాయకరావుపేట ప్రజల కోరిక అనితమ్మతో సాధ్యమవుతుందని భావిస్తూ చర్చ కొనసాగుతుంది. అనితకు ఉన్న ఇద్దరు పిల్లలను కుటుంబ సభ్యులను పెద్దగా పట్టి టిడిపి రాష్ట్రంలో అధికారంలోకి రావాలి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి అనే ఆశయంతో రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రజలందరికీ అనిత అంటే పోరాటయోధురాలు పట్టుకుంటే సాధించి తీరుతుంది. అనే ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. అటువంటి అనితకు అనుభవంతో కూడిన పదవి కట్టబెడితే తప్పనిసరిగా రాష్ట్రంలో మరింతగా పార్టీని బలోపేతం చేయడానికి ప్రజలకు సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందని భావన అందరిలో ఉంది. మరి అనిత కష్టపడిన కష్టానికి అటు చంద్రబాబు నాయుడు, ఇటు పవన్ కళ్యాణ్, అటు బీజేపీ పెద్దలు అందరి సహకారంతో క్యాబినెట్లో చోటు కలిగితే పాయకరావుపేట ప్రజలు ఎదురుచూస్తున్న చిరకాల కోరిక తీర్చిన వాళ్ళు అవుతారని పెద్ద ఎత్తున చర్చిస్తున్నారు. మరి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లా నుంచి ప్రకటించే జాబితాలో అనితకు చోటు దక్కుతుందో లేక ఎటువంటి సాంకేతికాలు వస్తాయో వేచి చూడాల్సిందే..!

### జాతరలో సందడి చేసిన పాడేరు నూతన ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు,

### పాడేరు తాజా మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు, జూన్9, ప్రభాతవార్త

జెఇంట్ వీల్ ఎగ్జిబిషన్ ప్రారంభించి సరదాగా ఎక్కిన పాడేరు నూతన ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, పాడేరు తాజా మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సందడి చేశారు.

## పెదవలస యువతికి ఉత్తమ అచీవర్స్ అవార్డు

### 134 భాషల్లో వందేమాతరం తీరగా రాసినందుకు గుర్తింపు

### -జెడ్పీటీసి చేతులమీదుగా అవార్డు అందజేత



గూడెంకొత్తవీధి, జూన్ 9, ప్రభాతవార్త

మంచి గుర్తింపు సాధించాలనే లక్ష్యంతో ప్రత్యేకమైన ప్రతిభతో అనేకసార్లు అవార్డులు అందుకోవడం అభినందనీయమని సర్పిపట్నం జెడ్పీటీసి సభ్యులు రమణమ్మ అన్నారు. గూడెం కొత్తవీధి మండలం పెదవలస గ్రామానికి చెందిన మామిడి రమ్య తెలుగుభాషతో ప్రత్యేకమైన గుర్తింపు కనబరుస్తున్నారు. ఇప్పటికీ ఆమె 100 భాషల్లో వందేమాతరాన్ని తెలుగులో రాసి అనేక అవార్డులు సొంతం చేసుకున్నారు. తాజాగా తన ప్రత్యేకమైన ప్రతిభను చాటుతూ 134 భాషలలో వందేమాతరాన్ని తెలుగులో రాసి ఉత్తమ అచీవర్స్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన అవార్డును అవార్డు సర్టిఫికెట్ ను జెడ్పీటీసి సభ్యులు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతానికి చెందిన రమ్య వందేమాతరం గీతాన్ని ప్రపంచ భాషల్లో తెలుగులో రాస్తూ ప్రత్యేక గుర్తింపు పొందడం ... అవకాశం ఉందన్నారు. అనంతరం అవార్డు అందుకున్న మీరు మాట్లాడుతూ తెలుగు ... అవార్డులు వస్తున్న అవార్డులను తీసుకోవడం వెనుక ఆర్థికంగా వెళ్లేందుకు ఇబ్బందులు ఉన్నాయని అందుకే ఆన్లైన్ ద్వారా తీసుకోవాల్సి వస్తుందన్నారు. ఆర్థికంగా ప్రోత్సహిస్తే మరింత గుర్తింపు తీసుకు వస్తానని ఈ బెస్ట్ అచీవర్స్ అవార్డ్ వైద్యుడు లక్ష్మి నాయక్, ఏలూరు డిడి గోవిందరాజు సహకారంతో తీసుకోవడం జరిగిందని గుర్తించి సహకరిస్తే మన్యానికి మంచి పేరు తీసుకు వస్తానని ఆమె అన్నారు.

## రైతు భరోసా కేంద్రాలలో పంపిణీ చేసే విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ



గూడెంకొత్తవీధి జూన్ 9, ప్రభాతవార్త

మండలంలో రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ అన్నారు. ప్రస్తుతం దామనపల్లి పంచాయితీలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సోమవారం నుండి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. విత్తనాలు తీసుకునే రైతులు ఆధార్ కార్డు భూమి పత్రాల జిరాక్సులను సమర్పించాలన్నారు.

# ఘనంగా మోదకొండమ్మ జాతర ప్రారంభం



పాడేరు, ప్రభాతవార్త :

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా ఆదివారం ప్రారంభం అయ్యాయి.ఉత్సవాలు ప్రారంభోత్సవ ం సందర్భంగా అమ్మవారి ఆలయంలో తెల్లవారు జామునే జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత,ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,డాక్టర్ తమర్భ నరసింగరావు దంపతులు,జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట్,ఐటిడిఎ పిఒ అభిషేక్,పాడేరు సబ్‌కలెక్టర్ దాత్రిరెడ్డి,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు, శివరత్నం దంపతులు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి గుల్లి సింహాచలం నాయుడు,రమాదేవి దంపతులు,ఉత్సవ కమిటీ చైర్మన్ కొట్టగుల్లి రామారావు,భాగ్యలక్ష్మి దంపతుల్డి,జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వైశిష్ట,మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అమ్మవారి గర్భగుడిలో డప్పువాయిద్యాలు నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తల్లిఘటాన్ని, అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని,అమ్మవారి పాదాలను మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన సతకంపట్టు వద్దకు శిరస్సుపై పెట్టుకొని ఆలయంలో నుంచి బయటకు తీసుకువచ్చారు.సతకంపట్టు వద్ద ప్రతిష్టించేందుకు వేలాది మంది భక్తులతో భారీ ఊరేగింపుగా వస్తూ డప్పువాయిద్యాలతో మందు గుండు సామాగ్రి కాల్చుతూ గరగల నృత్యాలు,ధింసా నృత్యాలు,కేరళ నృత్యాలు,తదితర నేల వేశాలతో ఈ ప్రతిష్ట ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి పాదాలు, ఘటాలు,ఉత్సవ విగ్రహాన్ని శిరస్సుపై పెట్టుకోడవానికి భక్తులు ఎగబడ్డారు.అమ్మవారి పాదాలు,ఘటాలు, ఉత్సవ విగ్రహం ఎత్తుకుంటే అనుకున్న కోర్కెలు అమ్మవారిని కోరితే అమ్మవారి అనుగ్రహిస్తారనే నమ్మకంతో ఎంత ఇబ్బందులు పడినా పాదాలు,ఘటాలను,ఉత్సవ విగ్రహాన్ని ఎత్తుకొని మోసేందుకు మహిళలుతో పాటు పురుషులు సైతం పోటీ పడ్డారు.ఊరేగింపు అనంతరం సతకంపట్టు వద్ద జిల్లా కలెక్టర్ విజయసునీత, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు తదితరులు సకతంపట్టు చుట్టూ పాదాలను,ఘటాలను,ఉత్సవ విగ్రహాన్ని శిరస్సుపై పెట్టుకుని ప్రదర్శనలు చేసి అనంతరం సతకంపట్టు వద్ద వాటిని ప్రతిష్టించారు.దీంతో ఉత్సవాలు మూడు రోజుల జాతర మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి.దీంతో సతకంపట్టు వద్ద అమ్మవారి కొలువుదీరి ఉన్నారు. అల్లూరి జిల్లా రెవెన్యూ అధికారి పద్మలత,ఉత్సవ కమిటీ చైర్మన్ కొట్టగుల్లి రామారావు, ప్రధానకార్యదర్శులు యాదగిరి శ్రీనివాస్,తమర్భ ప్రసాదనాయుడు, కొమ్మోజి వెంకటరమణ,ఉత్సవ, ఆలయ కమిటీ సభ్యులు బాబురావు,రాజబాబు, బాలన్నమాస్టార్, కొట్టగుల్లి రమేష్‌నాయుడు,గబ్బాడ సింహాచలం,ఉప్పల వెంకటరత్నం,శివరాత్రి శ్రీనివాస్,లకే నానిపాత్రుడు,ధర్మారావు,నాని,వరప్రసాద్, ధర్మారావు,మాగాపు మోహన్,యువతి త్రినాధ్,కొణతాల సతీష్,ఇందల శ్రీను,పూర్వ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బూరెడ్డినాగేశ్వరరావు,పోలుపర్తి గోవిందమాస్టార్, బూరెడ్డి రామునాయుడు,గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు,గిరిజన సంక్షేమశాఖ ఈఈ డివిఆర్ఎం రాజు.పాడేరు ఎంపిడిఒ సాయి నవీన్,వర్తక సంఘం అధ్యక్షులు ఇమ్మిడిశెట్టి అనీల్‌కుమార్,డివిఎన్ అప్పలరాజు (డివిఎన్‌మూర్తి), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,వివిద పార్టీల నాయకులు, వివిద శాఖల అధికారులు,భక్తులు అధిక సంఖ్యలో హజర్యారు. ఇదిలా ఉండగా సతకంపట్టు వద్ద అమ్మవారి విగ్రహం,పాదాలు,ఘటాలు ప్రతిష్టించే కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా పాడేరు ఏఎస్పీ ధీరజ్ పర్యవేక్షణలో పాడేరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ దేవరాపల్లి నవీన్‌కుమార్,పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు బందోబస్తును ఏర్పటు చేసారు.

### జాతరకు పక్కా ఏర్పాట్లు : కలెక్టర్ విజయసునీత

అమ్మవారి జాతర మహోత్సవాలు మూడు రోజులు అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని ఉత్సవాలకు పక్కాగా అన్ని ఏర్పాట్లు చేసామని అల్లూరి జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత తెలిపారు. స్థానిక విలేకరులతో కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం జాతరకు వివిద ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఉత్సవాలకు రానున్నారన్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు.అలాగే పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు,తాజా మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, తదితరులు అమ్మవారి ఉత్సవాలు ఏర్పాట్లు అలాగే అమ్మవారి జాతర మహోత్సవాలపై వివరించారు.భారీ ఎత్తున భక్తులు వచ్చి అమ్మవారి ఆశిస్సులు తీసుకున్నారు.ఈ ఉత్సవాలు ప్రారంభ కార్యక్రమంలో ఎపిమెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ నరసింగరావు, టిడిపి నాయకులు బొర్రా నాగరాజు,కొట్టగుల్లి సుబ్బారావు, బిజెపి నాయకులు కురుసా ఉమమహేశ్వరరావు,సల్లా రామకృష్ణ,కూడా కృష్ణారావు, పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి, జెడ్పీ చైర్‌పర్సన్ భర్త మూర్తి,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర, పట్టణ ప్రముఖులు, వ్యాపారులు ,భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సవాల మూడు రోజుల సందర్భంగా పాడేరు మెయిన్‌రోడ్డులో ఏర్పాటు చేసిన సతకంపట్టు వద్ద అమ్మవారి పాదాలు,అమ్మవారి తల్లిఘటం,అమ్మవారి ఉత్సవవిగ్రహం ప్రతిష్టతతో సతకంపట్టు వద్ద అమ్మవారు కొలువుదీరారు. అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున క్యూలైన్లో వెళ్ళి దర్శించుకున్నారు.

# మేయర్‌ని మారుస్తారా?

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

కూటమి విజయ దుందుబి మోగించిన నేపథ్యంలో మేయర్ స్థానంలో హరివెంకటకుమారి ఉంటారా? ఉండరా?నిన్నటి వరకు మెజార్టీ లేక ప్రతిపక్షంలో కూర్చున్న టిడిపి, ఇతర పార్టీలు తాజా సార్వత్రిక ఎన్నికల్లో సాధించిన విజయం నేపథ్యంలో లెక్కలు మారి కూడికలు తారుమారై అవిశ్వాసతీర్మానం అస్త్రాన్ని ప్రయోగించి మేయర్‌ని మార్చే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తుంది. మున్సిపల్ చట్టం ప్రకారం నాలుగేళ్ళ పదవికాలం పూర్తవకుండా అవిశ్వాస తీర్మానం పెట్టి మేయర్‌ని మార్చవచ్చా అనే సందేహం ఇప్పుడు అత్యధికులలో పెరుగుతున్న అనుమానం.ఇప్పుడున్న పాలకమండలి గెలిచి మూడేళ్ళ మూడు నెలలు అయ్యిం ది. జివిఎంసికి 2021 మార్చిలో ఎన్నికలు జరిగాయి. వైసిపి 59 వార్డులను గెలుచుకోగా, టిడిపి 30, జనసేన మూడు, సిపిఐ, సిపిఎం,బిజెపి నుంచి ఒక్కొక్కరు, ఇండిపెండెంట్లు నలుగురు కార్పొరేటర్లుగా ఎన్నిక య్యారు. తర్వాత జరిగిన పరిణామాల్లో ముగ్గురు టిడిపి కార్పొరేటర్లు వైసిపికి మద్దతు ప్రకటించగా, ఇండిపెండెంట్లుగా గెలిచిన ఇద్దరు జనసేనలో చేరారు. ఇదిసార్వత్రిక ఎన్నికలు జరగకముందు నాటి ఎపిసోడ్. అయితే ఇటీవల ఎన్నికల్లో కూటమి విజయం సాధించడంతో వైసిపి కార్పొరేటర్లు పలువురు టిడిపి జనసేనల్లో చేరేందుకు సిద్ధమవుతున్నారని తెల్సింది. ఈకథనం బయట చక్కర్లుకొట్టడం మొదలు అవ్వడంతో ప్రచారం పెరిగి బయటికి వచ్చిన కీలక అంశం మేయర్ పదవికి కుదుపులు రాబోతున్నాయని టిడిపికి ఉన్న 30 మందికార్పొరేటర్లు యధావిధిగా ఒక్కటిగా ఉండి ముగ్గరు జనసేన, సిపిఎం, సిపిఐ, బిజెపిలతోకలిపి 36 సీట్లు అవుతాయి. తూర్పు ,పశ్చిమ, ఉత్తరం, దక్షిణం, పెందుర్తి, గాజువాక, భీమిలి, ఎస్‌కోటలతో కలిపితే అయ్యే మొత్తం సీట్లు 44, టిడిపి, జనసేన పార్టీల్లోకి జంప్ అయ్యే వాళ్ళు గెలిచిన ఎమ్మెల్యే స్థానాలతో కొత్తగా వచ్చే ఎమ్మెల్సీ స్థానాలతోను కలిపి పూర్తి మెజార్టీ పెట్టి టిడిపి మేయర్ పీఠం పట్టేయడం ఖాయం అనేది కొందరు చర్చిస్తున్న తాజా అంశం.వీరి లెక్కల్లోను కూడికల్లోను నిజంగానే ఇది ఇలాగే జరిగితే హరివెంకటకుమారి మేయర్ పీఠం నుండి దిగగక తప్పదనే అనుమానాలు ఊపందుకుంటున్నాయి. అయితే మేయర్‌గా హరివెంకటకుమారి పార్టీలకు అతీతంగా పరిపాలన గావించారు.టిడిపి కార్పొరేటర్లు ఆమె ముందు పెట్టిన సమస్యలను వెనువెంటనే పరిష్కరించి గొప్ప మేయర్‌గా పేరుగాంచారు. అలాగే విశాఖ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపచేసి ఎన్నో అవార్డులు , రివార్డులు సైతం విశాఖ అంబుల పొదిలో వేశారు. అభివృద్ధి తంత్రంతో జివిఎంసిని పురోగతి వైపు నడిపించిన మేయర్ హరివెంకటకుమారికి అన్ని విధాలా వ్యతిరేకత ఉండదని మరోకోణంఒ పలువరు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాబోయే సీఎం చంద్రబాబుసైతం సాఫ్ట్ కార్నర్‌తో చూసి చూడనట్టు వదిలేసే అవకాశాలు కనపడవచ్చని రాకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే మేయర్ హరివెంకటకుమారి మాత్రం ధీమాగా ఉన్నారు. తన పదవికి ఎలాంటి ఢోకా ఉండే ఛాన్స్ లేనేలేదని నమ్ముతున్నారు. టిడిపి వంటి కౌన్సిల్ విపక్ష పార్టీలు, మారి ముఖ్యంగా చంద్రబాబు వంటి మహోన్నత వ్యక్తిఇలాంటి చర్యల్ని ప్రోత్సహించరనే సానుకూల దృక్పథంతో ఉన్నారు.

### -పార్టీలకు అతీతంగా హరి వెంకటకుమారి సేవలు

మేయర్ హరి వెంకటకుమారి పార్టీలకు అతీతంగా సేవలు అందించిన పేరు సంపాదించుకున్నారు...అలాగే జివిఎంసిని అభివృద్ధిబాటలో నడిపించి విశాఖ ఖ్యాతిని విస్తరింపచేసిన మేయర్‌గా అందరి మన్న నలు అందుకున్న హరివెంకటకుమారి పట్ల అందరూ సానుకూలంగా ఉండే అవకాశాలు ఎక్కువ కనిపిస్తున్నాయని విశ్లేషకుల అభిప్రాయం. కేంద్రప్రభుత్వం దేశ వ్యాప్తంగా నిర్వహించిన స్వచ్ఛసర్వేక్షన్ -2022లో నాల్గో ర్యాంకు సాధించడంలో మేయర్‌గా హరివెంకటకుమారి పాత్ర ప్రధా నమైనది..సిటజన్ ఫీడ్‌బ్యాక్ కూడా టాప్ సిటీగా జివిఎంసి గుర్తింపు పొందడం,సిటిలో ఫైవ్‌స్టార్ రేటింగ్ సాధిం చడంలోను మేయర్‌గా పార్టీలకు అతీతంగా పరిపాలన చేసిన ఘనత హరివెంకట కుమారిదే అని అందరూ కీర్తించడం తెల్సిందే..అధేవిధంగా ఒకేసారి 2.45 లక్షల మందికి పైగా విద్యార్ధులతో ప్లాస్టిక్ నిషేధం అమలుపై ప్రతిజ్ఞ చేయించి, నగర వాసుల్లో చైతన్యం తెప్పిం చినందుకు విశాఖ వండర్ బుక్ ఆఫ్ రికార్డు స్థానం కైవసం చేసుకుంది. ..ఇందులోను మేయర్ హరివెంకటకుమారి పాత్ర ఎనలేనిదని అందరూ ప్రశంసించిన వాళ్ళే..ఈ పరిణామాల దృష్ట్యా అవిశ్వాస తీర్మానం పెట్టినా హరివెంకటకుమారిపై అందరూ సానుకూల దృక్పథంతో ఉండవచ్చనే అభిప్రాయాలే ఎక్కువ వినిపిస్తున్నాయి.

## ఎలమంచిలికి ఎక్స్‌ప్రెస్ బస్సులు వచ్చేనా

ఎలమంచిలి, జూన్9, ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎక్స్‌ప్రెస్ సర్వీసులు బస్సులు పట్టణంలోకి రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ అధికారులు ఇప్పటి వరకు ఫ్లైఓవర్ లేదనే సాకుతో మేము ఏమి చేయలేమని సమాధానం చెబుతూ వచ్చేవారు... కానీ కొన్ని నెలల క్రితం ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయి వాడుకులోకి రావడంతో ఇప్పటికీ పట్టణంలోకి బస్సులు రావడం లేదు. ప్రధానంగా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కాకినాడ, రాజమండ్రి, విజయవాడ వెళ్లవలసిన ప్రయాణికులు జాతీయ రహదారి కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో రాత్రులు ప్రయాణించాలంటే ఎన్నో వ్యయప్రయాసలు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయి. జాతీయ రహదారి కొక్కిరాపలి జంక్షన్ వద్ద తప్ప ప్రయాణికులు ఎక్కడా వేచి ఉండటం తప్ప.. బస్సులు ఎక్కడా నిలుపుదల చేయడం లేదు. అలాగే విశాఖ నుంచి ఎవరైనా ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ప్రయాణించాలనుకుంటే అడ్డురోడ్డు టికెట్ కానీ, నక్కపల్లి టికెట్ కానీ తీసుకోవాల్సిన పరిస్థితులున్నాయి. ఇకనైనా నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన సుందరపు విజయ్‌కుమార్ ప్రత్యేక దృష్టిసారించాలని పలువురు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# అన్ని ఉచిత సౌకర్యాలతో ఉన్న గిరిజన విద్యాలయాల్లో చిన్నారులను చేర్పించండి



రాజవొమ్మంగి, జూన్ 9, ప్రభాతవార్త

క్రార్పోరేట్ పాఠశాలలను ధీటుగా ప్రభుత్వం ఉచితంగా అన్ని రకాల సౌకర్యాలను విద్యార్థినీ, విద్యార్థులకు కల్పిస్తున్న గిరిజన సంక్షేమ బాలురు, బాలికల ఆశ్రమోన్నత పాఠశాలల్లో చేర్పించాలంటూ ఉపాధ్యా యులు బోడారపు కృష్ణ, జయపురపు విజయకుమారిలు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించా రు.రాజవొమ్మంగి పంచాయతీలో గల శాంతినగర్, విద్యానగర్, అంబేద్కర్ నగర్, అప్పల రాజుపేట, ఎస్సీకాలనీ, కిమ్మలగడ్డ గ్రామాల్లో ఈకార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఉపాధ్యాయులు కృష్ణ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలల్లో ఆరోతరగతి నుండి పదోతరగతి వరకూ విద్యాభ్యాసానికి చేరవచ్చునని అన్నారు. ఎస్‌టిలకు 70 శాతం, ఎస్సీలకు 10శాతం, బిసిలకు 10 శాతం, ఓసిలకు 10 శాతం సీట్లు ఉన్నాయన్నారు. బాలికలకు అమీనాబాద్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల, బాలురకు బోర్నగూడెం ఆశ్రమోన్నత పాఠశాలలో చేరవచ్చునని వెల్లడించారు. ఆధార్, కులధ్రువపత్రాలు, విద్యార్హత పత్రాలు అన్నీ తీసుకుని 12 తేదీన సంబంధిత పాఠశాలకు రావాలని కృష్ణ వివరించారు. రోజుకు రెండుసార్లు విద్యాబోధన, పోషక విలువలతో కూడిన బోజన సౌకర్యం, విశాలమైన ఆటస్థలం, ప్రతీ రోజూ ఉదయాన్నే యోగా, ద్యానంపై పిఇటీలుతో శిక్షణ ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని కృష్ణ కోరుతున్నారు.

## నెల రోజులు శిక్షణకు వెళ్తున్న సిడిపిఓ

రాజవొమ్మంగి, జూన్ 9, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎల్.దేవమణి జాబ్‌కోర్స్ నెలరోజులు శిక్షణ నిమిత్తం బెంగుళూరు వెళ్తున్నట్లు ఆమె తెలిపారు. జూన్ 12 తేదీ నుండి జూలై 12 తేదీ వరకూ ఈశిక్షణ ఉంటుందన్నారు. నెలరోజులు పాటు ఇన్‌చార్జి సిడిపిఓగా రాజవొమ్మంగి సెక్టార్ సూపర్‌వైజర్ అరుణలత విధులను నిర్వహిస్తారన్నారు.

## మండలంలో ఇంటింటా ధర్మప్రచారం



రాజవొమ్మంగి, జూన్ 9, ప్రభాతవార్త

సమరసత సేవా పౌండేషన్ ఆద్వర్యంలో మండ లంలో అన్ని గ్రామాల్లో ఇంటింటా ధర్మ ప్రచార కార్యక్రమం ఆదివారం ప్రారంభమయ్యింది. లోదొ డ్డి, పూదేడు,పాకవెల్తి, ఒకుర్తి, కొమరాపురం గ్రా మాల్లో ధర్మప్రచారం కొనసాగింది. ఈసందర్భంగా సబ్‌డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో మొదట ఇంటి నుం డి చివరి ఇంటివరకూ ధర్మప్రచార స్టిక్కర్లను అంటి స్తున్నామని అన్నారు. ఈధర్మంలో పుట్టడమే పూ ర్వజన్మ చేసుకున్న పుణ్యమంటూ వివిధ అంశాల తో రూపొందించిన కరపత్రాలను ప్రతీ ఇంటివారికి అందించారు. మండల కన్వీనర్ కాళ్ళకూరి రాంబాబు మాట్లాడుతూ హిందూధర్మంలోని సంస్రృతి సాంప్రదాయాలను ఆచరిస్తూ మన మందరమూ కలిసి నడుద్దాం మాట్లాడుకుందాం అని అన్నారు. సహాయ కన్వీనర్ చోడి శివకృష్ణ మాట్లాడుతూ మనధర్మమే మన బలమని అన్నారు. 2016సం. నుండి ఇప్పటి వరకూ పదహారుసార్లు ఇంటింటా ధర్మప్రచార కార్యక్రమాలకు సమరసత పౌండేషన్ నిర్వహించడం జరిగిందని సబ్‌డివిజన్ మహిళా కన్వీనర్ కుంజం అరుణకుమారి అన్నారు. 25 తేదీ వరకూ ఈకార్యక్రమాలు జరుగుతాయని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో సబ్‌డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాద్‌రెడ్డి, సబ్‌డివిజన్ మహిళా కన్వీనర్ కుంజం అరుణకుమారి, మండల కన్వీనర్ కాళ్ళకూరి రాంబాబు, సహాయ కన్వీనర్ చోడి శివకృష్ణ, మండల మహిళా కన్వీనర్ జనుమూరి చిన్నబుల్లి, సహాయ కన్వీనర్ కొచ్చా రామలక్ష్మి, కోసూరి పండబ్బాయి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాడేరు మెయిన్ రోడ్డులో సతకంపట్టులో కొలువుదీరిన అమ్మవారి పాదాలు,ఘటం,ఉత్సవ విగ్రహం

### దర్శనానికి బారులు తీరిన భక్త జనం



పాడేరు, జూన్9, ప్రభాతవార్త

మోదకొండమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన సతకంపట్టు వద్ద అమ్మవారి ఉత్సవ విగ్రహం,తల్లి ఘటం,పాదాలు కొలువుదీరి ఉండటంతో సతకంపట్టు వద్ద అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.సతకంపట్టు ఈ ఏడాది ఆకర్షణీయంగా ఉత్సవ, ఆలయ కమిటీ ప్రత్యేక గుడి సెట్టింగ్‌లో రూపొందిం చారు.మూడు రోజులు పాటు సతకంపట్టు వద్ద అమ్మవారి ఉత్సవ విగ్రహం, పాదాలు, ఘం కొలువుదీరి ఉన్నాయి.ఇదిలా ఉండగా సతకం పట్టు వద్ద వందలాది మాదిగ డప్పులతో ప్రతీ రోజు సాయంత్రం,ఉదయం డప్పువాయిద్యాలతో అమ్మవారి పేరిట పాటలు పాడుతూ భక్తులను ఉత్తేజ పరచనున్నారు.

## భక్త కోటి జనంతో పూజలందుకుంటున్న మోదకొండమ్మవారు

పాడేరు, జూన్9, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర అత్యంత వైభవంగా ఘనంగా ఆదివారం నుంచి ప్రారంభం అయ్యాయి.ఉత్సవాలు సందర్భంగా పాడేరు శ్రీ మోదకొం దమ్మఅమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు శ్రీమోదకొండమ్మ అమ్మవారి దర్శనం ఇస్తున్నారు.అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో అమ్మవారి ఆలయం కిటకిటలాడుతుంది.మూడు రోజులు జాతర మహోత్సవాలు సందర్భంగా సోమ,మంగళవారం కూడా వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోనున్నారు.

## వైభవంగా పునర్వసు హోమం

సింహాచలం జూన్ 9, ప్రభాతవార్త :

శ్రీవరా హాలక్ష్మినృసిం హస్వా మివారి సింహాగిరిపై గంగధార సమీపంలో ఉపాలయం రామాల యంలో ఆదివారం శ్రీరాముని జన్మనక్షత్రం పునర్వసు నక్షత్రం పురస్కరించుకొని శ్రీరామ షడక్షరి మరియు సంక్షిప్త రామాయణం పారాయణం అత్యంత వైభవంగా జరిపించారు. ప్రతి నెల శ్రీరాముని జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం పురస్కరించుకోని శ్రీస్వామివారి ఉపాయాలమన రామలయం నందు పునర్వసు హోమం అత్యంత వైశబంగా నిర్వహించారు. హోమం సందర్భంగా శ్రీరాముని సంక్షిప్త రామాయణం పారాయణం శ్రీరాముని షడక్షరి పారాయణం స్వామివారి ఆలయ వేద పండితులు మరియు అర్చకస్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు. కావున భక్తులందరూ శ్రీరామచంద్ర మూర్తి ఒకసారి ఆయన గుణగణాలు బాలరాముని స్మరించుకుంటూ శ్రీ సంక్షిప్త రామాణయం, శ్రీరామునిషడక్షరి పారాయణం కార్యక్రమంలో ఉద్యోగులు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కూటమితోనే బీసీల అభివృద్ధి సాధ్యం

### ఉత్తరాంధ్ర బీసీలకు పెద్దపీట : బీసీ ప్రజాసంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోసూరి

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీల అభివృద్ధి చంద్రబాబు,పవన్‌కళ్యాణ్ తోనే సాధ్యం అని కేంద్ర మంత్రి వర్గంలోకి రామ్మోహన్ నాయుడుని తీసుకోవడం ద్వారా బీసీలకు పెద్దపీట వేశారు అని జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోసూరి శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం విశాఖపట్నంలో 38వ వార్డువాష ఆసుపత్రి జంక్షన్ నందు గల బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ లందరూ కూడా అభివృద్ధి చెందుతారని అది నిజం అని అన్నారు. ఎన్డీయే కూటమి వలనే బీసీలకు న్యాయం జరుగుతాదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉత్తరాంధ్ర రాష్ట్ర సమితి అధ్యక్షుడు రాజుగౌడ్, జనసేన నాయకులు 38వ వార్డు నాయకులు ధనాలకోట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 22న మెగాస్టార్ ఫ్యాన్స్ చిత్రం రిలీజ్

### పోస్టర్ ఆవిష్కరించిన సిటీ చిరంజీవి ఫ్యాన్స్ యూత్ ప్రెసిడెంట్ వానపల్లి శ్రీనివాస్

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త



విశాఖలో ఆదివారం మెగాస్టార్ ఫ్యాన్ చిత్ర బృందం సందడి చేసింది. అల్ల ప్రొడక్షన్ బ్యానర్పై కిరణ్ లవారి యర్ దర్శకత్వంలో లుక్స్ రాజ్‌హీరోగా సోనిరెడ్డి హీరోయిన్గా అల్లు శ్రీరాములు నాయుడు నిర్మాతగా నిర్మించిన ఈ చిత్రం పోస్టర్ రిలీజ్ కార్యక్రమం నగరంలోని కాంతి పిక్చర్స్ కార్యాలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నటుడు కాంతి పిక్చర్స్ ఎన్ వి రెడ్డి మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి సమాజానికి అందించిన సేవలను సూర్ఫర్తిగా తీసుకుని ఈ చిత్రం నిర్మాణం చేశానని అయితే ముఖ్యంగా సమాజంలో చీడపురుగులను ఏరియాలన్నదే ఈ చిత్రం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. చిత్రంలో తాను ఒకముఖ్యపాత్రలో నటిస్తున్నట్లు చెప్పారు దర్శకులు కిరణ్ తన పాత్రను ఆమోగంగా తీర్చిదిద్దాడని పేర్కొన్నారు. అనంతరం డైరెక్టర్ కిరణ్ వారియర్ మాట్లాడుతూ కేవలం చిరంజీవి అభిమానులకే కాకుండా అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటుందన్నారు. ఈసినిమా ముఖ్యంగా యువతను అక్టుకుంటుందిహీరో లుక్స్‌రాజ్ హీరోయిన్లు సోనురెడ్డిలకు ఈ సినిమా మంచి కెరీర్ కల్పిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సత్తిరామకృష్ణ రెడ్డి, అక్కరమాని వెంకటరావు, నిర్మిత దర్శకుడు సత్యరెడ్డి, రావ్ జి, సిటీ చిరంజీవి ఫ్యాన్స్ యువత ప్రెసిడెంట్ వానపల్లి శ్రీనివాస్, అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు అనకాపల్లి గల్ల కొండలరావు, ఉత్తరాంధ్ర చిరంజీవి యువత మాజీ గౌరవ అధ్యక్షులు శ్రీరామదాసు గోవింద్ గాజువాక చిరంజీవి యువత అధ్యక్షులు కోయిలాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అగనంపూడి దివ్యజ్యోతి భవన్ నాలుగవ అంతస్తు ప్రారంభం

### ముఖ్య అతిథిగా రాజయోగి బికె వేడిభాయ్



అగనంపూడి, జూన్ 9, ప్రభాతవార్త

అగనంపూడి బీసీ కాలనీలో ఉన్న బ్రహ్మకుమారీస్ దివ్యజ్యోతి భవన్ నాలుగవ అంతస్తును ప్రత్యేక పూజలు చేసి అనంతరం రాజస్థాన్ మౌంట్‌అబూ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన వేడిభాయ్ జి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మౌంట్ అబ్బులో జరిగిన కార్యక్రమాలను బట్టి నిర్వహణ ఈశ్వరయ్య శిక్షణ తరగతులు ఇచ్చుట పరిసర ప్రాంతాల నుంచి వచ్చే బట్టి నిర్వహణ చేసి వారే కాకుండా దూర ప్రాంతాలను నుంచి వచ్చి బట్ట నిర్వహణకు సుమారు 150మందికి ఆశ్రయము కల్పించే విధంగా ఇచ్చుట భవనం నిర్మాణం చేయడం పట్ల స్థానిక నిర్వాహకులైన బ్రహ్మకుమారిలకు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షులు రాజయోగి బికె వేణి మాట్లాడుతూ మనిషి దురాలోచనలకు దూరంగా ఉండి మనశ్శాంతిగా లోకకళ్యాణ్ నిమిత్తం ఈశ్వరయ్య ఆశీస్సులతో శాంతి సహృదయంతోఉండే విధంగా బట్టీలు నిర్వహణకు అగనంపూడి దివ్యజ్యోతి భవన్ ఎంతో ఆదర్శంగా ఉందని అన్నారు. విద్యావేత్త టీడీకే కాలేజీల ఉత్తరాంధ్ర బలరాంకృష్ణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలకే డివిజన్ భవన్ ఐకాన్‌గా ప్రత్యేకత చెందిందని ఇచ్చట నిర్వహించే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పురప్రజలకు పిలుపునిచ్చారు. బ్రహ్మకుమారిస్ శాఖ ఇన్చార్జ్ బీకే రామకోటి అన్నయ్య మాట్లాడుతూ ఇంత భారీ ఎత్తు బ్రహ్మకుమారీస్ దివ్యజ్యోతి భవనం నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన బ్రమ్మకుమారికి ధన్యవాదాలు తెలిపారు. విశాఖ జిల్లా బ్రహ్మకుమారిస్ సంస్థల కోఆర్డినేటర్ బి కే సోమేశ్వరి, అక్కయ్య సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు దంపతులు 85వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జి ఇళ్లకు ప్రసాదు, పూర్ణానంద శర్మ ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ స్థానిక పెద్దలు నక్కరమణబాబు, ఎల్వి రమణ పిల్ల త్రినాధ్ మురళీ నగర్ బ్రహ్మకుమారిస్ ఇంచార్జి బికె పంకజ బికె రాజు,పరిచయ ప్రాంతాల నుంచి బ్రహ్మకుమారిస్ స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వినయానికి ప్రతీక రామ్మోహన్ నాయుడు


### పెద్దల పట్ల వినయం, పదవి పట్ల గౌరవం : సామాజిక విశ్లేషకుడు సన్‌మూర్తి

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త



పెద్దల పట్ల వినయం పదవి పట్ల గౌరవం పార్టీ పట్ల విధేయత అతని అర్హతలుగా గుర్తిస్తూ కేంద్ర మంత్రివర్గంలో క్యాబినెట్ మినిస్టర్ హోదా కల్పిస్తూ శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్‌నాయుడును ఎంపిక చేయడం తెలుగు ప్రజలు చేసుకున్న గొప్ప అదృష్టమని ప్రముఖ సామాజిక విశ్లేషకులు సన్‌మూర్తి వ్యాఖ్యానించారు. ఈమేరకు ప్రధాని నరేంద్ర మోడీ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను నెరువేర్చడంలో కేంద్ర మంత్రిగా సంపూర్ణ బాధ్యతలు నిర్వర్తిచడంలో రామ్మోహన్‌నాయుడు పూర్తిన్యాయం చేకూర్తారని నమ్మకం ఉన్నట్లు అన్నారు. చిన్న వయసులోనే ఎంపీ పార్లమెంట్లో తన గళం వినిపించి అందరి మన్ననలు ప్రశంసలు పొందిన రామ్మోహన్‌నాయుడు తెలుగుజాఇకి వన్నెతెచ్చిన యువకెరటంగా అభివర్ణించారు. కీలక శాఖలో వారిని నియమించే అవకాశం వున్నందున శ్రీకాకుళం వాసులకు వచ్చిన అదృష్టంగా భావించారు ఎన్డీఏ ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో అభినందనలు తెలియజేశారు.

## పక్షవాత రోగులకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు



ఆనందపురం, జూన్ 9, ప్రభాతవార్త

పక్షవాతానికి గురయ్యే వారి ప్రయోజనార్థం ఆనందాపురంలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు విజయశ్రీ అను పత్రి అధినేత న్యూరో వైద్యుడు విజయ్ శ్రీ చెప్పారు. ఆదివారం మండలంలోని వేముల వలసలో గ్రామీణ వైద్యులకు విజ్ఞాన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం చాలా మంది పక్షవాతానికి గురవుతున్నారని అలాంటి వారి ప్రయోజనార్థం ఆనందపురంతో పాటు పీఎం పాలెంలో కూడా పునరూవాస కేంద్రం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఆ కేంద్రం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఆ కేంద్రాలలో మెదడుకు సంబంధించిన వ్యాధులు ఎలా సంభవిస్తున్నాయి వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలు చికిత్సలు విధానం గురించి ఉచితంగా వివరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బ్రోచర్ ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు జంగం జోషి, కారుణ్య క్యాన్సర్ ఫౌండేషన్ కార్యదర్శి కోన ప్రకాష్ జిల్లా కార్యదర్శి కె ఎన్ రావు, గ్రామీణ వైద్యుల సంఘం ఆనందపురం అధ్యక్షుడు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి కార్యదర్శి నాగేశ్వరరావు పి కనకరావు రామకోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాత్మ ఆరాధనతో ధర్మస్థాపన



ఆనందపురం, జూన్ 9, ప్రభాతవార్త

మధ్యాత్మ ఆరాధనతో ధర్మ స్థాపన జరుగుతుందని త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక విజయరాంపురం అధ్యక్షుడు కె త్రినాధరావు చెప్పారు. మండలంలోని మచ్చ వానిపాలెం పల్లిపేట, బీసీ కళ్ళాలు గ్రామాలలో ఆదివారం త్రైత సిద్ధంత భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రినాధరావు మాట్లాడుతూ త్రిబత ఏకైక గురువు ఆచార్య ప్రభోధానంద యోగీశ్వరులు అధ్యాత్మిక త్రైత సిద్వాంత గ్రంధాన్ని రచించారని చెప్పారు. అందులో గల జీవాత్మ ఆత్మ పరమాత్మల వివరములు తెలుసుకొనుట వలన మాధ్యాత్మ ఆరాధనతో ధర్మస్థాపన జరుగుతుందని వివరించారు. ఈసందర్భంగా పలువురికి గ్రంధాలను అందజేశారు.కమిటి సభ్యులు శ్రీనివాస్ భవని అంకమ్మ, లక్ష్మి కళావతి పాల్గొన్నారు.

## విశేషంగా స్వర్ణపుష్పార్చన

సింహచలం, జూన్ 9, ప్రభాతవార్త



శ్రీవరహాలక్ష్మినృసింహస్వామివారికి ఆదివారం స్వర్ణపుష్పార్చన విశేషంగా జరిగింది. ఉదయం 7గంటలకు ఆలయ కల్యాణమండపంలో స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను వేంజేపచేశారు. 108 స్వర్ణసెంపెంగపుష్పాలతో అర్చకులు స్వామికి ఆష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. విశేషంగా హారతులు అందజేశారు. పూజలో పాల్గొన్న ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలును అందజేశారు. ఆలయ ఇన్‌చార్జ్ ప్రధానార్చకులు ఇరగవరపు రమణాచార్యులు తదితరలు ఈ పూజ నిర్వంహిచారు.

## సంప్రదాయబద్ధంగా పోలిమేర దేవత మరిడమ్మ పండుగ

సింహచలం, జూన్ 9, ప్రభాతవార్త



రెండెళ్లకోసారి నిర్వహించే అడవివరం గ్రామ దేవత శ్రీ పోలిమేర దేవత మరిడమ్మ పం డుగ కోలాహలంగా జరిగింది. మరిడమ్మ పండుగ యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సంప్రదాయం ప్రకారం గాంధినగర్‌లోని సదకం పట్టు వద్ద పైడితల్లి అమ్మవారి సంప్ర దాయం పూజలు చేశారు. వేపచెట్టును కర్రను తీసుకుని వచ్చి మరిడమ్మ రూపాన్ని చెక్కారు. పసుపుతాళి, బోట్టులు పెట్టి పైడితలి మ్మ విగ్రహం వద్ద పూజలు శిరస్సున ధరించగా ఊరేగింపు ప్రారంభమైంది. అమ్మవారిని ప్రతిష్టంచకు ఒడా దుష్టశక్తులు అడ్డుపడుతూ ఉంటే యవకులు కర్రలతో వాటిని తరముకోంటు అమ్మవారిని తీసుకోని బయలు దేరారు. మధ్యహ్నాం మండుటెండులో కాళ్లకు పాదరక్షలు లేకుండా రెండుకిలోమీటర్లు అమ్మవారిని ఊరేగింపు సాగింది.గ్రామ పోలిమేరల్లో ఏర్పాటు చేసిన స్వాగతం ద్వారం వద్ద మూడు మారు ప్రధక్షిణలో చేసి అమ్మవారిని ప్రతిష్టంచారు. వందలాదిమంది మహిళలు, ఫల పుష్పాలు, పండి వంటలు శిరస్సు ను ధరించి అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నా రు.దారిపెడవున భక్తులు బిందెలతో నీళ్ళు తీసుకోని అమ్మవారికి అభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహాం మాజి ట్రస్టుబోర్డు సభ్యులు గంట్ల.శ్రీనుబాబు, జనసేన అద్యక్షుడు మజ్జి.సూరిబాబు, వైఎస్సా ఆర్ నాయకుల యర్ర. వరహానరసింహాం వార్డు అధ్యక్షుడు పంచదార్ల. శ్రీనివాస్, అధికారి ప్రతినిధి సతివాడ శంకరరావు, గుసడి. అవినాష్, రౌతు. రాంబాబు, లండ.శ్రీను తదితరలు పాల్గోన్నారు.

## పాపాహోం బాలికలకు కంప్యూటర్ల బహూకరణ

జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త



సీతమ్మధార మారుతీ నగర్ పాపాహోం బాలికల వసతి గృహంలో రోటరీక్లబ్ విశాఖ పోర్ట్‌సిటి కమిటి ఆధ్వర్యంలో వారు నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాల్లో భాగంగా మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ సిఎస్ఆర్ నిధుల ఆర్ధిక సహకారంతో పాపాహోం బాలికల విద్యాభివృద్ధికోసం రెండు కంప్యూటర్లను రోటరీక్లబ్ గవర్నర్ ఆర్.వి.సుబ్బారావు (దత్త) చేతుల మీదుగా పాపాహోం బాలికలకు అందచేసారు. రోటరీక్లబ్ విశాఖ పోర్ట్‌సిటి అద్యక్షుడు ఆర్.రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న రోటరీక్లబ్ గవర్నర్ ఆర్‌వి సుబ్బారావు పాపాహోం బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సేవాకార్యక్రమాలను రోటరీక్లబ్ ద్వారా నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగానే మీ పాపాహోం బాలికలకు కంప్యూటర్లు అదచేయడం జరిగిందన్నారు.బాగా చదువుకుని కంప్యూటర్ల ద్వారా మరింత విజ్ఞానాన్ని పొంది అత్యున్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఇక్కడున్న బాలబాలికలకు క్యాన్సర్ రాకుండా ఉచితంగా వ్యాక్సిన్ వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డివి.వర్మ, కార్యదర్శి ఎన్ఎస్ఎన్ రాజు, కోశాధికారి కె.వి.రమణ పాపాహోమ్ అధ్యక్షులు డి.సూర్యప్రకాశరావు, కార్యదర్శి ప్రకాశరావు, కోశాధికారి రమేస్‌చంద్‌జైన్, ఉపాధ్యక్షులుపి. వెంకటేశ్వరరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్,పాపాహోం సభ్యులు పాల్గొన్నారు.పాపాహోం మీడియా ఇన్‌చార్జి ఎంవిరాజశేఖర్ స్వాగత వచనాలతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఎంవివి సత్యనారాయణ వందనసమర్పణతో ముగిసింది. అనంతరం వుడా పార్క్ ఎదురుగా గల ఎంఎల్‌బిటి స్కూలుకు రూ.2లక్షల 50 వేలరూపాయలతో సోలార్‌సిస్టమ్‌ను,మహాత్మాగాంధీక్యాన్సర్ ఆసుపత్రి సిఎస్ఆర్ నిధులతో 70 వేల రూపాయలు విలువచేసే కంప్యూటర్లను సీతమ్మధార పాపాహోం బాలికలకు 1లక్ష 20 వేల రూపాయలతో డైనింగ్ షెడ్డు నిర్మించి అందచేసారు.

## ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు భాగస్వామ్యం కావాలి

### డిఐజి విశాల్ గున్ని

జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు భాగస్వామ్యం కావాలని డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ (డిఐజి) విశాఖపట్నం రేంజ్ పోలీస్ విశాల్ గున్ని ఐపిఎస్ అన్నారు. ఆదివారం బిఎంసిసి బిగ్ మ్యాన్‌క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో బిగ్ మ్యాన్ క్రికెట్ లీగ్ ప్రారంభపోటీలకు ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ హోదాల్లో నిరంతరం సమాజాభివృద్ధికి కృషిచేస్తున్న వారంతా తిరిగి క్రీడలు ఆడడం ఆనందకర మన్నారు. క్రీడల ద్వారా మానసిక, శారీరకంగా దృడంగా ఉండవచ్చన్నారు. చార్టెడ్ అకౌంటెంట్లు, కోర్‌క్ల బ్ ఇతర రంగాలకు చెందినవారు క్రికెట్‌లో పాల్గొనడం ఆనందకరమన్నారు. బిగ్ మ్యాన్‌క్లబ్ అధ్యక్షుడు సిఎ తేజ ఎస్ఎస్ఆర్,కార్యదర్శి డాక్టర్ సప్ప నరేష్ మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో ఉండే తమకు ఇటువంటి క్రీడలుద్వారా ఉపశమనంకలుగుతుందన్నారు. నేటి నుంచి జూలై 28వరకు ప్రతి ఆదివారం రైల్వేగ్రౌండ్ వేదికగా ఈ పోటీలు జరుగుతాయన్నారు. బిగ్ మ్యాన్ క్రికెట్ లీగ్ చైర్మన్ డిఎన్ఆర్ క్లబ్ సభ్యులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం శ్రీరాజశ్యామల హోమం

జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త



జాతీయ రహదారి పక్కన గల శ్రీలక్ష్మీ వినాయక ఆలయంలో లోక కళ్యాణార్థం విశ్వ శ్రేయస్సును ఆకాంక్షిస్తూ శ్రీరాజశ్యామల హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు బాలానంద శివాచార్యస్వామి జగదాంబ దంపతులు మంగళధ్వని వేదమంత్రాల నడుమ శైవాగమ సాంప్రదాయంలో శ్రీరాజశ్యామల యాగాన్ని నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అభిషేకం నిర్వహించి పుష్పాలతో అలంకరించి అష్టోత్తర శతనామార్చన చేసారు. ఈకార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్, ఉపాధ్యా యుల సుబ్రహ్మణ్యశర్మ, ప్రణతి, బాలానందన్, శ్రీగురుపాదసేవాసమితి సభ్యులు, భక్తులు అధికసంఖ్య లో పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదాలు అందచేసారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్‌కు అభినందనలు

జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గంలో పోటీ చేసిన మొదటిసారే అనేక ఆటుపోట్లకు ఎదురొడ్డి, ఎమ్మెల్సీ పదవిని సైతం వదులుకుని వచ్చి అత్యధిక మెజార్టీతో ఘనవిజయంసాధించిన ఎమ్మెల్యే శ్రీవంశీకృష్ణశ్రీనివాసరావుని విశాఖ టిడిపి పార్లమెంట్‌పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో శివాజీ పాలెంలోఉన్న ఆయన ఆఫీసుకు వెళ్ళి పుష్పగుచ్ఛంతోసత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ పార్టీ గవర నెంబర్ సూరిశెట్టిశంకర్రావు,సీనియర్ ఎన్టీఆర్ అభిమాని ఎల్లపు నాగేశ్వరరావు, ఎలగ కనకరాజు,సరగడం కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నార్తులకు అన్నప్రసాద వితరణ



జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త

అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాల ప్రాంగణ ఒవద్ద అన్నార్తులకు,నిరుపేదలకు అన్నప్రసాదవి తరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ ప్రారంభించారు. గత 13 సంవత్సరాలుగా ప్రతి ఆదివారం నిరుపేదలకు అన్నప్రసాదవితరణ చేస్తున్న శైలజ దంపతులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కుమార్,శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇక 'బహు'నాయకత్వం..హడలెత్తిపోతోన్న అధికారగణం..!

### ప్రభుత్వ కార్యాలయాల్లో వ్యక్తిగత ఉనికికై 'అధికార' నేతల ఆరాటం

కొయ్యూరు, జూన్9, ప్రభాతవార్త




ఇంతవరకు వైసిపిప్రభుత్వ హయాంలో ఏకనాయకత్వంలో నడిచిన మండలరాజకీయం, ఇకపై ఎన్‌డిఏకూటమి ప్రభుత్వహయాంలో బహునాయకత్వంలో ముందుకు సాగనుంది. దీనితో అధికార కూటమి నేతలు వ్యక్తిగతంగా ఎవరికివారు ఉనికి చాటుకునే ప్రయత్నంలో మద్యలో తాము నలిగిపోతామని ఇప్పటికే పలుప్రభుత్వ కార్యాలయాల అధికారులు ఆందోళన చెందుతున్నట్టు తెలుస్తోంది, జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో వైసిపి ఓటమి పాలై, ఎన్‌డిఏకూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈమేరకు ఈనెల12న కొత్తముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, ఇతర మంత్రులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. అయితే రాష్ట్రంలో 164ఎమ్మెల్యేసీట్లతో ఎన్‌డిఏకూటమి అధికారంలోనికి వచ్చినప్పటికీ పాడేరు నియోజకవర్గంలో మాత్రం వైసిపి అభ్యర్ధి చేతిలో టిడిపి అభ్యర్ధి ఓటమి చవిచూసారు. దీనితో నియోజకవర్గంలో అధికారికంగా కూటమిలో నాయకత్వలేమి ఏర్పడింది. అయితే రాష్ట్రంలో టిడిపి అధికారంలో ఉండటంతో ఆ అధికారాన్ని అడ్డంపెట్టుకుని నియోజకవర్గంలో టిడిపికిచెందిన పలువురు సీనియర్‌నేతలు నియోజకవర్గంలో తమ ప్రాబల్యాన్ని పెంచుకోవడానికి అప్పడే ప్రయత్నాలు ప్రారంభించారు. టిడిపిలో బహునాయకత్వం ఉండటం అది అధికారులకు తలనొప్పిగా మారనుంది. ఇప్పటికే ఇరువురు టిడిపినేతలు ఎవరికివారుగా వేర్వేరుగా వివిధ మండలప్రభుత్వకార్యాలయాల్లో తమ పట్టు సాధించుకోవడంకోసం కార్యాయాలనుండి పలువివరాలను సేకరించే పనిలో పడినట్టు తెలుస్తోంది. తమకు తెలియకుండా ఎటువంటి కార్యక్రమం నిర్వహించకూడదంటూ అధికారులకు హుకుం జారీచేసినట్టు తెలుస్తోంది. ఒకే అధికార పార్టీకి చెందిన నేతలు వేర్వేరుగా తమపై ఒత్తిడితీసుకురావడం అధికారులకు మింగుడు పడటంలేదు. ఇలా ఉండగా స్థానికంగా ఎంపిపి, జెడ్పీటిసి, ఎమ్మెల్యేలు కూడా వైసిపికి చెందినవారు కావడంతో వారుకూడా ప్రభుత్వకార్యాలయాల్లోనూ, అధికారుల్లోనూ తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో పట్టుదలకు పోకతప్పదు. ఇలా టిడిపిలో బహునాయకత్వం ఉండటం, వైసిపికి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు ఉండటంతో వీరందరినీ సంతృప్తి పరచడం కత్తిమీదసామేనని అధికారులు హడలెత్తిపోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ట్రాన్స్ ఫర్‌లపై వెళ్లిపోవడం ఉత్తమమని కొంతమంది మండలస్థాయి అధికారులు ఇప్పటికే భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా టిడిపిలో నేతలు ఎవరికివారు వ్యక్తిగత ఉనికికోసం పాకులాడుతూ అటు అధికారులను, ఇటు పార్టీకార్యకర్తలను ఇబ్బంది పెట్టడంకన్నా, ప్రభుత్వంద్వారా ఏదోఒక పదవి సాధించి తద్వారా ప్రోటోకాల్ పొందటం అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని టిడిపిలోని కొంతమంది సీనియర్‌నేతలు అభిప్రాయపడుతున్నారు.

## పెదమాకవరం బాలికల'ఆశ్రమ'లో ప్రవేశాలకు దరఖాస్తులు

### టిడబ్ల్యు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవేశ్వర్రావు



కొయ్యూరు, జూన్9, ప్రభాతవార్త

మండలంలోని పెదమాకవరం గిరిజనసంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి సంభంధించి విద్యార్ధుల ప్రవేశాలకై ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేశ్వర్రావు ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈమేరకు పాఠశాలలో 3వ తరగతిలో40, 4వ తరగతిలో 31, 5వ తగరతిలో 23, అలాగే 6వ తరగతిలో 31సీట్లు ఖాళీలు ఉన్నట్టు హెచ్‌ఎం దేవేశ్వర్రావు వివరించారు. మొత్తం పాఠశాలలో 125ఖాళీలను భర్తీచేయనున్నట్టు హెచ్‌ఎం వివరించారు. మరిన్ని వివరాలకు పాఠశాల సిబ్బందిని సంప్రదించాలని హెచ్‌ఎం దేవేశ్వర్రావు వివరించారు.

## 'విశ్వేశ్వర్రాజు'గెలుపుతో కిష్టారంలో సహపంక్తి భోజనాలు

కొయ్యూరు, జూన్9, ప్రభాతవార్త



జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిఅభ్యర్థి మత్యరాస విశ్వేశ్వర్రాజు విజయం సాధించడంతో ఆదివారం మండ లంలోని ఆడాకులపంచాయితీ, కిష్టారం గ్రామానికిచెం దిన చేయూత పథక లబ్ధిదారులు గ్రామంలో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000మంది వైసిపి కుటుంబసభ్యులు పాల్గొని సహప ంక్తిభోజనాలు ఆరగించారు. ఈ సంధర్భంగా వైస్‌ఎంపిపి అప్పన వెంకటరమణ మాట్లాడుతూ-రానున్న ఐదేళ్లు అంతా కలిసికట్టుగా ఉంటూ స్థానికసమస్యలపై పోరాడి, స్థానికసంస్థలను ఎదుర్కొని వైసిపిని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీపిఎసిఎస్ చైర్మన్ గజ్జయదొర, గముదం వీరబ్రహ్మం, గాడిఅచ్చిరాజు, మాజీసర్పంచ్ గముదం గంగాయమ్మ, మాజీఎంపిటిసి గముదం రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జికె చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాగునీటి బోరు ఏర్పాటు

చింతూరు జూన్09ప్రభాతవార్త



చింతూరు మండల కేంద్రంలో జికె చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గొల్లబజారులో మంచినీటి బోరు ఏర్పాటు చేశారు.పంచాయితీ పైపు నీళ్ళు సకాలంలో రాక గ్రామస్తులు ఇబ్బంది పడుతు న్నట్టు గ్రహించిన మాజీ టిడిపి మండల అధ్యక్షు లు జికె చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ దృష్టికి తీసు కొని వెళ్ళారు.దాంతో స్పందించిన జమాల్‌ఖాన్ దాదాపు లక్ష రూపాయాలు వెచ్చించి ఆదివారం గొల్లబజారులో బోరు వేయించారు.దాంతో ఆ కాలనీ వాసులు తమ సమస్యను తీర్చిన డా॥జమాల్‌ఖాన్,మాజీ టిడిపి మండల అధ్యక్షులు యం.డి.జహంగీర్‌ను సన్మానించారు.

## ప్రజల అవసరాన్ని గుర్తించి ఆదుకున్నవాడే నాయకుడు

### చట్టి గ్రామస్తులకు బోరు ఏర్పాటు చేసిన జమాల్ ఖాన్

చింతూరు జూన్09ప్రభాతవార్త




ప్రజల దాహార్తిని గుర్తించి ఆపద కాలంలో అండగా ఉంటూ, ప్రజల అవసరాలను గుర్తించి ఆదుకున్నవాడే నాయకుడు అని చట్టి గ్రామస్తులు కొనియాడారు.ఆదివారం చింతూరు మండలం చట్టి గ్రామములోని గొల్లగుంపులో మంచినీటి సమస్య ఉందని గ్రామస్తులు ఎన్నికల ప్రచా రంలో చింతూరు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ దృష్టికి తీసుకొని వెళ్ళారు.దాంతో స్పందించిన ఆయన ఎన్నికల అనంతరం సమస్యను పరిష్కరిస్తాను అని హామి ఇచ్చిన జమాల్‌ఖాన్ ఇచ్చిన మాటను తూచతప్పకుండా దాదాపు రూ॥లక్ష రుపాయాలు వెచ్చించి ఆదివారం చట్టి గ్రామములోని గొల్లగుంపులో మంచినీటి బోరు వేయించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రయోజిత కార్యక్రమాలను తాను ఎప్పుడు ముందు ఉంటానని,గ్రామస్తులు అందరు ఈ బోరును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, కార్యదర్శి యం.వెంక టేశ్వరరావు, ఓబిళనేని నర్సింహారావు, యస్.ఎ.ఆసీఫ్, ఆకోజు నూకాచారి, యం.డి. ఇమ్రాన్, యస్.కె. షాజహాన్, నటరాజ్, తుర్రం ముత్తయ్య, తమన్నదొర తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రమాణస్వీకారంతో బిజేపి శ్రేణుల సంబరాలు

చింతూరు జూన్09ప్రభాతవార్త

దేశ ప్రధానిగా మూడవసారి మోడి ఆదివారం ప్రమాణ స్వీకారం చేయటంతో బిజెపి శ్రేణులు దేశ వ్యాప్తంగా సంబరాలు జరుపుకున్నారు.అందులో భాగంగా చింతూరు మండల కేంద్రంలో బిజెపి అధ్యక్షులు రమణారెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

## చాపరాయిలో పర్యాటకుల సందడి

డుంబ్రిగుడ రూరల్, జూన్ 9, ప్రభాతవార్త




ప్రముఖ పర్యటక కేంద్రమైన చాపరాయి జలపాతం వద్ద ఆదివారం మైదాన ప్రాంతం నుంచి కుటుంబ సమేతంగా పర్యటకులు తరలివచ్చారు. దీంతో చాపరాయిలు సందడి నెలకొంది. కుటుంబ సమేతంగా జలపాతం తిలకించేందుకు వచ్చిన పర్యటకులు జలపాతం వద్ద స్నానాలు చేస్తూ ఎంతో ఉల్లాసంగా గడిపారు. చిన్నారులు ఆటపాటలతో ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఎండకు వచ్చిన పర్యటకులు చల్లటి నీటిలో దానాలు చేస్తూ హాయ్ హాయిగా ఉల్లాసంగా పెడతారు ఇక్కడ వ్యాపారం చేసుకుంటా చిరు వ్యాపారాలకు మంచి ఆదాయం సమకూరిందని చిరు వ్యాపారులు ఆనందం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు యూనిఫాం, నోట్ బుక్స్, బూట్లు పంపిణీ

డుంబ్రిగుడ, జూన్9, ప్రభాతవార్త




40మంది ఆదివాసీ అనాథ పిల్లలకు యూనిటీ ఫర్ చారిటీ సంస్థ దత్తత తీసుకుని అరకు వేలి శారదా నికేతన్, జోసెఫ్ కాన్వెంట్ ప్రైవేటు స్కూల్లో ఉచితంగా చదివిస్తూ 40 మంది విద్యార్థి, విద్యార్థిను లకు ఉచితంగా మూడు జతల యూనిఫాం, నోట్ బుక్స్, బూట్లు పంపిణీ కార్యక్రమానికి ఆదివాసీ గిరిజనసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ యూనిటీ ఫర్ చారిటీ స్వచ్ఛంద సంస్థ అరకువారు 40 మంది అనాథ, పివిటిజి విద్యార్థులను దత్తత తీసుకుని ఉచితంగా అన్ని ఖర్చులు భరించి అరకువేలి శారదా నికేతన్, జోసెఫ్ కాన్వెంట్ స్కూల్లో విద్యార్థులందరికీ ఉచితంగా మూడు జతల యూనిఫారం, బూట్లు, టెక్ట్స్ బుక్స్ పంపిణీ చెయ్యడం పట్ల సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు ఆదివాసీ ప్రాంతంలో మరింత చెయ్యాలని కోరారు. విద్యార్థిని, విద్యార్థులు బాగా చదువుకుని సంస్థకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. శారదానికేతన్ సెయింట్ జోసెఫ్ ప్రైవేట్ పాఠశాలల్లో సంస్థ దత్తత తీసుకుని అన్ని ఖర్చులు భరించి చదివిస్తున్న 40 మంది అనాథ పివిటిజి గిరిజన బాలబాలికలు చదువుకుని మంచి స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. పాఠ్యపుస్తకాలు, మూడు జతల యూనిఫామ్ రెండు జతల బూట్లను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలో సురేంద్ర చేతుల మీదుగా పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు నీలి నారాయణరావు, మేరీ జాస్మిన్, బి.సింహాచలం లయర్, ఆదివాసీ గిరిజన సంఘం డంబ్రిగుడ మండల కార్యదర్శి టి.సూర్యనారాయణ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రశ్నా పత్రాలను జాగ్రత్తగా తయారు చేయాలి

గాజువాక, జూన్ 9,ప్రభాతవార్త



స్వయం ప్రతిపత్తి కళాశాలల్లో పరీక్షలను ఆ కళాశాలలే నిర్వహిస్తాయి కాబట్టి ప్రశ్నాపత్రాల తయారీలో అత్యంత జాగ్రత్త వహించాలని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య మండలి అకడమిక్ ఆఫీ సర్ డా.శ్రీరంగం మాధ్యూ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో స్వయం ప్రతిపత్తిపై నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్ షాపు ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పరీక్షా పత్రాల తయారీ, ఫలితాల ప్రకటన అత్యంత పారదర్శకంగా ఉండాలని అన్నారు. మూల్యాంకనం ఉన్నత విద్యలో అత్యంత కీలకమైన విషయం అని అన్నారు. సెమిస్టర్ పరీక్షల నిర్వహణ గురించి, అంతర్గత మార్కుల నిర్ధారణ గురించి, నిరంతర మూల్యాంకన విధానాలను గురించి ఆయన సవివరంగా తెలిపారు. మారుతున్న కాలంతో పాటు బోధనా పద్ధతులు కూడా మారాలని, విద్యార్థుల్లో సృజనాత్మకతను బయటకు తీసే బోధనా పద్ధతులను ఉపయోగించి తరగతి గదిని క్రియాశీలకంగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.సిస్టర్ ప్రేమకుమారి అధ్యక్షత వహించారు. అనంతరం డా.శ్రీరంగం మాధ్యూను ఘనంగా సత్కరించారు. వర్క్ షాప్‌లో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక, జూన్ 9,ప్రభాతవార్త



న్యూఢిల్లీ రాష్ట్రపతి భవన్ ఆవరణలో దేశ ప్రధానిగా మూడవసారి నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారం చేశారు. గాజువాక నుండి బీజేపీ కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు, ఉత్తరాంధ్రా ఎస్.సి మోర్చా ఇన్‌చార్జ్ ములకలపల్లి ప్రకాష్, పెదగంట్యాడ మండల కార్యదర్శి వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో వరుసగా మూడవ సారి ప్రధానిగా ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేసి చరిత్ర సృష్టించారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం నుండి టిడిపి ఎంపి కింజారపు రామ్మోహన్ నాయుడు, బీజేపీ నుంచి శ్రీనువాసవర్మ ఇద్దరుకి తెలంగాణ రాష్ట్రం నుంచి జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇద్దరికి కలిపి మొత్తం నలుగురు తెలుగు వారు కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కించుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపిగా విజయం సాదించిన దగ్గుబాటి పురందేశ్వరిని న్యూఢిల్లీలోని ఆమె క్యాంపు కార్యాలయంకి వెళ్లి మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపామని నరసింగరావు చెప్పారు.

## కొత్తమ్మ తల్లి పండుగ మహోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

గాజువాక, జూన్ 9,ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డులో కణితి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ కొత్తమ్మ తల్లి అమ్మవారి పండుగ మహోత్సవ కరపత్ర ఆవిష్కరణను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ ఈనెల 15వ తారీకు నుంచి 25వ తారీకు వరకు పండుగ నిర్వహించేందుకు గ్రామ దేవత కమిటీ నిర్ణయించిన్నట్లు తెలిపారు. చివరరోజు 25వ తేదీ సాయంత్రం 6గం.ల నుంచి వివిధ సంస్కృత కార్యక్రమాలను నిర్వహించబడునని, అనంతరం అమ్మవారి అనుపు సందర్భంగా ఈ సేవ గ్రౌండ్లో భారీ బాణసంచా కాల్చబడునని తెలిపారు. ఈ కార్యక్రమాలన్నీ కణితి గ్రామ దేవతల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడు నని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ విజయరామరాజు, ప్రగడ వేణుబాబు, సూరిశెట్టి పెంటారావు, ప్రగడ శ్రీనివాస్, చిత్రాడ సన్యాసిరావు, మార్పు శేష్, దుగ్గపు దానప్పలు, కణితి గ్రామ వివిధ కుల సంఘ నాయకులు కమిటీ సభ్యులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలిమేరమ్మ అమ్మవారికి మొక్కు తీర్చుకున్న జనసేన నాయకులు

యలమంచిలి, జూన్ 9, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణ శివారులో గల పోలిమేరమ్మ తల్లి అమ్మవారికి జనసేన పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, సంజీవ్ 101 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి మొక్కు తీర్చుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి జనసేన ఎమ్మెల్యేగా గెలుపొందిన సుందరపు విజయ్ కుమార్ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలుపొందాలని అమ్మవారికి మొక్కుకున్నారు. సుందరపు విజయ్‌కుమార్ ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలవడంతో ఆదివారం అమ్మవారికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ జనసైనికులు పాల్గొన్నారు.

## యువకులు ఉత్సాహంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలి : సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి

పాడేరు, జూన్ 9, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో రాష్ట్రస్థాయిలో నిర్వహించబడుతున్న మోదకొండమ్మ ఉత్సవాలకు తరలివచ్చే భక్తులు సందర్శకులు యువకులు ఉత్సాహవంతులు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడుతున్న మెగా రక్తదాన శిబిరానికి వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి కోరారు. ఏజెన్సీలో రక్తపునిలువలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రాణాన్ని వారి కాపాడేందుకు దాతలు రక్తదానం చేసి ప్రాణదాన దాతలు కావాలని కోరారు. ప్రాణాపాయంలో ఉన్న రోగులకు బాధితులకు మీరిచ్చిన రక్తం వారి కుటుంబానికి వారి జీవితానికి అండగా నిలిచి ప్రాణదాతలు అవుతారని సూచించారు. అపోహలు వీడనాడి అనుమానాలు పడకుండా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా మాట్లాడుతూ యువకులు ఉత్సాహవంతులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ప్రాణాపాయంలో ఉన్న రోగులకు గర్భిణులకు రక్త నిలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని అన్ని శాఖల అధికారులు సహకరించి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు. డా.రూప, రెడ్‌క్రాస్ సొసైటీ పాడేరు కమిటీ సభ్యులు జయలక్ష్మి, సూర్యారావు కోఆర్డినేటర్ లోహితస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక

యలమంచిలి, జూన్ 9, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అభ్యసించిన పూర్వ విద్యార్థులు 1993-94 సంవత్సరం సంబంధించిన పదో తరగతి విద్యార్థులు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. 93-94 సంవత్సరంలో 10వ తరగతి అభ్యసించిన వారు ఎక్కడెక్కడ నుంచో వచ్చి ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. పాఠశాలకు తమవంతుగా ఫ్యానులను అందజేశారు. అనంతరం ఒకరినొకరు పలకరించుకుంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని వల్లూరి శారద, అంజూరి కనక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరిణి సుభాషిని గీతామాధురి సుబ్బలక్ష్మి సునీత స్మిత పట్నాయక్ గీత సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జోష్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో శాస్త్రీయ నృత్య ప్రదర్శన

పీఎం పాలెం, జూన్ 9, ప్రభాతవార్త



శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం 6గం.కు జోష్ డాన్స్ అకామీ విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించారని శిల్పారామం పరిపాలనాధికారి టి.విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు.

## కొత్త ట్రాక్టర్ ప్రారంభం

ముంచంగిపుట్టు, జూన్9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయితీ, కొత్త ట్రాక్టర్‌ను లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా త్రినాథ్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి, పంచాయితీరాజ్ శాఖ పంచాయితీలో కొత్త ట్రాక్టర్ కేటాయించడం జరిగిందని దీనిని గ్రామ పంచాయితీ సమన్వయంతో వ్యవసాయ పనులకు తక్కువ ధరకు అందుబాటులో ఉంటుందని దీనిని రైతులు ఉపయోగించుకొని వ్యవసాయం అభివృద్ధి చేసి ఆర్థికంగా బలపడాలని కోరారు. తద్వారా వచ్చే డబ్బులు ట్రాక్టర్ మెంటినెన్స్‌కి మిగులు ప్రతి పైసా గ్రామ పంచాయితీ అభివృద్ధి కోసం పాలక వర్గం ఆమోదంతో ఖర్చు చేయడం జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఇందులో ఎంపీటీసీ వి.సాధురం, ఉప్ప సర్పంచ్ అర్లబు సత్యం, కార్యదర్శి బి.ప్రశాంత్, వార్డు సభ్యులు ఎస్.సోదా గ్రామస్తులు ఎస్.సురేష్, వి.అద్దు తదితరులు పాల్గొన్నారు.

## జాన్సన్ భౌతిక కాయానికి దారెల నివాళి

ముంచంగిపుట్టు, జూన్ 9, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం పనసపుట్టు పంచాయితీ కడుతుల గ్రామంలో పెన్ పవర్ విలేకరి కిముడు రాంబాబు చిన్న కుమారుడు కిముడు జాన్సన్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారని తెలుసుకున్న దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కడు తులలో చేరుకుని కిముడు జాన్సన్ పార్థివ దేహాన్ని ఘన నివాళి అర్పించిన అనంతరం రాం బాబు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని భరోసా ఇచ్చారు. సర్పంచ్ వెంట మాజీ సర్పంచ్ ములియా, లక్ష్మీపేట మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్, టీడీపీ యువ నాయకుడు బత్తిరి రామారావు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కొల్లు రవీంద్రకు భీమరశెట్టి శ్రీనివాసరావు శుభాకాంక్షలు



మునగపాక, జూన్ 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలిచిన కొల్లు రవీంద్రను ఆయన నివాసంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## అమనాం గ్రామంలో తెదేపా కూటమి ఘన విజయంతో విజయోత్సవ వేడుకలు

భీమునిపట్నం, జూన్ 9, ప్రభాతవార్త



నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా జరిగాయి. విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం అమనాం పంచాయితీలో తెదేపా కూటమి విజయంతో పాటు నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అఖండ మెజారిటీతో గెలుపొందడంతో సంబరాలు అంబరాన్నంటాయి. అమనాం పంచాయితీ తెదేపా అధ్యక్షులు చుక్క ఆదిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ వేడుకలకు భీముని పట్నం మండలం తెదేపా అధ్యక్షులు దంతులూరి అప్పలనర్సింహరాజు (బుజ్జి రాజు) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమనాం, నర్సయ్యపేట, జీరుపేట, నక్కెళ్లపేట, పిట్ట పేట గ్రామాల్లో సాగిన వందలాది మంది తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు పాల్గొన్నారు. అమనాం గ్రామంలో భారీ కేక్‌ను మండలం పార్టీ అధ్యక్షులు డిఎఎన్ రాజు కట్ చేశారు. ఈ సందర్భంగా యువకులు డ్యాన్స్ లతో అదరహో అనిపించారు. యువతులు, మహిళలు స్టెప్పులతో అదరగొట్టారు. కూటమి పార్టీల జెండాలతో పంచాయితీ రెపరెపలాడింది. కూటమి విజయోత్సవ నినాదాలుతో పంచాయితీ హోరెత్తింది. డిజె, బాణాసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వైకాపా ఎంపీపీ స్వగ్రామంలో తెదేపా 825 ఓట్లు మెజార్టీ సాదించడంతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. దీంతో స్థానిక నాయకులు మరింత ఉత్సాహంగా, కేరింతలు నడుమ సంబరాలు జరుపుకున్నారు. గ్రామాన్ని దత్తత తీసుకుని ఆదర్శ పంచాయితీగా తీర్చిదిద్దాలని గ్రామస్థులు కోరుతున్నారు. విజయోత్సవ ర్యాలీలో తెదేపా నాయకులు దంతులూరి నృసింహ సత్యనారాయణ రాజు, కంబపు శివకుమార్, మరగడ రఘురామిరెడ్డి, జీరుఅప్పలరెడ్డి, జనసేన నాయకులు మునకాల అనిల్ కుమార్, కడారి మున్నా తదితరులు పాల్గొన్నారు.

## జేయింట్ వీల్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, తాజా మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు, జూన్9, ప్రభాతవార్త



పాడేరు శ్రీ మోద కొండమ్మ జాతర సందర్భంగా పాడేరు జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన జేయింట్ వీల్ ఎగ్జిబిషన్‌ను పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు, తాజా మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ఆదివారం సాయంత్రం ప్రారంభిం చారు. అనంతరం జాయింట్ వీల్‌ను ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, తాజా మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఆలయకమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఉత్సవ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, వెంకటరమణ, ప్రసాద నాయుడు, వైసిపి నాయకులు కూడా సురేష్, నరసింహనాయుడు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు జాయిన్ వీల్ ఎక్కి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అలా కమిటీ, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్సవాల్లో పాడేరు ఎఎస్పీ ధీరజ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు

పాడేరు, జూన్9, ప్రభాతవార్త



అమ్మవారి జాతర ఉత్సవాల్లో భాగంగా అటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు పాడేరు ఎఎస్పీ ధీరజ్ ఆధ్వర్యంలో పాడేరు పట్టణంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణంలో ఉన్న ముఖ్యకూడల్లో పోలీసు బందోబస్తును బలగాలతో ఏర్పాటు చేశారు. పోలీసులు అప్రమత్తం ఉంటున్నారు.

## భీమిలిలో హిందీ 30వ వార్షికోత్సవ వేడుకలు

భీమినిపట్నం, జూన్ 9, ప్రభాతవార్త



భీమిలిలో ఆదర్శ హిందీ ప్రేమి మండలి 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భీమిలి ఆదర్శ హిందీ ప్రేమి మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్ల సూర్య రామకృష్ణారావు ఆధ్వర్యంలో భీమిలి గంటా కార్యాలయంలో విద్యార్థులకు హిందీ, తెలుగు మధ్యమాలలో వ్యాసరచన, చిత్రలేఖనం, డిబేట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 48 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆదర్శ హిందీ ప్రేమి మండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున ఈ నెల 4న జరగవలసిన వేడుకలు 9న ఆదివారం జరిపించామని తెలిపారు.

## నూకాంబిక ఆలయానికి పోటెత్తిన భక్తులు

అనకాపల్లి, జూన్ 9, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేలుపు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్‌లో భక్తులకు త్రాగునీరు, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి జాతరలో టపాసులు ముట్టిస్తు అందర్నీ ఆకర్షించిన జిల్లా కలెక్టర్ : సబ్ కలెక్టర్



పాడేరు, జూన్9, ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతరలో అల్లూరి జిల్లా కలెక్టర్ విజయ సునీత, పాడేరు సబ్ కలెక్టర్ దాత్రిరెడ్డి టపాసులు ముట్టిస్తు అందర్నీ ఆకర్షించారు. చిట్టిపటాసులను అగ్గిపెట్టెతో జాతరలో అందరి మధ్య కాల్చుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడీఏ పీఓ అభిషేక్, జెసి భావన వశిష్ట, డీఆర్‌ఓ పద్మలత పాల్గొన్నారు.

## బీచ్‌లో బాలికను కాపాడిన లైఫ్ గార్డులు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో మునిగిపోతున్న బాలికను జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించారని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జీవీఎంసీ పరిధిలోని రామ నగరకు చెందిన సుధా అనే 16సం.ల బాలిక ఆర్కే బీచ్‌లో ఆటవిడుపుగా స్నానానికి దిగి అలల తాకిడికి లోపలికి వెళ్ళిపోతున్న బాలికను గమనించిన జీవీఎంసీ లైఫ్ గార్డులు ఆనంద్, వాసు, అచ్చన్నలు రక్షించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారని తెలిపారు. విశాఖ నగరానికి సందర్శకులు, విహారయాత్రికులు, నగర ప్రజలు విశాఖ తీర అందాలను తిలకించేందుకు నిత్యం సముద్రతీరానికి వస్తూ ఉంటారని, సముద్రంలో ప్రమాదాలకు గురికాకూడదని జీవీఎంసీ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ సందర్శకులు బీచ్‌లలో స్నానానికి దిగి లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని, ఎవరూ కూడా సముద్ర తీర ప్రాంతం వెంబడి బీచ్‌లలో స్నానాలకు వెళ్ళి తమ ప్రాణాలకు అపాయం కలిగించుకోరాదని కమిషనర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం..

నక్కపల్లి, జూన్ 9 ప్రభాతవార్త



మండలంలోని ఉద్దండపురం గ్రామంలో బాల వినాయకుని మూడవ ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా వందలాదిమంది భక్తులు నడుమ నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని వైకాపా రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ తోపాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, ఎంపిటిసి బచ్చల రాజు, సర్పంచ్ పోడగట్ల వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు వడగట్ల పాపారావు తదితరులు దర్శించుకున్నారు.

## వెంకన్న ఆలయంలో తోట ప్రత్యేక పూజలు..

నక్కపల్లి, జూన్ 9, ప్రభాతవార్త



జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా నాయకులు తోట నగేష్ మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నక్కపల్లి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న అభయాంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి కూటమి అధికారంలోకి రావాలని పాయకరావుపేట అసెంబ్లీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో అభ్యర్థులు విజయం సాధించాలని మొక్కుకున్న మొక్కు బడులను ఆయన చెల్లించారు. ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు పూజా కార్యక్రమంలో నిర్వహించి ప్రసాదం అందజేశారు. ఆయనతోపాటు మాజీ దేవస్థానం చైర్మన్ సిహెచ్‌ఆర్ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు) పుట్టా సుధాకర్, బాబురావు మాస్టర్ తదితరులు ఉన్నారు.

## వంశీ, సుందరపు విజయ్‌కుమారులను సత్కరించిన టీడీపీ, జనసేన నాయకులు



నక్కపల్లి, జూన్ 9, ప్రభాతవార్త

జనసేన పార్టీ నుంచి యల మంచిలి విశాఖ నార్త్ నియో జకవర్గం నుంచి విజయం సాధించిన వంశీకృష్ణ యాదవ్, సుందరపు విజయ్‌కుమార్‌లను టీడీపీ నక్కపల్లి మండల పార్టీ నాయకులు మీగడ సత్య నారాయణ మూర్తి నాయకత్వం లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. వారితోపాటు జనసేన టీడీపీ నాయకులు వెలగా సుధాకర్, కర్రీ వెంకట సత్యనారాయణ, కోటవురట్ల శ్రీను తదితరులు ఉన్నారు.

## సంతోషంగా ఉంది : రవిరాజు



నక్కపల్లి, జూన్ 9,ప్రభాతవార్త

కేంద్రంలో మోడీ నాయకత్వంలో ఏర్పడిన క్యాబినెట్లో ఆంధ్రప్రదేశ్‌కు అధిక ప్రాధాన్యత కల్పించినందుకు సంతోషంగా ఉందని ఎన్డీఏ కూటమిలో ఊహించని విధంగా కేంద్ర మంత్రివర్గంలో చోటు లభించడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు అన్నారు. కేంద్ర మంత్రివర్గంలో నరసాపురం నుంచి శ్రీనివాస్ వర్మకు చోటు దక్కడం చాలా సంతోషంగా ఉందని ఆయనతోపాటు కింజరాపు రామ్మోహన్ నాయుడు చంద్రశేఖర్‌లకు ప్రాధాన్యత కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని వీరి నాయకత్తులు ఆంధ్రప్రదేశ్ మరింతగా అభివృద్ధి చెందుతారని ఆశ కలుగుతుందని అన్నారు.

## దోపిడీ పాలనకు స్వస్తి పలికారు

చీపురుపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :



రాష్ట్రంలో దోపిడీ, దౌర్జన్యం ఆరాచక పాలను ప్రజలు తగిన బుద్ధి చెప్పారని చీపురుపల్లి కూటమి అభ్యర్థిగా గెలుపొందిన కిమిడి కళావెంకట్రావు తనయుడు నియోజకవర్గ పార్టీ కార్యదర్శి కిమిడి అన్నారు. ఆదివారం నాడు చీపురుపల్లి మండలం గచ్చలవలసలో స్థానిక నాయకులు సన్యాసిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన విజేత సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీకి కూటమి అభ్యర్థులకు ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజల రుణాన్ని తీర్చుకుంటామన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేను అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఓటమి చెందిన పార్టీ శ్రేణులు పది రకాలుగా రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ప్రతి ఒక్కరూ సహనంతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు ముల్లు రమణ, రౌతు కామునాయుడు, దండాల రామచంద్రుడు డాక్టర్ విజయ సారధి, యుజవన నాయకులు హరిబాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ నిజాముద్దీన్ దర్గాను సందర్శించిన బంగార్రాజు



నెల్లిమర్ల,జూన్ 9 ప్రభాతవార్త :

ఢిల్లీలోని నిజాముద్దీన్ దర్గాను టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు ఆదివారం సందర్శించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చాదర్‌ను సమర్పించారు. చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని, విజయవంతంగా పాలనను అందించాలని ఆయన పూజలు చేశారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని బంగార్రాజు పేర్కొన్నారు.

## లోకం మాధవికి సత్కరించిన విసినిగిరి

గరివిడి, జూన్ 9 ప్రభాతవార్త



నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవికి చీపురుపల్లి నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త విసినిగిరి శ్రీనివాసరావు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించారు. ఎమ్మెల్యే లోకం మాధవికి శుభాకాంక్షలు తెలిపారు. ఈయనతో పాటు జనసేన నాయకులు అట్టాడ కనకంనాయుడు, కరణం కనకరాజు, శంకర్, యడ్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కింజరాపు రామ్మోహన్‌కు కేంద్ర మంత్రి పదవి...!

### -హర్షం వ్యక్తం చేసిన ఎంపీ కలిశెట్టి



విజయనగరం జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి :

శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు కుమారుడు ఉత్తరాంధ్ర ప్రాంత వాసి కింజరాపు రామ్మోహన్‌నాయుడు కేంద్ర క్యాబినెట్లో చోటు దక్కడంపై విజయనగరం ఎం.పి కలిశెట్టి అప్పలనాయుడు హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం నుంచి ఎంపిగా హ్యాట్రిక్ సాధించిన రామ్మోహన్‌నాయుడు కేంద్ర క్యాబినెట్లో సముచిత స్థానం కల్పించడం తనకు ఎంతగానో ఆనందంగా ఉందని అప్పలనాయుడు అన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధికి రామ్మోహన్‌నాయుడు పాటు పడతారనే ఆశాభావాన్ని అప్పలనాయుడు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం డిలీల్లో ఉన్న రామ్మోహన్‌నాయుడుని అప్పలనాయుడు స్వయంగా కలుసుకుని రామ్మోహన్‌నాయుడు స్వీట్లు తినిపించారు. అలాగే కేంద్ర క్యాబినెట్లో రామ్మోహన్‌నాయుడు అవకాశం కలి ంచిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకి, జనసేన నేత కొణిదల పవన్‌కల్యాణ్‌కి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అప్పలనాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

గజపతినగరం, జూన్ 9 ప్రభాతవార్త




వాళ్లంతా పదో తరగతి పూర్తి చేసుకుని 31 సంవత్సరాలు అయింది. అందరూ ఒకే చోట కలుసుకోవాలని అనుకున్నారు. దానికి గజపతినగరం లో తాము చదువుకున్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను వేదికగా చేసుకున్నారు. మకు 1992-93 విద్యా సంవత్సరంలో 10వ తరగతి బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకున్నారు. వారి వద్ద నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. అనంతరం తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మురిసిపోయారు. ఆనంద డోలికల్లో మునిగి తేలారు. ఇదే స్కూల్లో తమ చిన్ననాడు చేసిన చిలిపి పనులు , అల్లరి చేష్టలు గుర్తు చేసుకున్నారు.ముందుగా అలనాటి ప్రధానోపాధ్యాయులు అల్లు అప్పలసా ్వమి ఉపాధ్యాయులు వేణు మాస్టారు, ఆచారి మాస్టారు పద్మావతి, వరలక్ష్మి , రామారావు, భానుప్రకాష్ లను ఘనంగా సత్కరించారు. అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రంలోని , దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.



## గజపతినగరంలో భారీ చోరీ

గజపతినగరం, జూన్ 9 ప్రభాతవార్త

గజపతినగరం పట్టణంలోని జాతీయ రహదారి పక్కన గల ఓ ఇంటిలో భారీ చోరీ జరిగింది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గజపతినగరంలో అయ్యప్ప స్టీల్ బిల్డింగ్ లో నివాసం ఉంటున్న బుడ్డెపు తిరుపతి శనివారం తీర్థయాత్రకు వెళ్లారు. వెళ్లే ముందు తన మేనమామ అయిన నాగరాజుకు ఇంటి బాధ్యత ను అప్పగించారు. మేనమామ నాగరాజు తన వ్యాపారాన్ని ముగించుకుని శనివారం రాత్రి 8 గంటలకు తిరుపతి ఇంటికి రాగా తలుపులు తాళాలు విరగ్గొట్టి ఇల్లంతా చిందర వందరగా ఉండడాన్ని గమనించాడు. ఇంట్లో గల రెండు బీరువాలు తెరిచి ఉన్నాయి. అందులో దాచిన 20 తులాల బంగారం, లక్ష రూపాయిలు నగదు పోయినట్లు గుర్తించారు. దీంతో విషయాన్ని గజపతినగరం పోలీసులకు తెలపగా సంఘటనా స్థలానికి వచ్చి చోరీ తీరును పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్రమంత్రిగా రామ్మోహన్ ప్రమాణ స్వీకారం

### -ఢిల్లీలో అభినందనలు తెలియజేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ కళింగ కోమటి కన్వీనర్ గోవిందరాజులు

కోటబొమ్మాళి, జూన్ 9 ప్రభాతవార్త



కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు ఢిల్లీలో సింధు బ్లాక్‌లో రామ్మోహన్‌నాయుడు స్వగృహంలో ముందుగా శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సన్మానం చేసి రామ్మోహన్‌నాయుడును ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గోవిందరాజులు ఒక ప్రకటన విడుదల చేశారు. తమ కుల సభ్యులు ఒకే త్రాటిపై నిలబడి ఇటు టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యులను, అటు శ్రీకాకుళం ఎంపీగా రామ్మోహన్‌నాయుడుకు జాతి మొత్తం ఐక్యతగా ఓటు వేసి తమ ఇష్ట దేవత అయిన కొత్తమ్మతల్లిని నిత్యం మనస్ఫూర్తిగా ప్రార్థించామన్నారు. తల్లి తమ ప్రార్థనను ఆలకించి తమ నాయకులను గెలిపించిందని ఆయన తెలిపారు.



## అందరికీ థ్యాంక్స్...!.

### కింజరాపు రామ్మోహన్ నాయుడు

విజయనగరం, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి

నూతనంగా ఏర్పడిన కేంద్ర ప్రభుత్వంలో తనకు మంత్రిగా అవకాశం లభించడం పట్ల శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. తనకు కేంద్ర మంత్రి పదవి లభించడం వెనుక ఎంతో మంది సహకారం ఉందన్నారు. ప్రత్యేకించి తన తండ్రి కింజరాపు ఎర్రన్నాయుడు ఆశీర్వాదంతోనే తాను అంచెలంచెలుగా ఎదిగానని ఆయన రామ్మోహన్ పేర్కొన్నారు. అంతేకాకుండా తన తండ్రి ఎర్రన్నాయుడి మరణం తర్వాత నుంచి నిత్యం తనను వెన్నుతట్టి ప్రోత్సహించిన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో పాటు జన సేనాని పవన్ కళ్యాణ్‌కు రామ్మోహన్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేశారు.ముఖ్యంగా తాను ఈరోజు ఈ స్థాయికి వచ్చానంటే అది శ్రీకాకుళం జిలా్ల ప్రజల చలవ, ఆశీర్వాదమేనని చెబుతూ జిల్లా ప్రజలందరికీ రామ్మోహన్ ధన్యవాదాలు తెలిపారు.

## మన రాము...ఇప్పుడు సెంట్రల్ మినిస్టర్...!.

విజయనగరం, జూన్ 9 ప్రభాతవార్త ప్రతినిధి

కింజరాపు రామ్మోహన్ నాయుడు...రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కింజరాపు ఎర్రన్నాయుడి తనయుడు...అందరూ ముద్దుగా రాము..అని పిలిచే, పిలుచుకునే రామ్మోహన్ నాయుడు ఇప్పుడు సాధారణ ఎంపీ కాదు...సెంట్రల్ మినిస్టర్...ఆదివారం ముచ్చటగా మూడోసారి కొలువు దీరిన నరేంద్ర మోదీ క్యాబినెట్‌లో రామ్మోహన్‌కి బెర్తు లభించింది...అయితే, దీని వెనుక చాలా కృషీ, పట్టుదల ఉంది..వీటితో పాటు వినయం, విధేయత రాము ఆభరణాలు...తండ్రి నుంచి పుణికి పుచ్చుకున్న నాయకత్వ లక్షణాలకు ఇటు ప్రజలకి, అటు పార్టీకి అంకిత భావంతో పని చేసే నైజాన్ని జోడించి "నొప్పించక-తానొవ్వక" అనే సిద్ధాంతాన్ని నమ్ముకోవడం వల్లనే రాము ఈరోజు సెంట్రల్ మినిస్టర్ అయ్యారు...అయినా ఇప్పటికీ ఆయన ధోరణిలో ఎలాంటి మార్పు లేదు...ఎలాంటి గర్వం, అహం, అహంకారం లేదు...అప్పటికీ, ఇప్పటికీ తాను సేవకుడినేనంటూ తనను ఈ స్థాయికి చేర్చిన సిక్కోలు ప్రజానీకానికి కృతజ్ఞతలు చెబుతున్నారు...!.

## ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌ను అభినందించిన చంద్రబాబునాయుడు

రణస్థలం, జూన్ 9ప్రభాతవార్త



ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును తెదేపా జాతీయ అధ్యక్షులు, కాబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. ఆదివారం డిల్లీలో రాష్ట్రపతి భవన్‌లో చంద్రబాబునాయుడును ఎన్ఈఆర్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు ఎన్ఈఆర్‌ను ప్రత్యేకంగా అభిమానిస్తూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ఈఆర్ చూపించిన పోరాట పటిమ, పట్టుదల, పోల మేనేజ్‌మెంట్ వంటి ప్రతీ విషయాన్ని గమనించానని శభాష్ అంటూ ఆయన ఎన్ఈఆర్ భుజం తట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, విజయనగరం, విశాఖ ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీభరత్ ఉన్నారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడును కలిసిన ఎన్ఈఆర్

రణస్థలం, జూన్ 9 ప్రభాతవార్త



నూతనంగా నియమితులైన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును డిల్లీలో ఆదివారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రామ్మోహన్‌నాయుడుకు కేంద్రమంత్రి పదవి దక్కడంతో ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి జరుగుతోందని ఆయన ఆశాబావాన్ని వ్యక్తం చేశారు. ఆయనతో పాటు విజయనగరం, విశాఖ ఎంపీలు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీభరత్ ఉన్నారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపి కలిశెట్టి



రణస్థలం, జూన్ 9 ప్రభాతవార్త

కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును డిల్లీలో ఆదివారం విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రామ్మోహన్‌నాయుడుకు కేంద్రమంత్రి పదవి దక్కడంతో ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి జరుగుతోందని ఆయన ఆశాబావాన్ని వ్యక్తం చేశారు. రామ్మోహన్‌నాయుడుకు కేంద్ర కేబనేట్‌లో అవకాశం కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఓంగ్రుజోలలో ఘనంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ విజయోత్సవ సభ

### -కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రామ్మోహన్‌నాయుడుకు ప్రత్యేక శుభాకాంక్షలు



కొత్తూరు, జూన్ 9 ప్రభాతవార్త

కొత్తూరు మండలం ఓంగ్రుజోలకు చెందిన బామిడి రాజు ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించిన మామిడి గోవిందరావు విజయోత్సవ సభకు ఎంజీఆర్ సతీమణి మామిడి సుదీష్ణ, సాయిగణేష్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులను మేళ తాళాలతో ఘనంగా గ్రామంలోకి ఆహ్వానం పలికారు. కార్యకర్తలు ఉత్సాహంగా డ్యాన్సులు వేస్తూ ఇరువురికి గజమాల వేసి ఊరేగించారు. ఈ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు మాట్లాడుతూ నియోజకవర్గ చరిత్రలో ఎంజీఆర్ కనీవినీ ఎరుగని మెజార్టీ సాధించడం శుభపరిణామమన్నారు. ఇదిలా ఉండగా అతి చిన్న వయసులోనే మూడు పర్యాయాలు ఎంపీగా గెలిచి మూడోదఫా ఎన్‌డిఎ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా అవకాశం దక్కించుకున్న కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు మండల తెదేపా కార్యకర్తలు, నేతలు తరపున లోతుగెడ్డ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఖ్యాతిని దేశం నలుమూలల ఇనుమడింపజేసిన కింజరాపు రామ్మోహన్‌నాయుడు సిక్కోలు గొంతుకయ్యారని లోతుగెడ్డ కొనియాడారు. విజయోత్సవ సభలో ఎంజీఆర్ సతీమణి సాయిగణేష్‌లతో పాటు ఎంజీఆర్ విజయంలో కీలక పాత్ర పోషించిన లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావుకు విజయోత్సవ సభ నిర్వాహకుడు బామిడి రాజు పుష్పగుచ్ఛాలు అందించి దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ తెదేపా నేత అగతముడి బైరాగినాయుడు, లోతుగెడ్డ లక్ష్మీనారాయణనాయుడు, రేగేటి కన్నయ్య స్వామి, ఎద్దు దాసునాయుడు, కోయిలాపు శ్రీనివాసరావు, గెడ్డవలస కమలాకర్, ఆరుబోల దశరథ, పడాల వెంకటకృష్ణ, వాలిపిల్లి వెంకటరమణలతో పాటు తెదేపా కార్యకర్తలు, నేతలు, మహిళలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## నేటి నుంచి ముకుంద తిరుమల ఆలయ వార్షికోత్సవం

ఆముదాలవలస, జూన్ 9 ప్రభాతవార్త

మండలంలో వంజంగి గ్రామంలో గల ముకుంద తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయ 13వ వార్షికోత్సవాన్ని సోమవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు సోమవారం స్వామి వారికి క్షీరాభిషేకం, అఖండ దీపారాధన, మండప ఆరాధన, గరుడ పతాకముల ఆవాహనము. అంకురార్పన, ముహూర్తపురాట కార్యక్రమాలు నిర్వహించబడును. రెండోరోజు మంగళవారం వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. మూడవ రోజు బుధవారం స్వామివార్లకు చక్రతీర్థ స్నానాలు, పూర్ణాహుతి పూజలు నిర్వహించనున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు రావాలని కోరారు.

## జేఈఈ అడ్వాన్స్‌లో సత్తా చాటిన రేగులపాడు విద్యార్థిని

వీరఘట్టం, జూన్ 9 ప్రభాతవార్త



జేఈఈ అడ్వాన్స్‌లో ఆదివారం వెలువడిన ఫలితాలలో వీరఘట్టం మండలం రేగులపాడు గ్రామానికి చెందిన మెరుగల యశస్విని తన సత్తాను చాటింది. మెరుగల రవికుమార్, చందన ఉపాధ్యాయుల కుమార్తె మెరుగుల యశస్వినికి ఆలిండియాలో 4923 ర్యాంకు, ఓబిసిలో 950 ర్యాంకు సాధించి ఈ ప్రాంతానికే వన్నె తెచ్చింది. టెన్త్ వరకు విజయవాడలోని శ్రీచైతన్య స్కూల్‌లోనూ, ఇంటర్మీడియెట్ విశాఖపట్నంలోని శ్రీవిశ్వ కాలేజీలోనూ విద్య నభ్యసించింది. ఇంతటి ఘన విజయం సాధించి వీరఘట్టం మండలానికే వన్నె తెచ్చిన యశస్వినికి పలువురు విద్యావేత్తలు అభినందనలతో ముంచెత్తారు.



## పూర్వ విద్యార్థులు ఔదార్యం

### బాల్య మిత్రునికి రూ.57,500 అందజేత

వీరఘట్టం, జూన్ 9 ప్రభాతవార్త

1990 బ్యాచ్‌కి చెందిన బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రం వీరఘట్టంలో నివాసం ఉంటున్న మహాపాత్రో గిరిజ ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. గిరిజ భరత గౌరీపతికి అనారోగ్యం కారణంగా వైద్య ఖర్చులు నిమిత్తం కుటుంబాన్ని ఆదుకునేందుకు 57,500 వైద్య ఖర్చులు నిమిత్తం నగదు అందజేశారు. ఇటీవల తన కుమారుడు కూడా మరణించడంతో పూర్వ విద్యార్థులు చలించి ఆ కుటుంబాన్ని ఈ విధంగా ఆదుకున్నారు. 1990 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పేదలను కూడా ఆదుకునేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందని ఇదే విధంగా భవిష్యత్తులో కూడా పలువురికి సహాయపడి అందరి మన్ననలు పొందాలని పలువురు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే అశోక్‌కి 35 అడుగుల భారీ కటౌట్



ఇచ్ఛాపురం, జూన్ 9 ప్రభాతవార్త

మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన బెందాళం అశోక్‌కి భారీ కటౌట్ ఏర్పాటు చేశారు. ఆయన వ్యక్తిగత అభిమాని స్టూడియో శేఖర్ బస్టాండ్‌లో 35 అడుగుల కటౌట్‌ని ఏర్పాటు చేశారు. అందరినీ ఆకర్షిస్తుంది. శేఖర్‌ని తెలుగుదేశం నాయకులు అభినందించారు.

## ఐఐటీలో 1265వ ర్యాంకు సాధించిన కోరాడ

జలుమూరు/నరసన్నపేట, జూన్ 9 ప్రభాతవార్త



నరసన్నపేటకు చెందిన కోరాడ సాదీప్ ఐఐటీ అడ్వాన్సు జాతీయ స్థాయిలో 1265వ ర్యాంకు సాధించారు. సాదీప్ గుంటూరు భాష్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియెట్ విద్యను అభ్యసించారు. జేఈఈ మెయిన్స్ ఓపెన్‌లో 1450 ర్యాంకును సాధించినట్లు తెలిపారు. ఇతని తల్లిదండ్రులు ఉపాధ్యాయ వృత్తిని చేపడుతున్నారు. తండ్రి కోరాడ వైకుంఠరావు స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ జెడ్పీహెచ్ఎస్ కంబకాయ, తల్లి కొత్తకోట దుర్గాభవాని, జలుమూరు మండలంలోని స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ జెడ్పీహెచ్ఎస్ అచ్యుతాపురంలో పని చేస్తున్నారు.

## జీఓ నెంబర్ 117ను రద్దు చేయాలి

జలుమూరు/నరసన్నపేట, జూన్ 9 ప్రభాతవార్త




సార్వత్రిక ఎన్నికలలో నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా బగ్గు రమణమూర్తి ఎన్నికైన సందర్భంగా నరసన్నపేట యుటిఎఫ్ బృందం మబగాంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక విద్యారంగాన్ని సర్వనాశనం చేసిన జీఓ నెంబర్ 117ను రద్దు చేయాలని, ప్రతి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఒకటి నుంచి ఐదు తరగతుల వరకు నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25000 ఉపాధ్యాయ పోస్టులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ ప్రకారం మొదటి సంతకం చేసి పోస్టులు భర్తీ చేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి విన్నవించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు కోరాడ వైకుంఠరావు, నరసన్నపేట మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు టి.సుధీర్, కె.ఆదినారాయణ, యుటిఎఫ్ నాయకులు నడిమింటి అప్పలనాయుడు, ఆర్.శ్రీనివాసరావు, ఆర్.బాబూరావు, ఎస్.రాజేష్, పి.కృష్ణారావు, పి.తిరుమలరావు, ఎస్.అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు డోలపేట పరిసర ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం

రాజాం, జూన్ 9 ప్రభాతవార్త

రాజాం పురపాలక సంఘం పరిధిలో గల డోలపేటలో ప్రధాన మంచినీటి పైప్‌లైన్ మరమ్మతులకు గురి కావడంతో నేడు పొనుగుటివలస, డోలపేట, మారుతీనగర్ పలు ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం వాటిల్లిందని స్థానిక ఏఈ వెంకట్ తెలిపారు. ఈ అంతరాయానికి స్థానిక ప్రాంత వాసులు సహకించాలని వెంకట్ కోరారు.

## నేటి నుంచి ఉమా పాలేశ్వర కళ్యాణ మహోత్సవం



సంతబొమ్మాళి, జూన్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో వెలసిన శ్రీఉమాపాలేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నుంచి రెండు రోజుల పాటు కళ్యాణమహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. గ్రామ పురోహితులు పాలేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏటా జరగనున్న ఈ కళ్యాణ మహోత్సవం ఈసారి మరింత ఘనంగా జరపనున్నారు. వేద పండితులు విశ్వనాధశర్మ ఆధ్వర్యంలో సోమవారం మహారుద్రాభిషేకం, మరుసటి రోజు సప్తసతి మహాచండీ హోమం నిర్వహించనున్నారు. అలాగే అదే రోజు ఉమాపాలేశ్వర స్వామి కళ్యాణం కనులపండుగగా జరుపనున్నారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ భక్తులు, చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



## జేఈఈ అడ్వాన్స్‌లో నడుకూరు విద్యార్థి ప్రతిభ

వీరఘట్టం, జూన్ 9 ప్రభాతవార్త

మండలం నడుకూరు గ్రామానికి చెందిన గొర్లె పవన్‌కుమార్ ఆదివారం వెలువడిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచాడు. విశాఖపట్నంలోని నారాయణ కళాశాలలో సరస్వతి భవన్ వెల్లంకిలో విద్యను కొనసాగించాడు. ఓపెన్ కేటగిరిలో 1004, ఓబిసి కేటగిరిలో 153వ ర్యాంకు సాధించాడు. కళాశాల డీజీఎం హనుమంతురావు, ఏజీఎం రాజబాబు, ఇన్‌చార్జ్ కిషోర్ అభినందనలు తెలిపారు.

10-6pg10exHMNWJQEBPRCK.qxd:10-6pg10exHMNWJQEBPRCK.qxd 1/1/02 5:48 AM Page 1



# టి20లో సాఫ్ట్‌వేర్లే స్టార్ ప్లేయర్లు

## ఇంటర్నేషనల్ క్రికెట్‌లో రాణిస్తున్న ఇంజినీర్లు



**న్యూ ఢిల్లీ:** క్రికెట్ అటలో ఏ దేశానికైనా ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం అంత సులభం కాదు. కింది స్థాయి నుండి కష్టపడాల్సి ఉంటుంది. స్కూల్ ఏజ్ నుండి శ్రమించాలి. బెస్ట్ ట్రైనింగ్ తీసుకోవాలి. ఈ నేపథ్యంలో అటువంటి వారంతా చదువులపై ఎక్కువ సమయం కేటాయించ లేరు. దీంతో ఇంటర్నేషనల్ క్రికెటర్స్ విద్యార్హత చలా తక్కువగా ఉంటుం దనే అభిప్రాయం చలా మందిలో ఉంటుంది. కానీ అటువంటి శిక్షణలు ఏవీ లేకుండానే పలువురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అయిన క్రికెట్ ప్లేయర్లుగా ఉన్నారు. ప్రస్తుత ప్రపంచ కప్-2024లో అమెరికా చేతిలో అనూహ్య ఓటమి చెందిన పాకిస్థాన్ అందుకు కారణం సాఫ్ట్‌వేర్ ఇంజనీరు కావడం విశేషం. సూపర్ ఓవర్‌కి దారి తీసిన ఈ మ్యాచ్‌లో అద్భుతమైన విజయం అందుకోవడంలో భారత సంతతికి చెందిన అమెరికా జట్టులోని ప్లేయర్ సౌరభ్ నేత్రావల్కర్ సూపర్ ఓవర్ బౌలింగ్ చేసిన ఘనత అందుకున్నాడు. పాక్ 6 బంతుల్లో 19 పరుగులు చేయాల్సి ఉండగా, కేవలం 13 రన్స్ ఇచ్చి అమెరికాకు చారిత్రక విజయం అందించాడు. ఈ లెఫ్ట్ అర్మ్ పేసర్ ఒరాకిల్ కంపెనీలో ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. క్రికెట్ మీద అసక్తితో పార్టటైమ్ క్రికెట్ అడుతున్నాడు. అతను యు-19 ప్రపంచ కప్ 2010లో భారత్ తరపున అడాడు. తదుపరి అమెరికా వెళ్లిన తర్వాత అక్కడ ఇంజనీర్ చేస్తూ ఆ దేశజట్టులో ప్రొఫెషనల్ క్రికెట్‌కూడా అడుతున్నాడు. అలాగే టీమిండియా సీనియర్ స్పిన్ అల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ఇంజనీరే. చెన్నైలోని ఎస్ఎస్ఎన్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ నుండి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో డిగ్రీ పొందాడు. కొంత కాలం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసిన తదుపరి తనకున్న అభిరుచితో అశ్విన్ క్రికెట్‌లోకి వచ్చాడు. నప్రస్తుతం ప్రపంచంలోని అత్యంత విజయవంతమైన టెస్ట్ క్రికెటర్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు.

ఇక పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ 2017లో పాక్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ అందించాడు. ఇతను 2019 వన్డే ప్రపంచ కప్‌లో పాక్‌కు కెప్టెన్సీ చేశాడు. నప్రస్తుతం అతడు పాక్ జాతీయజట్టులో భాగం కానప్పటకీ, క్రమం తప్పకుండా పిఎస్ఎల్ అడతాడు. సర్ఫరాజ్ కరాచీలోని దావూద్ యూనివర్సిటీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పూర్తి చేసి, ఇంజనీరుగా పనిచేశాడు. భారత్ మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే బిఇ పూర్తి చేశాడు. కొంత కాలం ఇంజినీరుగా పని చేస్తూ క్రికెట్ వైపునకు మళ్లాడు. కుంబ్లే భారత్ తరపున 132 టెస్టులు, 271 వన్డేలు అడాడు. ఇప్పటి వరకూ, ఒకే టెస్టు ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసిన ఏకైక భారత్ బౌలర్ కావడం విశేషం.

మరో టీమిండియా మాజీ లెజండరీ బౌలర్ జవగల్ శ్రీనాథ్ కూడా వృత్తి రీత్యా ఇంజినీరు. ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలసీలో డిగ్రీ చేశాడు. మెసూరులోని జయ చామరాజేంద్ర ఇంజనీరింగ్ కాలేజీలో బిఇ పూర్తి చేసి, ఇంజినీర్‌గా పని చేశాడు. తదుపరి శ్రీనాథ్ క్రికెట్‌లో ప్రవేశించి భారత్ తరపున 67 టెస్టులు, 229 వన్డేలు అడాడు.

# నాల్గోసారి ఫ్రెంచ్ ఓపెన్ గెలిచిన పోలండ్ స్టార్


## ఫైనల్లో వరల్డ్ నెంబర్ వన్ ఇగా స్వియాటెక్ ఘన విజయం

**న్యూఢిల్లీ:** వరల్డ్ నంబర్ వన్ ఇగా స్వియాటెక్ ఎర్ర మట్టిపై తనజోరును కొనసాగిస్తూ హ్యాట్రిక్ నమోదు చేసింది. గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్‌లో వరుసగా మూడో ఏడాది ఆమె చాంపియన్‌గా నిలిచింది. దీంతో నాల్గోసారి ఫ్రెంచ్ ఓపెన్ ట్రోఫీని అందుకున్న ఘనత అందుకుంది. పారిస్‌లో జరిగిన ఫైనల్లో పోలండ్‌కు చెందిన స్వియాటెక్ 6-2, 6-1 స్కోరుతో 12వ సీడ్ ఇటలీకి చెందిన జాస్మిన్ పావ్లినిపై ఘన విజయం సాధించింది. 2022, 2023, 2024లో వరుసగా ఫ్రెంచ్ ఓపన్ నెగ్గిన స్వియాటెక్ అంతకు ముందు 2020లో కూడా ఇక్కడ విజేతగా ట్రోఫీని అందుకుంది. 2022 యూఎస్ ఓపెన్ కలిసి ఆమె ఖాతాలో మొత్తం 5 గ్రాండ్‌స్లామ్‌లు ఉన్నాయి. గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఫైనల్ చేరిన ఐదు సార్లూ స్వియటెక్ టైటిట్ దక్కించుకుంది. 2007 జస్టిన్ హెనిన్ తర్వాత ఫ్రెంచ్ ఓపెన్‌ను వరసగా మూడు సార్లు గెలిచిన తొలి మహిళా ప్లేయర్‌గా నిలిచింది. తొలి సారి ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్ చేరిన పావ్లిని బలమైన ప్రత్యర్థి జోరు ముందు నిలువ లేకపోయింది. తొలి సెట్‌లో స్వియాటెక్ సర్వీస్‌ను బ్రేక్ చేసి పావ్లిని 2-1తో ముందంజ వేసినా, అది అక్కడితో సరి అయింది. పోలండ్ స్టార్ ఆ తర్వాత తన స్థాయికి తగినటులన చెలరేగిపోయి వరుసగా 10 గేములను గెలుచుకుంది. ఫలితంగా తొలి సెట్‌ను గెలుచుకోవడంతో పాటు, రెండో సెట్‌లోనూ 5-0తో విజయానికి చేరువైంది. ఈ స్థితిలో తర్వాత గేమ్‌ను ఎలాగో పావ్లిని గెచుకోగలిగినా, ఆ తదుపరి గేమ్‌ను అలవోకగా సొంతం చేసుకని స్వియాటెక్ విజేతగా నిలిచింది. 68 నిముషాల్లో ముగిసిన ఈ పోరులో స్వియాటెక్ 18 విన్నర్లు కొట్టగా, 18 అన్‌ఫోర్సడ్ ఎర్రర్స్‌తో పావ్లిని తన ఓటమిని అహ్వానించింది. విజేతగా నిలిచిన స్వియాటెక్‌కు 24 లక్షల యూరోలు (భారతీయ కరెన్సీలో సుమారు 22 కోట్ల రూపాయలు) ప్రైజ్ మనీగా దక్కించుకుంది.






# వెస్టిండీస్ అద్భుత విజయం



**న్యూఢిల్లీ:** ఐసిసి టి20 వరల్డ్ కప్-2024 టోర్నీలో వెస్టిండీస్ అద్భుత విజయాన్ని అందుకుంది. ఈ మెగా టోర్నీలో భాగంగా గయానా వేదికగా ఆదివారం ఉగండాతో జరిగిన మ్యాచ్‌లో 134 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఘన విజయం సాధించింది. వెస్టిండీస్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని చేధించ లేక ఉగండా ప్లేయర్లు చదికిలపడ్డారు. 174 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పసికూన ఉగండా, విండీస్ బౌలర్ల ధాటికి కేవలం 39 పరుగులకే ఆలౌట్‌తో కుప్పకూలింది. విండీస్ స్పిన్నర్ అకిల్ హుస్సేన్ 5 వికెట్లతో ఉగండా పతనాన్ని శాసించగా, జోషఫ్ రెండు, మోటీ, రస్సెల్, షెఫెర్డ్ తలా ఒక వికెట్ సాధించారు. ఉగండా బ్యాటర్లలో జుమా మియాగీ 13 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, మిగిలిన బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన విండీస్ నిర్ణీ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 173 పరుగుల భారీ స్కోర్ చేసింది. విడీస్ బ్యాటర్లలో ఓపెనర్ జాన్సన్ చార్లెస్ 42 బంతుల్లో 44 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో టాప్ స్కోరర్‌గా నిలవగా, ఆండ్రే రస్సెల్ 17 బంతుల్లో 30 పరుగులు, 6 ఫోర్లుతో నాటౌట్‌గాను, రోవెమన్ పావెల్ 18 బంతుల్లో 23 పరుగులు, ఒక ఫోర్లు, ఒక సిక్స్, నిక్లాస్ పూరన్ 17 బంతుల్లో 22 పరుగులు, 3 సిక్స్‌లు చేసి రాణించారు. అలాగే రూథర్డ్ ఫర్డ్ 16 బంతుల్లో 22 పరుగులు చేసి జట్టు స్కోరును పెంచేందుకు సాయపడ్డాడు. బ్రాన్‌డన్ కింక్ 8 బంతుల్లో 13 పరుగులు, షిఫార్డ్ 5 పరుగులకే పరిమితమయ్యాడు. ఉగండా బౌలర్లలో కెప్టెన్ మసాబా 2 వికెట్లు పడగొట్టగా నక్రాని, కెవాటియా, రామ్‌జనీ తలా వికెట్ పడగొట్టారు.

## వాణిజ్యం

# ఆన్‌లైన్‌లో బ్యాంకులకు కెవైసి

**ముంబై, జూన్ 9:** బ్యాంకులో ఖాతా ఉన్నా, ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నా, ఇతర ఆర్థిక కార్యకలాపాలు సజావుగా జరగాలన్నా కెవైసి వివరాలు తెలియచేయడం తప్పనిసరి. కస్టమర్ల ఖాతాకు భద్రతను పెంచడంతో పాటు, మోసా లను నివారించడంలో భాగంగా బ్యాంకులు కెవైసి వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని కోరుతుంటాయి. ఈ ప్రక్రియను ఎలా పూర్తి చేయాలో తెలియక చాలా మంది ఇబ్బందిపడు తుంటారు. ప్రస్తుతం అనేక బ్యాం కులు తమ కస్టమర్లకు కెవైసి వివరాలు ఆన్‌లైన్ లోనే అప్‌డేట్ చేసుకునే సదుపాయాన్ని అంది స్తున్నాయి. ఎస్‌బిఐ ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో పోర్టల్‌లోకి లాగిన్ అయ్యి 'మై అకౌంట్ అండ్ ప్రొఫైల్' సెక్షన్ కింద కనిపించే 'అప్‌డేట్ కెవైసి'పై క్లిక్ చేయాలి. ఎస్‌బిఐ అకౌంట్‌ను ఎంచుకొని 'నెక్ట్స్'పై క్లిక్ చేసి మీరు సంబంధిత పత్రాలను అప్‌లోడ్ చేయాలి. హెచ్‌డిఎఫ్‌సిలో రీ-కెవైసిని వెబ్‌సైట్‌లోనే సులువుగా చేసు కోవచ్చు. పోర్టల్‌లోని వ్యక్తిగత విభాగంలో దీనికి సంబంధించిన లింక్‌ఉంటుంది. లేదంటే బ్యాంకు నుంచి సంబంధిత ఫారాన్ని డౌన్ లోడ్ చేసుకుని వివరాలు నింపి, పత్రాలు జోడించి దగ్గర్లోని బ్యాంకు శాఖకు పంపించాలి. లేదంటే నేరుగా బ్యాంకు శాఖలో అందించొచ్చు.




ఐసిఐసిఐ నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లో లాగిన్ అవ్వాలి. ఒకవేళ మీ కెవైసి అప్‌డేట్ చేయాల్సి ఉంటే స్క్రీన్‌పైనే చూపిస్తుంది. అక్కడే కనిపించే ఆథరైజేషన్ బాక్స్‌పై టిక్ చేసి 'అప్‌డేట్ త్రూ డాక్యుమెంట్ అప్‌లోడ్' ఆప్షన్‌ను ఎంచుకోండి. వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే వాటిని అప్‌డేట్ చేసి పాన్ కార్డ్‌ను అప్‌లోడ్ చేయాలి. చిరునామా వివరాలను కూడా అక్కడే మార్చుకోవచ్చు. లాగిన్ వివరాలతో కెనరా బ్యాంకు వెబ్‌సైట్‌లో లాగిన అవగానే 'సర్వీసెస్) కింద కనిపించే 'రీ-కెవైసి'పై క్లిక్ చేసి వివరాలు అప్‌డేట్‌చేసేయొ చ్చు. అయితే బ్యాంకు పోర్టల్‌లో లాగిన్ అవ్వ గానే రీ-కెవైసిని పాప్-అప్ ఉంటుంది. ఆధార్ అథెంటికేషన్‌లో కెవైసి పూర్తి చేయొచ్చు.

# మైక్రోసాఫ్ట్‌లో మళ్లీ లేఆఫ్స్..




**వాషింగ్టన్, జూన్ 9:** కరోనా ఉద్ధృతి కొనసాగిన వేళ స్టార్టప్‌లు సహా చిన్న కంపెనీలు ఎక్కువగా లేఆఫ్స్ ప్రకటించాయి. ఖర్చులు భరించలేక, రెవెన్యూ జనరేట్ చేయలేక ఇబ్బంది ఎదుర్కొన్నాయి. ఇక విధిగాని పరిస్థి తుల్లో ఉద్యోగుల తొలగింపు తప్ప మరొక మార్గం లేకపోయింది. కానీ దిగ్గజ కంపెనీల పరిస్థితి అలా కాదు. పేరు కు మాత్రం ఖర్చులు తగ్గింపు అని చెప్పుకుంటూ, ఆ మొత్తాన్ని ఏఐ వంటి కొత్త టెక్నాలజీల అభివృద్ధి దిశగా మళ్లిస్తూ డబుల్ గేమ్ ఆడుతు న్నాయి. ప్రపంచస్థాయి టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మరోసారి లేఆఫ్స్‌తో విరుచుకుపడింది. ఈ యేడాది జనవరిలో 10వేల మందిని తొలగించగా, మరోసారి వెయ్యి మందికి ఉద్వాసన పలికేందుకు సిద్ధమైంది. ఈ మధ్యలోనూ అడపాదడపా కొద్ది మొత్తంలో సిబ్బందిని తొలగిస్తూనే వస్తోంది. కాగా ఇప్పుడు మైక్రోసాఫ్ట్ మిక్స్డ రియాలిటీ, అజూర్ విభాగాలపై దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ఆ రెండు సెగ్మెంట్ ఉద్యోగులు లేఆఫ్స్ వల్ల ప్రభావితం కానున్నట్లు తెలిసింది.

ఓ పక్క ఉద్యోగులను తొలగిస్తూనే మరోపక్క మిక్స్‌డ్ రియాలిటీలోని హోలోలెన్స్ 2 ఆగ్మెంటెడ్ రియాల్టీ హెడ్సెట్ అమ్మకాలను కొనసాగిస్తామని ప్రకటిం చింది. ఇప్పటికే ఉన్న తమ కస్టమర్లకు సపోర్ట్ ఇచ్చే విషయంలో వెనకడుగు వేయమని హామీ ఇచ్చింది. రక్షణ శాఖకు సంబంధించి ఐవిఏఎస్‌కు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేసింది. మిక్స్‌డ్ రియాలిటీ హార్డ్వేర్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి పెట్టుబడులుపెట్టడం కంటిన్యూ చేస్తామని వెల్లడించింది. ఇక అజూర్ టీంపై కూడా మైక్రో సాఫ్ట్ తన మార్కును చూపిం చింది. మిషన్ ఇంజినీరింగ్, అజూర్ ఫర్ ఆపరేటర్స్ విభా గాల్లో వందలాది మందిని ఇంటికి పంపుతోంది. స్పేస్ టెక్నాలజీస్, క్వాంటం కంప్యూటింగ్ వంటి సాంకేతికల డెవలప్ మెంట్ ప్రాజెక్టుల్లో ఇది అంతర్భాగంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ తొలగింపులను కంపెనీ ప్రతినిధి ధ్రువీకరించారు. కానీ ఇందుకు గల కారణాలను మాత్రం వెల్లడించలేదు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.